


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :272 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 12 - ఏప్రిల్ - 2026

## ఏపీలో 61 రోజుల చేపల వేట నిషేధం.. ఏప్రిల్ 15 నుంచి అమలు



సముద్ర జీవ సంపద పరిరక్షణలో భాగంగా ఏటా ఈ నిర్ణయం తీసుకుంటున్నారు.

నిబంధనలను ఉల్లంఘించి వేటకు వెళ్లే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఏపీలో సముద్రంలో చేపల వేటపై నిషేధం అమల్లోకి రానుంది. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు మొత్తం 61 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా ఈ నిషేధం కొనసాగుతుంది. ఈ మేరకు రాష్ట్ర మత్స్యశాఖ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. సముద్ర జీవ సంపద పరిరక్షణలో భాగంగా ఏటా ఈ నిర్ణయం తీసుకుంటున్నారు. మిగతా..2లో

## బీసీ మహిళల ఉప కోటా కోసం ఢిల్లీని గడగడలాడిస్తాం



మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు స్థానం కల్పించకపోవడంపై కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

ఢిల్లీకి వెళ్లి వివిధ రాజకీయ పార్టీల నేతలను కలుస్తానని కవిత వెల్లడించారు.

మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల స్ఫూర్తితో చట్టసభల్లో బీసీ మహిళలకు ఉప కోటా సాధించే వరకు విశ్రమించే ప్రసక్తే లేదని మిగతా..2లో

## రేవంత్ రెడ్డి చరిత్రహీనుడిగా మిగిలిపోతారు


2

- రాష్ట్ర చరిత్రలో ఒక చరిత్రహీనుడిగా మిగిలిపోతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
- భూముల్లో కొత్త నగరాల పేరుతో నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు.

హైదరాబాద్: తెలంగాణ సమాజాన్ని మోసం చేస్తూ, తన కుటుంబ సభ్యులు, అనుచరుల కోసం

## ఆ పనుల్లో నేనెక్కడా
# అవినీతి చేయలేదు

- మేడారం సమ్మక్క-సారక్క అమ్మవార్ల గద్దెల పున: నిర్మాణ పనుల్లో ఎక్కడ అవినీతి జరగలేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.
- గద్దెల పున: నిర్మాణ పనుల్లో అవినీతి జరిగిందని అంటున్నారని..
- ఆధారాలు ఉంటే చూపించాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు.


వివరాలు 2లో..

ములుగు, ఏప్రిల్ 11: మేడారం సమ్మక్క-సారక్క అమ్మవార్ల గద్దెల పున: నిర్మాణ పనుల్లో ఎక్కడ అవినీతి జరగలేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గద్దెల పున: నిర్మాణ పనుల్లో అవినీతి జరిగిందని అంటున్నారని.. ఆధారాలు ఉంటే చూపించాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. అవసరమైతే సీబీఐ విచారణ జరపాలని సూచించారు. ఈరోజు(శనివారం) ములుగులో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. మహేశ్ గౌడ్‌కు గట్టమ్మ దేవాలయం వద్ద మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గట్టమ్మ దేవాలయంలో మహేశ్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## జీవన్ రెడ్డి నిర్ణయం సరికాదు...
# పునరాలోచించుకోవాలి

- ★ గులాబీ కండువా కప్పుకోవడానికి సిద్ధపడటం చూసి రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు.
- ★ కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డికి ఎల్లప్పుడూ సముచిత గౌరవం ఇచ్చిందని, కీలక బాధ్యతలు అప్పగించిందని మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.
- ★ రాజకీయాల్లో ఆవేశం కంటే ఆలోచన ముఖ్యమని, ఆయన తప్పుడు దారిలో వెళుతున్నారని ఆవేదన వ్యక్తం




హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరాలని తీసుకున్న నిర్ణయంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఘాటుగా స్పందించారు. దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ జెండా మోసిన ఆయన, కేవలం స్థానికంగా ఉన్న చిన్నపాటి విభేదాల కారణంగా పార్టీని వీడటం సరైన నిర్ణయం కాదని హితవు పలికారు. మిగతా..2లో

## హోర్ముజ్‌ను దాటిన భారత నౌక్.. కాల్పుల విరమణ తరువాత తొలిసారిగా..


2

- కాల్పుల విరమణ తరువాత తొలిసారిగా ఒక భారత నౌక హోర్ముజ్‌ను దాటింది.
- శుక్రవారం రాత్రి జలసంధిని దాటిన ఈ నౌక మరికొన్ని రోజుల్లో భారత్‌కు చేరుకుంటుంది.

ఢిల్లి : యూఎస్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరాక తొలిసారిగా ఒక భారత రిజిస్టర్డ్ నౌక హోర్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటింది.

## భవానీపుర్ నుంచి నా అభ్యర్థిత్వాన్ని
## రద్దు చేయించడానికి బీజేపీ ప్రయత్నం

- నాపై తప్పుడు కేసులు పెట్టాలని చూశారు
- కానీ, బీజేపీ ప్రయత్నాలను మా పార్టీ నేతలు తిప్పికొట్టారు
- బీజేపీపై సంచలన ఆరోపణలు చేసిన మమతా బెనర్జీ



ఢిల్లి: బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ దగ్గరపడుతున్న వేళ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ సంచలన ఆరోపణలు చేశారు. భవానీపుర్ నుంచి తన అభ్యర్థిత్వాన్ని రద్దు చేయించడానికి బీజేపీ ప్రయత్నించిందని ఆరోపించారు. అందుకోసం ఎన్నికల సంఘం సాయంతో తనపై తప్పుడు కేసులు పెట్టాలని బీజేపీ ప్రయత్నించిందని ధ్వజమెత్తారు. అయితే, ఆ ప్రయత్నాలను తమ పార్టీ నేతలు, ప్రజలు తిప్పికొట్టారని మమతా వెల్లడించారు. పశ్చిమ్ మిద్నాపుర్ జిల్లాలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం మమతా ఈ మేరకు వ్యాఖ్యానించారు. మిగతా..2లో

## బంగాల్‌లో మార్పునకు ట్రైలర్ ఇదే
## దీదీ అవినీతిపై 'వైట్' పేపర్ రిలీజ్ చేస్తాం

- ❖ భారీ జనసంద్రం చూస్తే ఫలితాల సంకేతమన్న ప్రధాని
- ❖ టీఎంసీపై అవినీతి ఆరోపణలు, వైట్ పేపర్ హామీ
- ❖ సీఏఏ ద్వారా శరణార్థులకు పౌరసత్వం వేగవంతం చేస్తామన్న మోదీ


వివరాలు 2లో..

ఢిల్లి: బంగాల్ అసెంబ్లీ ఎన్నికల వేడి రోజురోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ శనివారం నిర్వహించిన భారీ బహిరంగ సభలో టీఎంసీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సభకు హాజరైన వేలాది మంది ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన మోదీ, ఈ భారీ జనసంద్రం మే 4న వచ్చే ఫలితాలకు ట్రైలర్ అంటూ వ్యాఖ్యానించారు. బర్ధమాన్ ప్రాంతంలో నిర్వహించిన ఈ సభలో ప్రజల ఉత్సాహం, నిబద్ధత స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్న ఆయన, బంగాల్‌లో మార్పు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. "వేలాది మంది ఇలా ఒకచోట చేరడం అంటే ఇది సాధారణ విషయం కాదు. మిగతా..2లో

## టీడీపీ క్యాడర్ తో చంద్రబాబు కాఫీ కబుర్లు...


2

- 'కాఫీ కబుర్లు' పేరుతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లతో ఆయన ముఖాముఖి మాట్లాడారు.
- రాజకీయాల్లో నిజాయతీగా ఉంటేనే విలువ ఉంటుందని, ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాలు చేయాలి కానీ జీవనోపాధిగా ఎంచుకోకూడదని ఆయన హితవు పలికారు.

అమరావతి : మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత

## జగన్ పిచ్చి వాగుడుపై చర్చ అనవసరం
# అమరావతే సరైన సమాధానం చెబుతుంది

- ▶▶ రాజధాని ఒక సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్
- ▶▶ 5 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ విలువ భవిష్యత్తులో లక్ష కోట్లు
- ▶▶ హైదరాబాద్ అభివృద్ధి మోడల్‌లోనే అమరావతి నిర్మాణం
- ▶▶ 'ఈ3' కార్యక్రమంలో సీఎం



అమరావతి : జగన్ (మావిగన్) చేస్తున్న విమర్శలకు రాజధాని అమరావతి అభివృద్ధే సరైన సమాధానం చెబుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పిచ్చి పట్టినట్లు మాట్లాడే వారికి ప్రజలే పిచ్చోడి ముద్ర వేస్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అలాంటి వారి పిచ్చి వాగుళ్లపై చర్చ కూడా అనవసరమని ఆయన తేల్చిచెప్పారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన తెలుగుదేశం నాయకుల శిక్షణా తరగతుల్లో సీఎం స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో, పార్టీ శ్రేణులతో ఆయన పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. జగన్ పిచ్చి వాగుడుపై చర్చ అనవసరం - అమరావతే సరైన సమాధానం చెబుతుంది : సీఎం చంద్రబాబు లక్ష కోట్ల నిధి అమరావతి! : అమరావతి భవిష్యత్తుపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన విజన్‌ను వివరించారు. మిగతా..2లో

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ
## కానున్న మంత్రి లోకేశ్..

- ★ ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి ఇటీవల పూర్తి చట్టబద్ధత లభించిన సంగతి తెలిసిందే.
- ★ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్రతో అమరావతి రైతులు, ఏపీ ప్రజల కల నెరవేరింది.
- ★ రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు వెల్లివిరిశాయి.




అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి ఇటీవల పూర్తి చట్టబద్ధత లభించిన సంగతి తెలిసిందే. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్రతో మిగతా..2లో

## మొదటి పేజి తరువాయి

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ కానున్న మంత్రి లోకేశ్..

అమరావతి రైతులు, ఏపీ ప్రజల కల నెరవేరింది. రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ప్రత్యేక ధన్యవాదాలు తెలపాలని కూటమి నేతలు నిర్ణయించుకున్నారు. ఈ మేరకు రాష్ట్రపతిని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నేతలు కలవనున్నారు. సోమవారం నాడు ఢిల్లీకి వెళ్లి రాష్ట్రపతి ముర్ముతో భేటీ కానున్నారు. రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ ఆమోదం తెలపడంపై ఏపీ ప్రజల తరఫున కృతజ్ఞతలు చెప్పనున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ ఆమెకు అమరావతి విశిష్టతలు తెలియజేసే బుక్ లెట్‌ను అందజేయనున్నారు. ఇటీవల జరిగిన ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధాని అమరావతే అంటూ సభ్యులు తీర్మానం చేశారు. ఈ తీర్మానాన్ని పార్లమెంట్ ఉభయ సభలకు రాష్ట్ర ప్రభుత్వం పంపింది. అనంతరం లోక్ సభలో ఏప్రిల్ 1న బిల్లు చర్చకు రాగా దాదాపు అన్నీ పార్టీలు మద్దతు తెలిపాయి. మరుసటి రోజున రాజ్యసభకు బిల్లు వెళ్లగా అక్కడా గ్రీన్ సిగ్నల్ లభించింది. దీంతో రాష్ట్రపతి ఆమోదం కోసం పంపారు. ఏప్రిల్ 6న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దీన్ని పరిశీలించి ఆమోదించారు. అదే రోజు రాత్రి 10 గంటల కల్లా గెజిట్ నోటిఫికేషన్ సైతం వెలువడింది. ఏపీ పునర్వవస్థీకరణ చట్టం సబ్ సెక్షన్-2లో రాజధానిగా అమరావతిని పేర్కొంటూ కేంద్ర న్యాయ శాఖ గెజిట్ విడుదల చేసింది. దీంతో అమరావతి శాశ్వత రాజధానిగా కేంద్రస్థాయిలో చట్టబద్ధ రక్షణ లభించింది.

# టీడీపీ క్యాడర్ తో చంద్రబాబు కాఫీ కబుర్లు...

చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 'కాఫీ కబుర్లు' పేరుతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. ఆహ్లాదకర వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తలకు రాజకీయ, పరిపాలనా అంశాలపై దిశానిర్దేశం చేశారు. రాజకీయాల్లో నిజాయతీగా ఉంటేనే విలువ ఉంటుందని, ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాలు చేయాలి కానీ జీవనోపాధిగా ఎంచుకోకూడదని ఆయన హితవు పలికారు. క్లీన్ పాలిటిక్స్‌కు టీడీపీని కేరాఫ్ అడ్రస్‌గా మార్చాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "నాడు ఐటీతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేసినట్టే, నేడు క్వాంటం టెక్నాలజీతో ఏపీని, అమరావతిని అభివృద్ధి చేస్తున్నాం. ఈ నెల 14న క్వాంటం టెస్టింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీని ప్రారంభిస్తాం" అని వెల్లడించారు. గత ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను 9 సార్లు పెంచిందని, తమ ప్రభుత్వం ఛార్జీలను తగ్గిస్తోందని స్పష్టం చేశారు. సోలార్ విద్యుత్ వినియోగంపై ఫీడ్‌బ్యాక్ తీసుకోగా, తమ విద్యుత్ బిల్లుల భారం తగ్గిందని పలువురు కార్యకర్తలు ముఖ్యమంత్రికి తెలిపారు. సమగ్ర నీటి నిర్వహణ ద్వారా ప్రాజెక్టులను నింపామని, మే 15 నాటికే పంటలకు నీరు అందిస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు. ప్రతి కులానికి దామాషా ప్రకారం రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం, ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు.

# ఆ పనుల్లో నేనెక్కడా అవినీతి చేయలేదు: సీతక్క

గట్టమ్మ దేవాలయం నుంచి భారీ బైక్ ర్యాలీగా ములుగు పట్టణ కేంద్రానికి నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు.

### నాపై తప్పుడు ప్రచారం చేశారు..

ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. ఎన్నికల్లో తనను ఓడించేందుకు రూ.వందల కోట్లు ఖర్చుచేశారని, తనపై తప్పుడు ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తనను ప్రలోభాలకు గురిచేశారని.. అయినా తాను వారికి లొంగలేదని చెప్పారు. అంగన్‌వాడీ టీచర్లకు ఇచ్చే ఫోన్లలో అవినీతి జరిగిందని... అవినీతి సీతక్క అంటున్నారని.. జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరించారు. తానెక్కడా అవినీతి చేయలేదని స్పష్టం చేశారు. రూ.11,650లకు ఫోన్లు కొంటే.. రూ.14000వేలని ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహించారు.

# జీవన్ రెడ్డి నిర్ణయం సరికాదు... పునరాలోచించుకోవాలి

దశాబ్దాల పాటు కేసీఆర్ కుటుంబ పాలన, అవినీతిపై అలుపెరగని పోరాటం చేసిన జీవన్ రెడ్డి, ఇప్పుడు అదే కేసీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకోవడానికి సిద్ధపడటం చూసి రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇలాంటి చర్యలు ఆయన రాజకీయ స్థాయికి తగవని, నవ్వుల పాలు కావద్దని సూచించారు. కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డికి ఎల్లప్పుడూ సముచిత గౌరవం ఇచ్చిందని, కీలక బాధ్యతలు అప్పగించిందని మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. వ్యక్తిగత అసంతృప్తి కంటే పార్టీ సిద్ధాంతాలే ముఖ్యమని, ఇన్నేళ్ల రాజకీయ అనుబంధాన్ని తెంచుకోవడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని పేర్కొన్నారు. పార్టీ వీడినప్పటికీ ఆయనపై తమకు వ్యక్తిగత గౌరవం ఉందని, అయితే ఇప్పటికైనా తన నిర్ణయంపై పునరాలోచించుకోవాలని ఆయన కోరారు. ఒకవేళ జీవన్ రెడ్డి తన మనసు మార్చుకుని వెనక్కి తగ్గితే అది ఆయన రాజకీయ భవిష్యత్తుకు, పార్టీకి మేలు చేస్తుందని అన్నారు. రాజకీయాల్లో ఆవేశం కంటే ఆలోచన ముఖ్యమని, ఆయన తప్పుడు దారిలో వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# బీసీ మహిళల ఉప కోటా కోసం ఢిల్లీని గడగడలాడిస్తాం

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. పూలే జయంతి వేడుకల సందర్భంగా బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు స్థానం కల్పించకపోవడంపై కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బీసీ మహిళలకు ఉప కోటా ఇవ్వకపోవడం అంటే పాలకులకు ఆ వర్గాల పట్ల గౌరవం లేదని అర్థమని, కేంద్రం వెన్నులో వణుకు పుట్టేలా మరోసారి పూలే పుట్టారా అన్నట్లుగా జాగృతి ఆధ్వర్యంలో ఉద్ధృత పోరాటం చేస్తామని ఆమె హెచ్చరించారు. పార్లమెంట్‌లో ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు మహిళా బిల్లుపై జరగనున్న చర్చా సమయంలో తాను స్వయంగా ఢిల్లీకి వెళ్లి వివిధ రాజకీయ పార్టీల నేతలను కలుస్తానని కవిత వెల్లడించారు. కేవలం మెజారిటీ ఉందన్న అహంకారంతో బీసీలకు అన్యాయం చేస్తూ బిల్లును ఆమోదిస్తే ఊరుకునేది లేదని తేల్చిచెప్పారు. మరోవైపు రాష్ట్రంలో పూలే విగ్రహ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న జాప్యాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ ప్రాంగణంలో పూలే విగ్రహం పెట్టాలని డిమాండ్ చేస్తే... ట్యాంక్ బండ్ వద్ద పెడతామని చెప్పి, ఇప్పటికీ పనులు పూర్తి చేయలేదని మండిపడ్డారు. కనీసం అంబేద్కర్ జయంతి నాటికైనా ఆ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ల సమస్యలపై కూడా కవిత ఈ సందర్భంగా గళమెత్తారు. వారి క్రమబద్ధీకరణ కోసం జరుగుతున్న పోరాటానికి జాగృతి పూర్తి మద్దతు ఇస్తుందని, కొత్తగూడెంలో జరుగుతున్న ఆందోళనల్లో తమ నాయకులు పాల్గొంటారని ప్రకటించారు. గతంలో ఆర్టిజన్ల వేతనాలు పెంచడంలో జాగృతి కీలక పాత్ర పోషించిందని గుర్తు చేస్తూ, ఇప్పుడు వారిపై ప్రభుత్వం చర్యలకు దిగాలని చూడటం సరికాదన్నారు. పూలే చూపిన సామాజిక న్యాయం బాటలో నడుస్తూ అణగారిన వర్గాల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించడమే ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# హోర్ముజ్‌ను దాటిన భారత నౌక..
# కాల్పుల విరమణ తరువాత తొలిసారిగా..

ఎల్‌పీజీతో బయలుదేరిన జగ్ విక్రమ్ నౌక శుక్రవారం రాత్రి జలసంధిని దాటినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దీంతో, మార్చి నుంచి ఇప్పటివరకూ హోర్ముజ్‌ను దాటిన భారత సరకు రవాణా నౌకల సంఖ్య 9కి చేరింది. అంతేకాకుండా, ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్ జలాల్లో మరో 15 భారత రిజిస్టర్డ్ నౌకలు ఉన్నాయి. ఇవి కూడా త్వరలో హోర్ముజ్‌ను దాటనున్నట్టు తెలుస్తోంది. మీడియా కథనాల ప్రకారం, శనివారం మధ్యహ్నానికి జగ్ విక్రమ్ నౌక హోర్ముజ్‌కు తూర్పున ఉన్న గల్ఫ్ ఆఫ్ ఒమాన్ జలాల్లో ప్రయాణిస్తోంది. ఈ నౌకలో సుమారు 20 వేల టన్నుల ఎల్‌పీజీ ఉన్నట్టు సమాచారం. మధ్యస్థాయి సరకు రవాణా సామర్థ్యం కలిగిన ఈ నౌక ముంబైలోని గ్రేట్ ఈస్టర్న్ కంపెనీకి చెందినది. మరికొన్ని రోజుల్లో ఈ నౌక భారత్‌కు చేరుకుంటుంది. గల్ఫ్‌లో ఉద్రిక్తతలు మొదలైన నాటి నుంచీ అనేక నౌకలు హోర్ముజ్‌కు పశ్చిమాన ఉన్న పర్షియన్ గల్ఫ్ జలాల్లో నిలిచిపోయాయి. జగ్ విక్రమ్‌తో పోలిస్తే రెండింతల సామర్థ్యం ఉన్న గ్యాస్ క్యారియర్లు కూడా వీటిల్లో ఉన్నాయి. ఇక ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్‌లోని భారత నౌకల్లో ఒక ఎల్‌పీజీ ట్యాంకర్, నాలుగు ముడి చమురు ట్యాంకర్లు, ఒక ఎల్ఎన్‌జీ క్యారియర్, ఒక కెమికల్ ఉత్పత్తుల ట్యాంకర్, మూడు కంటెయినర్ ట్యాంకర్లు, రెండు బల్క్ క్యారియర్లు ఉన్నాయి. వీటితో పాటు కొన్ని ట్యాంకర్లకు మరమ్మతులు జరుగుతున్నట్టు సమాచారం.

## జగిత్యాలలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ
# జీవన్ రెడ్డి చేరికకు ముహూర్తం ఖరారు

జగిత్యాలలో ఈనెల 20వ తేదీ సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ కోసం గులాబీ శ్రేణులు సమరోత్సాహంతో సిద్ధమవుతున్నాయి. సుమారు లక్ష మంది జనసమీకరణే లక్ష్యంగా పార్టీ నాయకత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ సభకు సంబంధించి అనువైన ప్రదేశాన్ని ఖరారు చేసేందుకు ఈరోజు పార్టీ ముఖ్య నేతలు క్షేత్రస్థాయిలో పర్యటించారు. జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, ఇటీవల కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన సీనియర్ నేత జీవన్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ వసంత తదితరులు కలిసి జగిత్యాలలోని ఎస్‌కేఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానం, ఓల్డ్ బస్టాండ్ సమీపంలోని కాలేజీ గ్రౌండ్, మోతే రోడ్డు ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. ఈ బహిరంగ సభకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడటానికి ప్రధాన కారణం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో మాజీ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అధికారికంగా పార్టీలో చేరనుండటమే. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ గడ్డపై కేసీఆర్‌తో కలిసి పనిచేసే అవకాశం రావడం తన అదృష్టమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో పోల్చితే ఈ రెండేళ్లలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ భారీ సభ ద్వారా ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ తన పట్టును మరోసారి నిరూపించుకోవాలని భావిస్తోంది.

# జగన్ పిచ్చి వాగుడుపై చర్చ అనవసరం అమరావతే సరైన సమాధానం చెబుతుంది

## మొదటి పేజి తరువాయి



రాజధాని అమరావతి అనేది ఒక స్వయం ఆర్థికాభివృద్ధి (సెల్ఫ్ ఫైనాన్స్) ప్రాజెక్టు అని ఆయన స్పష్టం చేశారు. ఇక్కడ ప్రభుత్వానికి ఏకంగా 5 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ ఉందన్నారు. ప్రస్తుత మార్కెట్ రేట్ల ప్రకారం ఎకరం రూ. 10 కోట్లు విలువ వేసుకున్నా, ఆ భూమి మొత్తం విలువ రూ. 50 వేల కోట్లు అవుతుందని లెక్కలు చెప్పారు. భవిష్యత్తులో ఎకరం రూ. 20 కోట్లకు చేరితే, ఆ భూమి విలువ ఏకంగా లక్ష కోట్లకు చేరుతుందని వివరించారు. అమరావతి గురించి, ఇటువంటి వాస్తవాలు తెలియని వారు చేసే విమర్శలను అస్సలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. హైదరాబాద్ మోడల్ : అభివృద్ధి అనేది ఒకరోజుతో ఆగిపోయేది కాదని, అదొక నిరంతర ప్రక్రియ అని సీఎం తేల్చిచెప్పారు. హైదరాబాద్, బెంగళూరు నగరాలు నిరంతరం విస్తరిస్తూనే ఉన్నాయని గుర్తుచేశారు. ఔటర్ రింగ్ రోడ్డు, ఎయిర్ పోర్ట్, ఐటీ, నాలెడ్జ్ ఎకానమీ అన్నీ హైదరాబాద్ ఆదాయాన్ని అమాంతం పెంచాయన్నారు. తెలంగాణ రాష్ట్ర మొత్తం ఆదాయంలో 70 శాతం కేవలం హైదరాబాద్ నుంచే వస్తోందని తెలిపారు. తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలోనే తొలి స్థానంలో ఉందంటే, దానికి కారణం హైదరాబాద్ నగరమేనని స్పష్టం చేశారు. సైబరాబాద్ వల్ల హైదరాబాద్ నేటికీ అభివృద్ధి చెందుతూనే ఉందన్నారు. రాజధాని అమరావతి కూడా అచ్చం ఇదే హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చెందుతుందని సీఎం విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యకర్తల కోసం ప్రత్యేకంగా 'ఈ3' కార్యక్రమం : పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే నేతలు, కార్యకర్తల ఆర్థిక బలోపేతానికి సీఎం చంద్రబాబు ఒక కీలక ప్రకటన చేశారు. నీతి, నిజాయితీలతో కార్యకర్తలను ఆర్థికంగా నిలబెట్టేందుకు 'ఈ3' (ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్) కార్యక్రమాన్ని మలు చేస్తామన్నారు. సొంత కుటుంబం కోసం తాను ఎలా ఆలోచిస్తానో, తన టీడీపీ కుటుంబం కోసం కూడా అదే విధంగా ఆలోచిస్తున్నానని సీఎం భరోసా ఇచ్చారు. క్లీన్ పాలిటిక్స్, పాజిటివ్ ఓట్లు : ఎన్టీఆర్ భవన్‌లో శిక్షణ తీసుకుంటున్న నేతలు, కార్యకర్తలతో సీఎం చంద్రబాబు కాఫీ తాగుతూ ముచ్చటించారు. వారికి పలు సూచనలు చేశారు. రాష్ట్రంలో క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టామని, క్లీన్ ఎనర్జీని ఎంకరేజ్ చేస్తున్నామన్నారు. అదేవిధంగా క్లీన్ పాలిటిక్స్ కూడా చేస్తున్నామన్నారు. క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా టీడీపీని నిలిపేలా కార్యకర్తలంతా పనిచేయాలని పిలుపునిచ్చారు.ాయకులు పాజిటివ్ పాలిటిక్స్ చేయాలని, పాజిటివ్ ఓట్లు పెంచుకోవాలని సూచించారు. గతానికంటే టీడీపీ ఓట్ బ్యాంక్ మరింతగా పెరగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రాష్ట్రం కోసం ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని కూడా ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో పథకాల అమలు తీరుపై నాయకులు, కార్యకర్తల నుంచి ఆయన ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. ప్రత్యర్థి పార్టీల దుర్మార్గాలను సామాన్య కార్యకర్త సైతం మెరుగ్గా విశ్లేషించేలా రాజకీయ అవగాహన పెంచుకోవాలని సూచించారు.

# ఏపీలో 61 రోజుల చేపల వేట నిషేధం.. ఏప్రిల్ 15 నుంచి అమలు

## మొదటి పేజి తరువాయి



సంతానోత్పత్తి కోసమే ఈ విరామం ప్రతి ఏటా ఏప్రిల్, మే, జూన్ నెలల మధ్య కాలం చేపలు, ఇతర సముద్ర జీవుల సంతానోత్పత్తికి అత్యంత కీలకమైన సమయం. ఈ నేపథ్యంలో సముద్ర జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు, మత్స్య సంపదను పెంచేందుకు ప్రభుత్వం ఏటా ఈ వేట విరామాన్ని ప్రకటిస్తుంది. ఈ సమయంలో మత్స్యకారులు ప్రభుత్వానికి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. నిబంధనలను ఉల్లంఘించి వేటకు వెళ్లే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే రూ. 5 వేల జరిమానాతో పాటు వారి వలలను స్వాధీనం చేసుకుని, బోటు రిజిస్ట్రేషన్‌ను ఏడాది పాటు రద్దు చేస్తారు. చేపల వేట విరామ సమయంలో మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ఉండేందుకు ప్రభుత్వం వారికి అండగా నిలుస్తోంది. 'మత్స్యకారుల సేవలో' పథకం కింద అర్హులైన ప్రతి మత్స్యకార కుటుంబానికి ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం అందిస్తోంది. ఈ ఏడాదికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక కోసం ఏప్రిల్ 17 నుంచి గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా వివరాల సేకరణ చేపట్టనున్నారు. ఇది కాకుండా వేటకు వెళ్లే బోట్లకు డీజిల్ సబ్సిడీ, రాయితీపై ఇంజిన్లు, వలలు, తెప్ప వంటి పరికరాలను కూడా ప్రభుత్వం అందిస్తోంది. ముఖ్యంగా మోటార్ ఇంజిన్ల కొనుగోలుపై 40 శాతం రాయితీ కల్పిస్తున్నారు. భారీగా పెరిగిన బీమా సౌకర్యం మత్స్యకారుల భద్రతకు కూడా ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై) కింద ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు అందించే బీమా మొత్తాన్ని భారీగా పెంచారు. గతంలో రూ. 2 లక్షలుగా ఉన్న ఈ బీమాను ఇప్పుడు రూ. 10 లక్షలకు పెంచారు. అలాగే, సాధారణ మరణం లేదా ప్రమాదం సంభవించినా కార్మిక శాఖ ద్వారా రూ. 2 లక్షల పరిహారం అందుతుంది. ఈ బీమా సౌకర్యాలు పొందాలంటే మత్స్యకారులు తప్పనిసరిగా సహకార సంఘంలో సభ్యులై ఉండాలి. అలాగే, ఫిషింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు కలిగి ఉండి, మత్స్యశాఖ అధికారుల వద్ద తమ పేర్లను నమోదు చేసుకోవాలి. మరిన్ని వివరాల కోసం సమీపంలోని మత్స్యశాఖ కార్యాలయాలను లేదా గ్రామ, వార్డు సచివాలయాలను సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు.

# రేవంత్ రెడ్డి చరిత్రహీనుడిగా మిగిలిపోతారు

## మొదటి పేజి తరువాయి



పేద ప్రజల భూములను అరాచకంగా లాక్కుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర చరిత్రలో ఒక చరిత్రహీనుడిగా మిగిలిపోతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన బీఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కేటీఆర్... ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగరడం న్యాయానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. మెజారిటీ కౌన్సిలర్లు బీఆర్ఎస్ వైపు ఉన్నప్పటికీ, అక్రమంగా చైర్మన్ పదవులను దక్కించుకోవాలని కాంగ్రెస్ చేసిన ప్రయత్నాలు సాగలేదని అన్నారు. ముఖ్యంగా 'ఫోర్త్ సిటీ', 'ఫ్యూచర్ సిటీ' పేరుతో రేవంత్ రెడ్డి భారీ భూ దందాకు తెరలేపారని కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఫార్మా సిటీ భూములను రైతులకు తిరిగి ఇచ్చేస్తామని నమ్మబలికి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు అదే భూముల్లో కొత్త నగరాల పేరుతో నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. భట్టి విక్రమార్క, సీతక్క వంటి నేతలు పాదయాత్రలు చేసి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ఇప్పుడు అదనంగా మరో 16,000 ఎకరాలను సేకరించాలని చూడటం వెనుక రేవంత్ రెడ్డి సోదరులు, అనుచరుల ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయని విమర్శించారు. ఉన్న సిటీలో దోమల నివారణ కూడా చేయలేని ప్రభుత్వం, ఫ్యూచరే లేని నాయకుడు ఫ్యూచర్ సిటీ కడతామంటే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇక నిషేధిత భూముల జాబితాను (22ఏ) అడ్డం పెట్టుకుని రాష్ట్రంలో పెద్ద ఎత్తున సెటిల్మెంట్లు జరుగుతున్నాయని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 16 లక్షల ఎకరాలుగా ఉన్న నిషేధిత భూముల సంఖ్యను ఏకంగా కోటి ఎకరాలకు పెంచి, భూ యజమానులను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని మండిపడ్డారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ పెద్దలు కలెక్టర్లకు ఫోన్లు చేస్తూ భూ దందాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇబ్రహీంపట్నంలో స్థానిక ఎమ్మెల్యే అరాచకాలు పెచ్చుమీరాయని, హోటళ్లు, బార్ల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారని విమర్శించారు. అక్రమ కేసులకు భయపడకుండా నిలబడిన కార్యకర్తలకు అండగా ఉంటామని, నిబంధనలు అతిక్రమించి కాంగ్రెస్‌కు వత్తాసు పలికే అధికారులను భవిష్యత్తులో వదిలిపెట్టే ప్రసక్తి లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

# బంగాల్‌లో మార్పునకు ట్రైలర్ ఇదే- దీదీ అవినీతిపై 'వైట్' పేపర్ రిలీజ్ చేస్తాం

## మొదటి పేజి తరువాయి



ఇది భయంపై విశ్వాసం గెలుస్తుందనే సంకేతం" అని అన్నారు. టీఎంసీ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేస్తూ, గత 15 ఏళ్ల పాలనలో భారీ అవినీతి జరిగిందని మోదీ ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వస్తే టీఎంసీ మంత్రులు, ఎమ్మెల్యేల అవినీతి వ్యవహారాలపై పూర్తి వివరాలతో వైట్ పేపర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే అవినీతి వ్యవస్థను పూర్తిగా నిర్మూలిస్తామని చెప్పారు. మహిళల ఓటును ఆకర్షించే దిశగా కీలక హామీలు ఇచ్చిన ప్రధాని, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే ప్రతి మహిళకు నెలకు రూ.3,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. మహిళల భద్రతకు పూర్తి హామీ ఉంటుందని, వారు ఎప్పుడైనా, ఎక్కడైనా భయపడకుండా జీవించే వాతావరణం కల్పిస్తామని చెప్పారు. రైతుల సమస్యలపై కూడా మోదీ ప్రత్యేకంగా స్పందించారు. టీఎంసీ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపిస్తూ, ముఖ్యంగా బంగాళదుంప రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతులకు సంవత్సరానికి రూ.9,000 అందిస్తామని తెలిపారు. అదనంగా పంటలకు కనీస మద్దతు ధర, అగ్రో ఇండస్ట్రీల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అక్రమ చొరబాట్ల అంశంపై కూడా మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. దేశంలోకి అక్రమంగా వచ్చిన వారిని వెనక్కి పంపిస్తామని హెచ్చరించారు. అలాగే వారికి సహకరించిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. "చొరబాటుదారులు తమ సామాను సర్దుకుని వెళ్లిపోవాల్సిన సమయం వచ్చింది" అని వ్యాఖ్యానించారు. సీఏఏ (పౌరసత్వ సవరణ చట్టం) అంశాన్ని ప్రస్తావిస్తూ, మటువా, నమశూద్ర వంటి శరణార్థి వర్గాలకు పౌరసత్వం కల్పనను వేగవంతం చేస్తామని మోదీ హామీ ఇచ్చారు. వారు ఎవరి దయపై కాకుండా రాజ్యాంగ పరిరక్షణలో ఉన్నారని స్పష్టం చేశారు. ఇక దేశంలోని ఇతర రాష్ట్రాల్లో జరిగిన పోలింగ్‌ను ప్రస్తావిస్తూ, అసోం, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల్లో అధిక శాతం ఓటింగ్ నమోదైందని తెలిపారు. ముఖ్యంగా మహిళల భారీగా పాల్గొనడం బీజేపీకి అనుకూలంగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గతంలో బీహార్, మహారాష్ట్ర, హర్యానాల్లో కూడా ఇదే ట్రెండ్ కనిపించిందని గుర్తుచేశారు. యువతకు ఉద్యోగ అవకాశాల విషయంలో కూడా హామీలు ఇచ్చిన ప్రధాని, వయోపరిమితి కారణంగా ఉద్యోగాలు కోల్పోయిన వారికి ప్రత్యేక సడలింపులు ఇస్తామని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 7వ వేతన సంఘం అమలు చేస్తామని చెప్పారు. ఆరోగ్య రంగంలో కూడా కీలక ప్రకటన చేస్తూ, బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేస్తామని మోదీ పేర్కొన్నారు. మొదటి కేబినెట్ సమావేశంలోనే ఈ నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. మొత్తంగా చూస్తే, టీఎంసీ ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు, సంక్షేమ హామీలు, చొరబాట్లపై కఠిన వైఖరి వంటి అంశాలతో మోదీ ప్రసంగం రాజకీయంగా ఉత్కంఠ రేపింది. ఏప్రిల్ 23, 29 తేదీల్లో జరగనున్న పోలింగ్‌కు ముందు ఈ వ్యాఖ్యలు ఎన్నికల సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశముంది.

# భవానీపుర్ నుంచి నా అభ్యర్థిత్వాన్ని రద్దు చేయించడానికి బీజేపీ ప్రయత్నం

## మొదటి పేజి తరువాయి



ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పోరాడి గెలిచే ధైర్యం లేక మోసపూరిత మార్గాల ద్వారా విజయం సాధించాలని బీజేపీ కుట్ర పన్నుతోందని మమతా ఆరోపించారు. ఎన్నికల ఫలితాలను తమకు అనుకూలంగా మార్చుకోవడానికి ఈసీతో కలిసి, బీజేపీ ప్రణాళికలు రచిస్తోందని వ్యాఖ్యానించారు. అందుకోసం ఈవీఎంలను ట్యాంపర్ చేయడానికి కూడా ప్రయత్నిస్తోందన్నారు. అలాగే, బంగాల్ ప్రజలు ప్రతిరోజూ తమ పౌరసత్వాన్ని నిరూపించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని దీదీ ఆవేదన వ్యక్తం చేశారు. బంగాలీలో మాట్లాడుతున్నంత మాత్రాన తాము భారతీయులం కాదా? అని మమత ప్రశ్నించారు.

### 'బంగాల్ లో యూసీసీని అనుమతించం'

మరోవైపు, తాము అధికారంలోకి వస్తే బంగాల్లో 'ఉమ్మడి పౌరస్మృతి' (యూసీసీ)ని అమలు చేస్తామన్న బీజేపీ వాగ్దానంపై మమతా స్పందించారు. రాష్ట్ర ప్రజల ప్రజాస్వామ్య హక్కులను హరించడానికే బంగాల్‌లో యూసీసీని అమలు చేయాలని బీజేపీ చూస్తోందని ఆరోపించారు. ఇది వెనుకబడిన వర్గాలకు వ్యతిరేకంగా ఉంటుందన్నారు. బంగాల్లో యూసీసీ అమలును తాము అనుమతించమని మమతా వ్యాఖ్యానించారు.

### పెద్ద కుంభకోణం'

మరోవైపు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐఆర్) ప్రక్రియ గురించి కూడా మమతా కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్ ఐఆర్ ఒక పెద్ద కుంభకోణమని, అది ఏదో ఒక రోజు రుజువవుతుందని మమతా ఆరోపించారు. ఎస్ ఐఆర్ ప్రక్రియ సమయంలో 90 లక్షల మంది ఓటర్ల పేర్లను ఎన్నికల జాబితాల నుంచి బీజేపీ బలవంతంగా తొలగించిందని మమతా వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్ కారణంగా బంగాల్ లో 250 పైగా ప్రజలు మరణించారని చెప్పారు. అయితే, తొలగింపునకు గురైన 90 లక్షల మంది ఓటర్లలో దాదాపు 60 లక్షలకు పైగా హిందువులు కాగా, 30 లక్షల మంది ముస్లింలు ఉన్నారని మమతా పేర్కొన్నారు. "ఎన్నికల సమయంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెబుతారు, కానీ వారి సొంత పార్టీలోనే మహిళల ప్రాతినిధ్యం ఎంత? ఈ హామీని వారు ఇంతకు ముందే ఎందుకు అమలు చేయలేదు. టీఎంసీ మహిళలకు 37 శాతానికి పైగా ప్రాతినిధ్యం కల్పించింది. అనేక ప్రాంతాల్లో 50 శాతం భాగస్వామ్యం కూడా ఉంది."- మమతా, బంగాల్ సీఎం

వాళ్లు వలస పక్షుల్లాంటివారు!

ఇదిలా ఉండగా, ఎన్నికల వేళ కొంతమంది రాష్ట్రానికి వస్తారని, వారు వలస పక్షులాంటివారని ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలను ఉద్దేశించి మమత వ్యాఖ్యానించారు. అయితే, రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మాత్రం వారు ఎందుకు కనిపించరని ప్రశ్నించారు.

# ఘనంగా మహాత్మా జ్యోతి రావ్ పూలె జయంతి



**విజేత నారాయణపేట జిల్లా/ఊట్కూర్ :** ఊట్కూరు మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావ్ పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కొక్కు శంకర్ , సర్పంచ్ రేణుక భరత్ ,దీప్తీ రాష్ట్ర నాయకులు నాగురావ్ నామాజి జోగిని వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ హజమ్మ, మాజీ ఉపసర్పంచ్ కొండన్ గోపాల్ , అశోక్ టీచర్, అంబేద్కర్ కార్యదర్శి కొండన్ భరత్ మాట్లాడుతూ..జ్యోతిబా పూలే సమాజంలో సమానత్వం కోసం చేసిన సేవలు అమూల్యమని అన్నారు. విద్యా విస్తరణ, సామాజిక సంస్కరణల కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు.సామాజిక సంస్కరణ ఆయన అంటరానితనం, కుల ఆధారిత అణచివేత, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడారు, అలాగే మహిళలు మరియు నిమ్న కులాల వారి విద్యను ప్రోత్సహించారుసత్యశోధక్ సమాజ్ అణగారిన కులాల ప్రజలకు సమాన హక్కులు సాధించడం కోసం 1873లో స్థాపించబడింది. సాహిత్య కృషిగులాంగిరి (బానిసత్వం) వంటి రచనలకు ప్రసిద్ధి చెందారు . ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, సురేష్ ,తిమ్మప్ప, కొక్కుల నరసింహులు, వార్డ్ మెంబర్స్ మల్లేష్, బలరాం, భీమ్ రాజు నాగరాజ్ తరుణ్ తదిత యువకులు నాయకులు పాల్గొన్నారు....

# బహుజన రాజ్యం సాధనదే అసలైన లక్ష్యం

**జ్యోతిరావు పూలే ఆశయాలకు న్యాయం చేయాలి**

**కులజనగణనతో హక్కులు సాధించాలి**




**విజేత, నల్లబెల్లి :** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి, బీసీ నాయకులు పాల్గొన్నారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్ మాట్లాడుతూ, వర్ణవ్యవస్థలో అగ్రవర్ణాల ఆధిపత్యం వల్ల బహుజన కులాలపై జరుగుతున్న అణచివేత, వివక్ష, అధిక వడ్డీ వ్యాపారం పేరుతో జరుగుతున్న దోపిడీని సహించలేక జ్యోతిరావు పూలే పోరాటం ప్రారంభించారని తెలిపారు. బహుజనులను సమీకరించి, సత్యశోధక్ సమాజ్ ద్వారా సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేసిన తొలి మహాత్ముడు జ్యోతిరావు పూలేనని పేర్కొన్నారు.జ్యోతిరావు పూలే కలలుకన్న బహుజనుల రాజ్యం సాధించడమే నిజమైన లక్ష్యమని, దాని కోసం దళిత-బహుజనులు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జనగణనతో పాటు కులజనగణన నిర్వహించి, ప్రతి వర్గానికి వారి వాటా అన్ని రంగాల్లో అందేలా పోరాటం కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగెల్లి ప్రకాష్, మామిండ్ల పెద్ద అయిలయ్య, కడియాల క్రాంతి కుమార్, సామల రాజు, మనుగొండ ప్రసాద్, తంగెళ్ళ వేణు, భూస కుమారస్వామి, కస్తూరి రవి, లింగయ్య, ఎనమల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ యూపీఐ మోసాలు

**పెరుగుతున్న మోసాలతో విలవిల్లాడుతున్న నల్లబెల్లి వ్యాపారులు**



**విజేత,నల్లబెల్లి :** నల్లబెల్లి లో ఫేక్ యూపీఐ పేమెంట్స్ మోసాలు రోజురోజుకు పెరుగుతున్నాయి.పేమెంట్ చేసినట్టు స్క్రీన్ చూపించి కస్టమర్లు వెళ్లిపోతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. దీంతో వ్యాపారులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా మందు షాపులు, చిన్న వ్యాపార సంస్థలు లక్ష్యంగా మారుతున్నాయి.ఈ నేపథ్యంలో పేమెంట్ నిజమని నిర్ధారించుకున్న తర్వాతే సరుకులు ఇవ్వాలని బోర్డులు వేస్తున్నారు. అయినా మోసగాళ్లు కొత్త కొత్త పద్ధతులతో దొంగతనాలకు పాల్పడుతున్నారు.నకిలీ స్క్రీన్‌షాట్లు, ఫేక్ యాప్‌లతో వ్యాపారులను మభ్యపెడుతున్నారు. జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ మోసాలు ఆగడం లేదు.పోలీసులకు ఫిర్యాదులు పెరుగుతున్నాయి.వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.పేమెంట్ వచ్చినట్లు మెసేజ్ లేదా బ్యాంక్ కన్ఫర్మేషన్ తప్పనిసరిగా చూసుకోవాలని చెబుతున్నారు.లేదంటే నష్టాలు తప్పవని హెచ్చరిస్తున్నారు.ఈ మోసాలపై కఠిన చర్యలు తీసుకోవాలని వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారు.నల్లబెల్లిలో యూపీఐ మోసాలపై ఆందోళన మరింత పెరుగుతోంది.

# రోడ్డు ప్రమాద కేసులో నిందితుడికి 6 ఏళ్ల జైలు శిక్ష

**కరీంనగర్ పిడిజె కోర్టు సంచలన తీర్పు**



**విజేత,కరీంనగర్ క్రైమ్ :** కరీంనగర్, ఏప్రిల్ 10: మద్యం మత్తులో అతివేగంగా కారు నడుపుతూ ఒక మహిళ మృతికి కారణమైన వ్యక్తికి కరీంనగర్ పిడిజె కోర్టు 6 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ. 6,500 జరిమానా విధిస్తూ శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. పోలీసులు తెలిపిన కేసు వివరాల ప్రకారం ఫిబ్రవరి 18 2021లో రాత్రి సుమారు 9 గంటల సమయంలో, చొప్పదండి పరిధిలోని చెక్కల లచ్చయ్య సా మిల్ సమీపంలో నిందితుడు వోడ్నాల నవీన్ కుమార్ (28) తన కారుతో (టీ ఎస్ 09 ఈ జె 0656) మద్యం మత్తులో అతివేగంగా వస్తూ ఎదురుగా ఉన్న ఆటోను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న వద్లూరి లక్ష్మి (50) తీవ్రంగా గాయపడి, చికిత్స పొందుతూ మరణించింది. ఈ ఘటనలో పలువురు ప్రయాణికులకి సైతం తీవ్ర గాయాలయ్యాయి. వద్లూరి లక్ష్మి కుమారుడు వద్లూరి కుమారస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చొప్పదండి పోలీసులు సెక్షన్ 304-II IPC కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నేరం రుజువు కావడంతో పిడిజె కోర్టు నిందితుడికి 6 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. ఈ కేసులో ప్రభుత్వం తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్యాల ప్రతాప్ వాదనలు వినిపించి, నిందితుడికి శిక్ష పడేలా విశేష కృషి చేశారు.ఈ కేసులో సమర్థవంతంగా విధులు నిర్వహించి, నిందితుడికి శిక్ష పడటంలో కృషి చేసిన కోర్ట్ మానిటర్ సెక్షన్ ఏఎస్సై సత్తయ్య మరియు కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్ శ్రీధర్లను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు.మద్యం సేవించి వాహనాలు నడిపి ఇతరుల ప్రాణాలు తీస్తే కఠిన శిక్షలు తప్పవని ఈ తీర్పు ద్వారా పోలీసులు ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు.

# బలహీన వర్గాలకు చదువు రావాలని పోరాడిన మొదటి వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే

**ప్రజా సంఘాల అధ్యక్షులు కంబాలపల్లి భాస్కర్.**

**ఘనంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు.**



**విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిరహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల అధ్యక్షులు కంబాలపల్లి భాస్కర్ మాట్లాడుతూ... మహాత్మా జ్యోతిరావు పూలే 11ఏప్రిల్ 1827 పూణేలోని మహారాష్ట్ర లో జన్మించాడు 199వ జయంతి వేడుకలలో ఈ సమాజంలో మొట్టమొదటి అంటరానితనానికి వ్యతిరేకంగా జ్యోతిబాపూలే కార్యక్రమాలు నిర్వహించినారు. అస్ఫూర్తిత అంతరాన్ని తనం ఆ రోజులలో ఎంతో ఎదుర్కొని బడుగు బలహీన వర్గాలు, మైనార్టీ వర్గాలకు చదువు రావాలని లక్ష్యంతో చదువుతూనే భారతదేశానికి ఒక విప్లవాత్మకమైన మార్పు వస్తుందని ఆనాడే స్వతంత్రం కంటే ముందే పోరాడిన మొట్టమొదటి వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే తన భార్యకు చదువు చెప్పి తొలి ఉపాధ్యాయురాలుగా చరిత్రలో నిలిపాడు, వితంతువులకు వివాహాలు జరిపించడం, చదువుకోలేని నిరుపేద విద్యార్థులకు హాస్టలలో నిర్మించడం, అనేక ఉద్యమాలు చేసి నేటి తరానికి ఆదర్శంగా నిలిచాడు. మహిళలకు చదువు వద్దని ఆ రోజులలో చేసినటువంటి కుట్రలను తిప్పి కొట్టి సమాజంలో మహిళలు కూడా చదువుకోవాలని అనేక పోరాటాలు నిర్మించడంలో సావిత్రిబాయి పూలే జ్యోతిరావు పూలే చేసిన త్యాగాలు నేటి తరాన్ని గుర్తించుకోవాలి సమాజంలో కులం మతం విద్వేషం లేకుండా మనుషులంతా సమానంగా ఉండాలని కోరుకున్న వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అలాంటి త్యాగదనులను నేటితరం గుర్తించుకొని మనమంతా ప్రయాణం చేసి సమాజ మార్పు కోసం ముందు నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకం బాలరాజ్, కార్యదర్శి చిందం శ్రీశైలం, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి సలాం, గుడ్డిమలు చంద్రయ్య, దామెర భూపాల్, వెదిరే రమణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్తిరి ఎల్లేష్, హై కోర్ట్ అడ్వకేట్ రావుల సాయి కిరణ్, రావుల భాష, కంబాలపల్లి బుగ్గ రాములు, వస్పరి కుమార్, మార లక్ష్మణ్ కొంగర జనార్దన్ రెడ్డి, బుడగల పరమేశ్, కోర శీను గడ్డం శీను, శంకర్, సిహెచ్ గిరి, తలారి కృష్ణ, మంకు శంకర్, నూకం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి విద్యలో భాగంగా సమ్మర్ ఇంటర్న్ షిప్ విజయవంతం

**ప్రాక్టికల్ పరిజ్ఞానం ద్వారా విద్యార్థుల వాస్తవ పని పరిస్థితులు అర్థం.**



**విజేత, ఇబ్రహీంపట్నం :-** మంచాల మండల పరిధిలోని ఆరుట్ల ప్రభుత్వ మోడల్ కాలేజీకి చెందిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం వృత్తి విద్య (రిటైల్ ట్రేడ్) విద్యార్థులకు నిర్వహించిన సమ్మర్ ఇంటర్న్ షిప్ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. విద్యార్థులలో ప్రాయోగిక నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. ఇందులో మొత్తం 15 మంది విద్యార్థులు 10 రోజులపాటు ఇంపారడైజ్ షాపింగ్ మాల్, ఇతర రిటైల్ సంస్థలలో ప్రత్యక్ష శిక్షణ పొందారు. ఈ శిక్షణలో కస్టమర్ హ్యాండ్లింగ్, బిల్లింగ్ విధానం, స్టాక్ మేనేజ్‌మెంట్, ప్రొడక్ట్ డిస్ప్లే, విక్రయ నైపుణ్యాలు వంటి ముఖ్యమైన అంశాలపై అనుభవాన్ని సంపాదించారు. ప్రాక్టికల్ పరిజ్ఞానం ద్వారా విద్యార్థులు వాస్తవ పని పరిస్థితులను అర్థం చేసుకుని, తమ సామర్థ్యాలను మెరుగుపరుచుకునే అవకాశం పొందారు. ఈ సమ్మర్ ఇంటర్న్ షిప్ ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను సులభంగా అందిపుచ్చుకునే స్థాయికి చేరుకుంటారని కాలేజీ ప్రిన్సిపాల్ సుప్రియ, వృత్తి విద్య ఉపాధ్యాయులు మెందు రాజవర్ధన్ రెడ్డి తెలిపారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించిందని వారు పేర్కొన్నారు. విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, తమకు లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ప్రతి రోజు కొత్త విషయాలను నేర్చుకుంటూ తమ భవిష్యత్తు లక్ష్యాల వైపు ముందుకు సాగుతున్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని విద్యార్థులకు అందిస్తున్న జాయింట్ డైరెక్టర్ వెంకట నర్సమ్మకి, తెలంగాణ వొకేషనల్ కోఆర్డినేటర్ నాగేశ్వర్ రావుకి, సమగ్ర శిక్ష విభాగానికి తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా, ప్రభుత్వ మోడల్ స్కూల్ విద్యార్థులకు ఇలాంటి విలువైన అవకాశాన్ని కల్పించిన ఇంపారడైజ్ షాపింగ్ మాల్ ఛైర్మన్ చింతల నర్సింహ ని ప్రిన్సిపాల్, కోర్డినేటర్ అభిషేక్ రెడ్డి, వృత్తి విద్య ఉపాధ్యాయులు మెందు రాజవర్ధన్ రెడ్డి, విద్యార్థులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# సామాజిక సమానత్వానికి మార్గదర్శి జ్యోతిరావ్ పూలే డిఎం గురిజాల లక్ష్మీనారాయణ

**సత్తుపల్లి డిపోలో ఘనంగా జ్యోతిరావ్ పూలే 199వ జయంతి వేడుకలు.**





**విజేత,సత్తుపల్లి :** భారతదేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం తొలి పోరాటాలకు శ్రీకారం చుట్టిన మహనీయుడు జ్యోతిరావ్ పూలే అని సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శనివారం సత్తుపల్లి డిపోలో జ్యోతిరావ్ పూలే 199వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో గురిజాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, శోషితుల హక్కుల సాధనకు పూలే చేసిన సేవలు అపారమని అన్నారు. ఆయన ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని తెలిపారు. మహిళలకు విద్య అందించడంలో, బాలికల విద్యాభివృద్ధికి తొలి అడుగులు వేసిన గొప్ప సంస్కర్తగా జ్యోతిరావ్ పూలే నిలిచారని ఆయన కొనియాడారు. సామాజిక వివక్ష, అజ్ఞానం నిర్మూలన కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. పూలే ఆలోచనలు, సిద్ధాంతాలు యువతకు ప్రేరణగా నిలుస్తాయని, సమాజంలో సమానత్వం సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ కమిటీ సభ్యులు సైదిరెడ్డి, పద్మావతి, కాంతారావు, ఏడీసీలు వెంకటయ్య, బాలస్వామి, ఎం.వి. కుమార్, జగన్నాథం, ఎర్నింగ్ సెక్షన్ బీసీ విక్కీ, టైర్ ఏడీసీ రమేష్, స్టేషన్ మేనేజర్ ఆనందం, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ నారాయణతో పాటు డిపో సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అంతటా జ్యోతిరావ్ పూలే సేవలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను ఆచరణలోకి తీసుకువెళ్లాలని ప్రతిజ్ఞ చేశారు.

# స్త్రీల చదువు కోసం నిరంతరం పోరాడిన గొప్ప యోధుడు జ్యోతిరావు పూలే

**మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి**

**దొడ్ల వెంకట్ తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు**





**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** మహాత్మ జ్యోతిరావు పూలే 199 జయంతిని పురస్కరించుకొని తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్ పూలేకు పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ నాటి సమాజంలోని స్త్రీలు కూడా చదువుకోవాలని సమాజంలో వాళ్ళు తల ఎత్తుకొని జీవించాలని తన భార్యతో పాటు నిరంతరం సమాజ సేవ చేసినటువంటి గొప్ప త్యాగశాలి మహాత్మ జ్యోతిరావు పూలే అని, అంతే కాకుండ 1873 సెప్టెంబర్ 24న తన అనుచరులతో కలిసి దిగువ కులాల వారికి సమాన ఆకులు కల్పించాలని సత్యశోధ అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి ఇందులో అందరూ భాగస్వాములు కావచ్చు అని ఒక స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది.అతను, అతని భార్య సావిత్రిబాయి ఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడు. ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడు. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే అని దొడ్ల వెంకట్ అన్నారు. నేటి సమాజం వారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పంచలింగాల రాజు,పరిగి శ్రీనివాస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్లూరులో 30 పడకల ఆసుపత్రి ప్రారంభానికి సిద్ధం!



**అందుబాటులోకి రానున్న ఆధునీక వైద్య సేవలు.**

**త్వరగా ప్రారంభించాలంటోన్న కల్లూరు మండల ప్రజలు.**

**విజేత, సత్తుపల్లి :** కల్లూరు మండల ప్రజలకు శుభవార్త. గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్మించిన 30 పడకల ఆధునిక ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభానికి సిద్ధమైంది. సుమారు రూ.12 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఆసుపత్రి త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో పేదల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రోత్సాహంతో, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కృషితో ఆసుపత్రి మంజూరు కాగా, మాజీ మంత్రి తన్నీర్ హరీష్ రావు శంకుస్థాపన చేశారు. తదుపరి ప్రభుత్వం మారిన తరువాత ప్రస్తుత ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్మాణ పనులు పూర్తి చేయబడి, ఆసుపత్రి భవనం అందంగా రూపుదిద్దుకుంది. అత్యాధునిక సదుపాయాలతో ఈ ఆసుపత్రి 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ప్రజలకు అవసరమైన అన్ని వైద్య విభాగాలు ఏర్పాటు చేశారు: అవుట్ పేషంట్ (O P), ఇన్ పేషంట్ (IP) 30 పడకలు 24 గంటల ఎమర్జెన్సీ సేవలు లేబర్ రూమ్ & ప్రసూతి సేవలు ఆపరేషన్ థియేటర్, డయోగ్నస్టిక్ ల్యాబ్, ఫార్మసీ (ఉచిత మందులు), రేడియాలజీ (ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్) రోజుకు 100 నుంచి 300 మంది రోగులను పరిశీలించే సామర్థ్యం ఈ కేంద్రానికి ఉంది. నిపుణులైన వైద్యులతో సేవలు. ఆసుపత్రిలో మొత్తం 8 మంది వరకు నిపుణులైన వైద్యులను నియమించనున్నారు. జనరల్ ఫిజీషియన్, సర్జన్, గైనకాలజిస్ట్, పీడియాట్రిషన్, అనస్థీషియా నిపుణుడు, మెడికల్ ఆఫీసర్లు అదనంగా 30--40 మంది సిబ్బంది (నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, ఇతర సిబ్బంది) సేవలు అందించనున్నారు.అత్యవసర వైద్య పరికరాలుఆసుపత్రిలో ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉంటాయి. వెంటిలేటర్, డిఫిబ్రిలేటర్ ఆక్సిజన్ సదుపాయం. రక్తం, మూత్రం, బయోకెమిస్ట్రీ పరీక్షల కోసం ల్యాబ్ ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ సర్జరీ కోసం ఆపరేషన్ థియేటర్ తల్లి-శిశు సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం లేబర్ రూమ్‌లో సాధారణ ప్రసవాలతో పాటు అత్యవసర సిజేరియన్ శస్త్రచికిత్సలు కూడా నిర్వహించే సదుపాయం కల్పించారు. తల్లి మరియు శిశువుల కోసం ప్రత్యేక సంరక్షణ అందించబడుతుంది.


**మౌలిక వసతులు పూర్తి**

నిరంతర విద్యుత్ కోసం జనరేటర్,తాగునీటి సదుపాయం, అంబులెన్స్ సేవలు,బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ

### ప్రజలకు భారీ ఉపశమనం

ఈ ఆసుపత్రి ప్రారంభమైతే చిన్నచిన్న వైద్య చికిత్సల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుంది. మండల స్థాయిలోనే సమగ్ర వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో పేద ప్రజలకు ఇది నిజమైన వరంగా మారనుంది. త్వరగా ప్రారంభించాలన్న ప్రజల డిమాండ్ అవసరమైన వైద్యులు, పరికరాలు త్వరగా సమకూర్చి ఆసుపత్రిని ప్రారంభించాలని స్థానిక ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. త్వరలోనే సేవలు ప్రారంభమవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# అన్నారం గ్రామంలో అక్రమ ఇసుక కుప్పలపై రెవెన్యూ దాడులు భారీగా సీజ్




**విజేత మెదక్ :** పాపన్నపేట మండలంలోని అన్నారం గ్రామంలో రెవెన్యూ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించి భారీగా ఇసుక కుప్పలను సీజ్ చేశారు. ఈ చర్యలు స్థానికంగా సంచలనం సృష్టించాయి. గ్రామ పరిధిలో అనుమతి లేకుండా నిల్వ ఉంచిన ఇసుక కుప్పలు ఉన్నాయన్న సమాచారంతో రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అధికారుల బృందం గ్రామంలోని పలు ప్రదేశాలను తనిఖీ చేసి అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను గుర్తించారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకున్న అధికారులు, ఆ ఇసుక కుప్పలను సీజ్ చేసి, వాటిపై హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకునే ప్రక్రియను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తవ్వకం, నిల్వ, రవాణా పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో అక్రమ ఇసుక రవాణా పెరగడం వల్ల పర్యావరణానికి నష్టం కలుగుతోందని, భూగర్భ జలాలు తగ్గిపోవడం, నదీ తీరాలు దెబ్బతినడం వంటి సమస్యలు ఏర్పడుతున్నాయని అధికారులు తెలిపారు. అందువల్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఇవ్వాలని కోరారు. స్థానిక ప్రజలు అధికారుల చర్యలను స్వాగతిస్తూ, అక్రమ ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామ పరిసర ప్రాంతాల్లో ఇటువంటి చర్యలు కొనసాగితే అక్రమ కార్యకలాపాలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. ఈ దాడుల్లో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. అవసరమైతే పోలీసు సహకారంతో మరిన్ని దాడులు నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.

# రేవంత్ రెడ్డిని బొంద పెట్టే రోజులు వస్తున్నాయి







### ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికల విజయంలో ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) పాత్ర భేష్.

### బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు.

**విజేత, ఇబ్రహీంపట్నం :-** భారత రాష్ట్ర సమితి పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం శనివారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బొంగుళూరు ప్రమిదా గార్డెన్స్ లో కర్నాటి రమేష్ గౌడ్ అధ్యకతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు హాజరై మాట్లాడుతూ... ముందుగా ఇబ్రహీంపట్నం ప్రాంతానికి ఎన్నో సేవలు అందించిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో టిఆర్ఎస్ పార్టీ గెలిపించేందుకు యువ నాయకులు ప్రశాంత్ కుమార్ రెడ్డి పట్టు విడవని విక్రమార్కుడి లాగా పోరాడి కేసీఆర్ కి విజయాన్ని అందించారని, రానున్న రోజుల్లో బంటి చట్టసభల్లోకి అడిగేటి విజయం సాధించాలన్నారు. గత రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలన ఎలా ఉందో మనందరికీ తెలుసు రానున్న రోజుల్లో కేసీఆర్ ఎన్నికలు మాత్రమే ఉంటాయని, కాంగ్రెస్ పార్టీకి కాలం దగ్గర పడిందన్నారు. యువకులకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను నిండా ముంచారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 28 నెలల పాలనలో ఢిల్లీకి పోవుడు వచ్చుడు తప్ప, తెలంగాణ రాష్ట్రానికి ఒరగబెట్టింది ఏమీ లేదు అన్నారు. ఇబ్రహీంపట్నంలో మంచి రెడ్డి కిషన్ రెడ్డి లాంటి మంచి నాయకున్ని పోగొట్టుకున్నామని, రేవంత్ రెడ్డి పాలన ఓడ మీద ఉన్నప్పుడు ఓడ మల్లన్న, ఒడ్డుకు వచ్చినపుడు వద్దు మల్లన్న అన్న విధంగా ఉందని, రేవంత్ రెడ్డి అన్నదమ్ములు, బావ బామ్మర్దులు ఫ్యూచర్ సిటీ పేరుతో భూధంగాలు చేస్తున్నారని, ఆనాడు తెలంగాణ రాష్ట్రంలో 16 లక్షల ఎకరాల నిషేధిత భూములు ఉంటే నేడు కోటి ఎకరాలు నిషేధిత జాబితాలో ఉందని, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో 24 సీట్లకు 13 సీట్లు బి ఆర్ ఎస్ పార్టీ గెలిస్తే ఓటమిని ఒప్పుకోకపోవడంతో మళ్లీ ఎన్నికలు పెట్టడం ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించారు. అయినా ప్రజాస్వామ్యం గెలిచిందని అన్నారు. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రంగారెడ్డి జిల్లాను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో చాలా అరాచకాలు చూసామని, ఎన్నికల సమయంలో ఫార్మాసిటీ భూములను రైతులకు తిరిగి ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మాసిటీ భూములు లాక్కునే పరిస్థితులు చూస్తున్నామన్నారు. కాంగ్రెస్ పతనానికి ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ నుండి బాట వేయడం జరిగిందన్నారు. మంచి రెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... మున్సిపాలిటీలో విజయం సాధించిన కౌన్సిలర్లను, అలాగే నియోజకవర్గంలో గెలుపొందిన సర్పంచులు వార్డు మెంబర్లను సన్మానించడానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ గెలుపుకు ఇబ్రహీంపట్నం నుండి ఎలాంటి కార్యక్రమాలు చేసిన మీ వెన్ను వెంట ఉంటామన్నారు. రథసారధిలా మీరు ముందు ఉంటే మీ అడుగుజాడలలో మేము పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం మంచిరెడ్డి కిషన్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి అభినందనలు తెలిపారు. అలాగే మున్సిపాలిటీలో గెలిచిన కౌన్సిలర్లను, గ్రామాల్లో గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, సత్తు వెంకటరమణారెడ్డి, ఒంగేటి లక్ష్మారెడ్డి, దండెం రామ్ రెడ్డి, పల్లె గోపాల్ గౌడ్, నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రతి గ్రామం నుండి వార్డుల నుండి పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# నవభారత దీప్తి మహాత్మా జ్యోతిబాపూలేకు సత్తుపల్లి బిసి సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళి

### సత్తుపల్లిలో ఘనంగా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు.

### మున్సిపల్ చైర్మన్ రెహానా బేగం కమల్ పాషా ఘన నివాళి.

### నివాళులర్పించిన బిసి సంక్షేమ సంఘ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్

### పాల్గొన్న సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు.





**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లిలో మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని మెయిన్ రోడ్‌లో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం వద్ద పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రెహనా బేగం కమల్ పాషా, కౌన్సిలర్లతో కలిసి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే నైతిక ధైర్యం, సత్యాన్వేషణ, సామాజిక న్యాయం పట్ల అచంచలమైన అంకితభావం కలిగిన మహనీయుడని కొనియాడారు. ఆయన జీవితం సమాజంలో వెనుకబడిన వర్గాలకు వెలుగునిచ్చిన దీప్తిగా నిలిచిందన్నారు. విద్య అందరికీ అందాలని భావించి, బాలికల విద్యకు మార్గం సుగమం చేసిన తొలి సంస్కర్తల్లో పూలే ఒకరని పేర్కొన్నారు. అక్షరాస్యత లేని కాలంలోనే సామాన్య ప్రజలకు విద్యా అవకాశాలు కల్పించి విద్యా విప్లవానికి నాంది పలికిన మహనీయుడని తెలిపారు. ఆయన ఆలోచనలు నేటికీ సమాజానికి దిశానిర్దేశం చేస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా పూలే ఆశయాలకు పునరంకితమవడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని శ్రీనివాస్ పేర్కొన్నారు. రెండు వందల సంవత్సరాలు గడిచినా మహాత్మ జ్యోతిరావు పూలే ఆలోచనలు నేటికీ నవభారత నిర్మాణానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు.

**కార్యక్రమంలో పాల్గొన్నవారు:**

మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ నాయకులు చల్లరి వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు మోరంపూడి పాండు, సర్వేశ్వరరావు, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకులు అమర్లపూడి శరత్, సింగరేణి మేనేజర్ బుడుగు రామకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు, గ్రాండ్ మౌలాలి, అకీమ్, విరివాడఅపర్ణ నాగభూషణం, తోట సుజాల రాణి, నసీమా షరీఫ్, ఉప్పు నాగమణి, హనుమంతరావు, జొన్నలగడ్డ శ్రీను, కర్నాటి వెంకటేశ్వరరెడ్డి, టిడిపి నాయకులు కోట సత్యనారాయణ, జనసేన నాయకులు అప్పారావు, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు విరివాడ నాగభూషణం, ఆర్టీసీ యూనియన్ నాయకులు దొరబాబు, గెద్దం శ్రీను, మాల మహానాడు నాయకులు మల్లికార్జున్, బీసీ డాక్టర్స్ యూనియన్ నాయకులు డాక్టర్ పెద్దిరాజు, జాగృతి నాయకులు సాగర్, కార్ ట్రావెల్స్ నాయకులు కిషోర్, ఎమ్మార్పిఎస్ నాయకులు అర్జున్ రావు, గంగాధర్ సతీష్, శ్రీకాంత్, లక్ష్మణరావు, బీసీ సంఘం నాయకులు దుస్సా వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా జిల్లా ఇంచార్జ్ మరీదు ప్రసాద్, యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కోమటి కోమటి తిరుమలరావు, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు మోనిక తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయ కుటుంబానికి ఆర్థిక సహాయం



### గుమ్లాపూర్ మాజీ ఎంపిటిసి బత్తుల లక్ష్మీనారాయణ

**విజేత,చొప్పదండి :** కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలోని వార్త విలేకరి సంబోజి శేఖర్ ఈ నెల 3న గుండెపోటుతో మరణించడంతో వారి కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఉన్నందున సంబోజి శేఖర్ కూతురైన సంబోజి భాను హర్ష పేరుమీద చొప్పదండి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పదివేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగింది. లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ శేఖర్ మరణం సమాజానికి తీరనిలోటని చాలాసంవత్సరంలో పత్రికా రంగంలో పనిచేసి ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా అనేక వార్తలు రాసి ప్రజల న్యాయం చేసిన వ్యక్తిని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కీలక వార్తల అందించిన వ్యక్తిగా తెలుగు భాష పండిత్ గా ప్రైవేట్ స్కూల్ టీచర్ గా అనేకమంది విద్యార్థులకు చదువు నేర్పిన గురువుగా విద్యార్థులను తీర్చి దిద్దినాడని ఎన్నో సామాజిక సేవలు అందించిన వ్యక్తిగా చొప్పదండి పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయం నిర్మాణానికి ముఖ్య పాత్ర పోషించిన వ్యక్తి అని కొనియాడారు వారి కుటుంబం దీనాతి దిన స్థితిలో ఉన్నందున వారికి ఒక కూతురు ఒక కుమారునీ యొక్క మానసిక స్థితి మనుషులను గుర్తుపట్టలేని పరిస్థితి ఉన్నందున చాలా బాధాకరమైన విషయం వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు రోడ్డున పడే పరిస్థితి ఉన్నందున వారి సేవలను గుర్తించి ఆర్థిక సాయం చేసిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటూ 30 సంవత్సరాలుగా పత్రిక రంగంలో పనిచేసిన వ్యక్తి రోడ్డున పడడం చాలా బాధాకరం దాతలు తమరికి తోచిన విధంగా వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో విలాసాగరం అంజయ్య,సంబోజి సునీల్, యమ రమేష్, కోట శ్రీనివాస్, బత్తుల నరేష్ కళ్లెం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివార్ వెంకటాపూర్ పాఠశాలలో మహాత్మా జ్యోతిరావు జయంతి వేడుకలు



**విజేత గజ్వేల్ :** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఎంపీ యుపిఎస్ శివార్ వెంకటాపూర్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ 320-డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ 320-డి గవర్నర్ ఎల్ యన్ ఏ అమర్నాథ్ రావు గవర్నర్ (ఎలెక్ట్) ఎల్ యన్ ఎం విజయలక్ష్మి రీజన్ చైర్‌పర్సన్ కె.కమలాకర్ రెడ్డి లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మైత్రి అధ్యక్షుడు ఎల్ యన్ ఎం.రామణారావు పిఆర్ టియు మార్క్యూక్ మండల అధ్యక్షుడు ఆర్. శ్రీనివాస్ రావు లయన్స్ క్లబ్ కార్యదర్శి పి. రామచంద్ర రెడ్డి ఈ.నర్సింహారెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు గ్లూకోండి ప్యాకెట్లు డాబర్ రెడ్ టూత్‌పేస్ట్ బాక్సులను శివార్ వెంకటాపూర్ పాఠశాల విద్యార్థులతో పాటు మండలంలోని వివిధ పాఠశాలలకు పంపిణీ చేశారు. విద్యార్థుల ఆరోగ్యం,శుభ్రత పట్ల అవగాహన పెంచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మహాత్మా జ్యోతిరావు పూలే సేవలను స్మరించుకుంటూ విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూచిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు కొత్త నరేందర్ రెడ్డి పిఆర్టియు మార్క్యుక్ మండల ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్, సృజన,మధు,పద్మజ, మహేశ్వరి,శిరీష ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి:ఎంఈఓ





**విజేత,రాయికోడ్ :** ప్రతిఒక్క విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలనే ఉద్యేశంతో సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మహమ్మదాపూర్ గ్రామంలో మండల విద్యాధికారి జి.నర్సింలు ఆధ్వర్యంలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అశ్విని సంగమేశ్వర్ పాటిల్ సహకారంతో ఉపాధిహామీ పనులు జరుగుతున్న చోటుకు వెళ్లి అక్కడ పని చేస్తున్న కూలీలకు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే ఉన్నత చదువులు చదివి విద్యావంతులైన ఉపాధ్యాయులచే మానసిక,శారీరక వికాసంతో కూడిన గుణాత్మక విద్యాబోధన అందించడం ప్రతి విద్యార్థి సందేహాలను నివృత్తి చేస్తూ ప్రతి విద్యార్థికి ఏ రంగంలో ఆసక్తి ఉందొ తెలుసుకుని ప్రోత్సాహం అందించడం జరుగుతుందని అలాగే ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పుస్తకాలు,యూనిఫాం, మధ్యాహ్న భోజనం కిట్టు వంటి సదుపాయాలను పొందొచ్చని వివరించారు మరియు చదువు మధ్యలో మానేసిన విద్యార్థులను కూడా తిరిగి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కె.నగేష్,రాయికోడ్,నల్లంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,మదన్ గోపాల్, ఉపాధ్యాయుడు సతీషకుమార్,గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్,ఉపసర్పంచ్ శ్రీనివాస్,ఫిల్డ్ అసిస్టెంట్ అంజి,సీఆర్పీ రాజు,ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వేంకటేశ్వరాలయ వార్షికోత్సవం..





**విజేత మామడ:** మండల కేంద్రంలోని గోదాసమేత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రోజున ఆలయ తొమ్మిదవ వార్షికోత్సవం,వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారి కళ్యాణం అంగరంగవైభవంగా నిర్వహించారు. సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసిన ఉత్సవ విగ్రహాలను మంగళ వాయిద్యాలతో గ్రామవీధుల్లో ఊరేగించారు. కళ్యాణం అనంతరం మహాన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.

# ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

### హెచ్ఏం కరివేద మధుసూదన్ రెడ్డి



**విజేత,తరిగొప్పుల :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోలిపురం గ్రామంలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పీఎం శ్రీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి , ఉపాధ్యాయ సిబ్బంది గ్రామం అంతటా ఇంటింటికీ తిరుగుతూ, ప్రజా సంక్షేమం పట్ల ప్రత్యేక నిబద్ధతతో, పిల్లల సర్వతోముఖాభివృద్ధిని అన్ని రంగాలలోనూ సాధించేందుకు ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తోందని వారు వివరించారు. తద్వారా, ప్రభుత్వ పాఠశాలలు ప్రగతికి సోపానాలుగా నిలుస్తాయని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దండెం శ్రీనివాస్, ఎంపియుపీస్ ప్రధానోపాధ్యాయులు ఎన్. రాములు ఉపాధ్యాయులు నరేందర్, అమర్‌నాథ్, అంగన్‌వాడీ టీచర్లు మంజుల, రేణ, గ్రామస్తులు రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్, గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్ ఆధ్వర్యంలో పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్త్రీజాతి కోసం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే కు చదువు నేర్పి మహిళ అభ్యున్నత కోసం కృషిచేసిన మహానుభావులు మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ భవనం వద్ద వారి చిత్రపటానికి పూలమాలవేసి వారు సేవలను, వారి త్యాగాలను స్మరించుకుంటూ జయంతి వేడుక లు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెటింగ్ డైరెక్టర్ కటుకూరి శ్రీనివాస్,బిసి సంఘాల జిల్లా అధ్యక్షులు బత్తిని శంకర్ గౌడ్, గణపురం గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కోడెపాక అనిల్, పసునూటి సౌమ్య శంకర్, పాసికంటి రామకృష్ణ ,మండల నాయకులు దూడపాక శ్రీనివాస్,ఎండి సైదులు,గాజర్ల చింటూ, దూడపాక పున్నం,ఎన్నెల శ్రీకాంత్, ఎన్నిల శంకర్, నేరెళ్ల శంకర్, చిలువేరు శంకర్ ,మూల రఘు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బహుజన నాయకులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు



**విజేత,కరీంనగర్ టౌన్:** మహాత్మ జ్యోతిరావు పూలె జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాతవాహన యూనివర్సిటీ ఎదురుగా గల వారి విగ్రహానికి మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఘనంగా జ్యోతీరావు పూలే జయంతి



**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** సమాజంలోని అసమానతలు రూపుమాపేందుకు మహాత్మ జ్యోతిరావు పూలే ఎంతగానో కృషి చేశారని స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మాహాత్మ జ్యోతిరావు పూలే 200 జయంతి కార్యక్రమం స్థానిక శాసనసభ్యులు కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వత్తనపల్లి కాశీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బొలిశెట్టి శ్రీనివాస్ హాజరై పూలే చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యుడు కూడా రాజ్యాధికారం కావాల ని, ఎక్కడ అసమానతలు ఉండకూడదని పోరాడిన నాయకుల్లో జ్యోతిరావు పూలే ఒకరిని అన్నారు. ఆయన చనిపోయిన 200వ జయంతి జరుపుకుంటున్నామంటే ఒక వ్యక్తి మంచితనం ఎప్పటికీ అలాగే ఉంటుందన్నారు. ఆయన జయంతి, వర్ధంతి రోజున ఆయన ఫోటోలు కి పూలమాల వేయటమే కాకుండా ఆయన ఆశలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో చాపల రమేష్, గంట సుబ్రహ్మణ్యం, అత్తిలి బాబి, బీసీ సంఘాల నాయకు లు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం పద్మ దేవేందర్ రెడ్డి



**విజేత. రామయంపేట :** మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి సహోదరుడు శేరి. చిన్నంరెడ్డి శ్రీవేణి దంపతుల పుత్రిక శ్రీనిభ వివాహం ప్రశాంత రెడ్డితో శనివారం హైదరాబాదులోని మియాపూర్ క్రాస్ రోడ్ లో నరెన్ నక్షత్ర కన్వెన్షన్ ( నరేన్ గార్డెన్స్) అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకల్లో మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మాదేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.వీరి పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు జగన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు యామి రెడ్డి, మహిపాల్ రెడ్డి, లింగా రెడ్డి,నాయకులు కొత్త. వెంకటేశం,కిష్ట గౌడ్, శ్రీను నాయక్ తదితరులు ఉన్నారు.

## వధువు వివాహానికి పుస్తె మట్టెలు అందజేత



**విజేత.రామాయంపేట :** మెదక్ జిల్లా రామాయంపేట మండలం వెంకటాపూర్ (ఆర్) గ్రామంలో శనివారం నిర్వహించిన వివాహ వేడుక ఎంతో ఘనంగా, సాంప్రదాయబద్ధంగా జరిగింది. గ్రామానికి చెందిన పచ్చుంటి రామవ్వ సిద్ధరాములు వారి కుమార్తె భాను రేఖ వివాహం బంధుమిత్రులు, గ్రామస్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. వివాహ మండపాన్ని పూలతో అలంకరించి, వేద మంత్రోచ్చారణల మధ్య పూజారుల చేత శాస్త్రోక్తంగా వివాహ కార్యక్రమాలు నిర్వహించగా, గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు వెంకు గారి రాజిరెడ్డి వధువుకు పుస్తె మట్టెలు అందజేసి, కొత్త దంపతులకు ఆశీస్సులు అందించారు. వారి ఈ సహాయం పట్ల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సునీల్, స్వామి, కుమార్ ఎల్లం, గ్రామస్తులు నరేష్ రాజు, సిద్ధరాములు, మల్లేశం ముదిరాజ్ కుల పెద్దలు పాల్గొన్నారు.

## దళిత వర్గాల ఫెడరేషన్ (డివిఎఫ్) ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు



**విజేత భీమవరం :** దళిత వర్గాల ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 200 జయంతిని స్థానిక దీప్తి కోచింగ్ సెంటర్ ఆవరణములో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా న్యాయవాది కాపా విజయబాబు విచ్చేసి మాట్లాడారు గౌరవ అతిథిగా దళిత వర్గాల ఫెడరేషన్ డివిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెట్టే రాజు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లాలో 1827 ఏప్రిల్ 11న జన్మించారని కుల వివక్ష మహిళా విద్య బాల్యవివాహాలు నిషేధం వెనుకబడిన వర్గాల వారి హక్కుల కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. సమసమాజ స్థాపన కోసం 1873లో సత్యశోధక సమాజ్ ను స్థాపించారన్నారు.. గులాంగిరి షేత్కార్యచా అసుద్ అను గ్రంధాలను ఆయన వ్రాసారని 1888లో ప్రజలు ఆయనకు మహాత్మా అనే బిరుదు ఇచ్చారని తెలిపారు. జ్యోతిరావు పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురువుగా ఖ్యాతిని పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముసుకుడి రాము జిల్లా ఇన్చార్జ్ మెరిపే రాజేష్ న్యాయవాదులు ఎన్.సుధీర్ ఎస్.అంబేద్కర్,మంద సుధాకర్ భీమవరం మండల అధ్యక్షులు నార్కమిల్లి రమేష్ మహిళా నాయకులు కనపాల మేరీ కేసం వాణి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక చైతన్యానికి స్ఫూర్తి ప్రధాత జ్యోతిరావ్ పూలే

**సత్తుపల్లిలో ఘనంగా 199 వ జయంతి వేడుక కార్యక్రమం**

**పాల్గొన్న ప్రజా సంఘ, రాజకీయ నేతలు**

**ఐక్యతే సామాజిక శక్తి వక్తల పిలుపు**



**విజేత,సత్తుపల్లి :** మహాత్మా జ్యోతిరావ్ పూలే 199 వ జయంతి సందర్బంగా సత్తుపల్లి పట్టణంలో సామాజిక చైతన్య కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. సీనియర్ న్యాయవాది తేళ్లూరి ఆడమ్స్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఇడుపులపాటి వేంకటేశ్వరరావు సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ ప్రముఖులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. మహనీయుడు జ్యోతిరావ్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు సాదు జానకిరామ్, సీపీఎం నాయకులు విశ్వేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకులు ముత్తారావు మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి ఐక్యతే ప్రధాన శక్తి అని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి కృషి చేసినప్పుడే నిజమైన సామాజిక పురోగతి సాధ్యమవుతుందని చెప్పారు. ప్రస్తుత కాలంలో యువత సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని, సేవా భావాన్ని పెంపొందించుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. ప్రజల్లో సామాజిక స్పృహ పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్ బొల్లిపోగు సురేష్‌తో పాటు స్థానిక నాయకులు, వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది.

# మేరా యువభారత్ ఆధ్వర్యంలో క్రీడా సామగ్రి పంపిణీ



**విజేత నారాయణపేట జిల్లా / ఊట్కూర్ :** ఊట్కూర్ మండల కేంద్రంలో మేరా యువభారత్ ఆధ్వర్యంలో యువ మండల్ వికాస్ అభియాన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామంలోని యువజన సంఘంల సభ్యులకు క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మేరా యువభారత్ జిల్లా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామాల్లో ఉన్న యువజన సంఘాలను మేరా యువభారత్‌తో అనుసంధానం చేయడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ అనుసంధానం ద్వారా యువజన సంఘాలకు అనేక అవకాశాలు, ప్రోత్సాహం లభిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా యువజన సంఘం సభ్యులకు వాలీబాల్, ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్, ఫ్రిస్బీ, స్కిప్పింగ్ వంటి క్రీడా సామగ్రిని శ్రీకృష్ణ ఫ్రెండ్స్ అసోసియేషన్ మరియు నాయమ్ ఫ్రెండ్స్ అసోషియేషన్ లకు క్రీడా సామగ్రిని అందజేశారు. మాజీ సర్పంచ్ మాజీ జడ్ పి టి సి చింతన్ పల్లి సూర్యప్రకాష్ రెడ్డి శ్రీకృష్ణ ఫ్రెండ్స్ సభ్యులు దంతన్ పల్లి ఉత్తేజ్ మాట్లాడుతూ, మేరా యువభారత్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం చాలా గర్వకారణం అని, గ్రామ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించి వారిలోని ప్రతిభను వెలికి తీయడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. పలు యువజన సంఘాలకు క్రీడా సామగ్రి పంపిణీ చేయడం చాలా అభినందనీయమని ఇలాంటి కార్యక్రమాలు చేయడంతో యువజన సంఘాలను బలోపేతం చేసి, వారిని సామాజిక సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహిస్తాయని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుర్వ గోవిందప్ప నారాయణ గౌడ్ యువజన సంఘాల సభ్యులు యువకులు, పెద్దలు పాల్గొన్నారు...

# రైతుల నుండి బలవంతపు భూసేకరణ ఆపాలి

**ఏఐకేఎస్ జెండా ఆవిష్కరణ**

**రైతు సంఘం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజ్**





**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** ఆల్ ఇండియా కిసాన్ సభ ఏర్పడి 90 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శనివారం సంగారెడ్డి లోని సుందరయ్య భవన్లో తెలంగాణ రైతు సంఘం జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు జయరాజు,జిల్లా అధ్యక్షులు రాజయ్య మాట్లాడుతూ 1936లో ఆల్ ఇండియా కిసాన్ సభ ఏర్పడి నాటి నుండి నేటి వరకు రైతుల కోసం అనేక పోరాటాలు నిర్వహించి చట్టాలను సాధించుకోవడం జరిగిందని. భూ సంస్కరణ చట్టం వల్ల అనేక మంది పేద రైతులకు ప్రభుత్వ భూములు ఇవ్వడంతో వారు జీవనోపాధి పొందినారు. రైతుల హక్కుల కోసం నిరంతరం వారి పక్షాన పోరాడుతున్న సంఘం రైతు సంఘం అని వారు అన్నారు. పోరాడి సాధించుకున్న భూములను ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో. రైతులకు తగినంత నష్టపరిహారం చెల్లించకుండా, రైతులకు భయభ్రాంతులకు గురిచేస్తూ అధికారులు భూములు తీసుకోవడం తగదని, వారు హెచ్చరించారు, ఇప్పటికైనా ప్రభుత్వం స్వీకరిస్తున్న భూములకు ఇప్పుడున్న మార్కెట్ విలువ ప్రకారం మూడింతలు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు, పట్టా పాస్ బుక్కు లేని పేద రైతులందరికీ వెంటనే పాస్బుక్కులు మంజూరు చేయాలని. సబ్సిడీ విత్తనాలు ఎరువులు. యంత్రాలు ఇవ్వాలని. స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలని. ఎన్నికలలో రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ గౌడ్, సిఐటీయూ నాయకులు మాణిక్, ఉపాధ్యక్షులు మల్లారెడ్డి,నాయకులు విష్ణు,యాదయ్య,హనుమంతు, లక్ష్మణ్. విష్ణువర్ధన్. తదితరులు పాల్గొన్నారు.

# గుట్లపాడు గ్రామంలో ఆత్మగౌరవ స్ఫూర్తి ప్రదాత జ్యోతిరావు పూలే 200 వ జయంతి వేడుకలు.....



**విజేత భీమవరం:** భీమవరం మండలం రూరల్ గుట్లపాడు గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే 200 జయంతి వేడుకలను భీమవరం మండల టిడిపి అధ్యక్షులు కొయ్యలగడ్డ లక్ష్మీ గణపతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. భీమవరం మండల టిడిపి అధ్యక్షులు కొయ్యలగడ్డ లక్ష్మీ గణపతి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే పీడిత జన బాంధవుడని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని అన్నారు.అంట రానితనం కుల వివక్షత నిర్మూలన కోసం పూలే అలు పెరగని పోరాటం చేశారని, స్త్రీ విద్య కోసం మొట్ట మొదట పోరాడిన గొప్ప సంస్కర్త అని కొనియాడారు.సమ సమాజా నిర్మా ణంలో పూలే కీలక పాత్ర పోషించారని మాట్లాడినారు.ముఖ్య అతిథిగా భీమవరం మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కోళ్ల సీతారామ్ పాల్గొని మాట్లాడుతూ,జ్యోతిరావు పూలే బడుగు బలహీన ఆశాజ్యోతి విద్య దాత సంస్కర్త మరియు మనోవికా సిత దూరాలు- అంతరాలు అడ్డు గోడలై అసమనతల సమాజంలో విరాళాలు సేకరించి విద్యాలయలు నిర్మించిన మొట్టమొదటి సంఘ సంస్కర్త అని, బాబా సాహెబ్ అంబే ద్కర్ కి స్ఫూర్తి తొలితరం సాంఘిక సమానతల లక్ష గొంతుకుల సంకల్ప మని కొనియాడారు.టిడిపి నాయ కులు జవ్వాది గణేష్ మాట్లాడుతూ సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే బహుజనులకు స్ఫూర్తి ఆత్మ గౌర పోరాటంలో ఆదర్శప్రాయుడని అణిచివేత వివక్షతకు వ్యతిరేకంగా గొంతించిన మహనీయుడని మాట్లాడి న్నారు టిడిపి జిల్లా కార్యదర్శి రేవు వెంకన్న మాట్లాడుతూ జ్యోతిరావు పూలే 200 వ జయంతి వేడుకలను గ్రామాల్లో జరుపుకోవడం ఎంతో సంతోషమని జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల కోసం విద్యాదానం చేసిన గొప్ప సంస్కర్త అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గుట్లపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు తిరుమణి వేణు, టిడిపి సీనియర్ నాయకులు క్లస్టర్ కౌరు పృథ్వీశంకర్, టిడిపి నాయకులు జావ్వాది గణేష్, బొమ్మిడి గోపాలకృష్ణ,చల్లంకూరి చిట్టి య్య,బందెల సామ్యూల్, బస్వాన్ని బెనర్జీ,,బస్వాన్ని పోతురాజు, కోప నాతి నాగరాజు, కొప్పర్తి రాంబాబు, కొప్పర్తి రామారావు. మరియు టిడిపి కార్యకర్తలు కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పూలే, అంబేడ్కర్ లను ఆదర్శంగా తీసుకోవాలి....


**ఈనెల 12న జరిగే పూలే, అంబేడ్కర్ జయంతోత్సవాలకు రూ 10 వేలు సహకారం అందించిన కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ త్రిమూర్తులు....**



**విజేత భీమవరం :** జ్యోతిరావు పూలే, డా బిఆర్ అంబేడ్కర్ జీవితాలు సామాజిక సమానత్వమని, విద్య, న్యాయం కోసం నిరంతరం పోరాడిన స్ఫూర్తిధారలని రాష్ట్ర కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు అన్నారు. బిసి చైతన్య వేదిక, ఏపీ ఎస్సీ వేల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 12న భీమవరం అంబేడ్కర్ భవనంలో మహాత్మా జ్యోతిరావు పూలే, డా బిఆర్ అంబేడ్కర్ జయంతోత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. శనివారం జయంతోత్సవాలకు రూ 10 వేల సహకారాన్ని బీసీ చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస్ కు కార్పొరేషన్ చైర్మన్ త్రిమూర్తులు అందించారు. కుల, లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతూ, అణగారిన వర్గాల హక్కుల కోసం వారు చేసిన కృషిని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఇది మరింత సమసమాజ స్థాపనకు దారితీస్తుందన్నారు. బిసి చైతన్య వేదిక, ఏపీ ఎస్సీ వేల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న జయంతోత్సవాలను జయప్రదం చేయాలని, అందరూ పాల్గొనాలన్నారు.ఈ కార్యక్రమంలో వీరవల్లి శ్రీనివాసరావు, యలమంచిలి శ్రీనివాసరావు, గొలగాని రమేష్, కాపా అమర్ బాబు, విన్నకోట వినాయక్ బాబు, మల్లువలస రాము, గొలగాని దుర్గారావు, భీమవరపు బాబురావు, రాజబాబు,పి.అమూల్ రావు,గొల గాని రాంబాబు,కాపా దుర్గారావు, ముదరకోల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి కళ్యాణ బ్రహ్మోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు....

**సంప్రదాయ బద్ధంగా స్వామివార్లను పెండ్లి కుమారునిగా అమ్మవార్లను పెండ్లి కుమార్తెగా అలంకరణ....**



**విజేత,భీమవరం :** భీమవరం హౌసింగ్ బోర్డ్ కాలనీ శ్రీపద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారు 15వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్స వాలను శనివారం ఉదయం 10.30 నిమిషాలకు సంప్రదాయ బద్ధంగా ప్రారంభించారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) స్వామివారిని దర్శించుకుని వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. 8 రోజులపాటు కల్యాణోత్సవం, గరుడోత్సవం, వైభవోత్సవం, రథోత్సవం, ఉంజల సేవ వంటి ఇత్యాది కార్యక్రమాలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించడం భగవత్ సేవనేనని, 15 ఏళ్లుగా ఎంతో గొప్పగా స్వామివారి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ముందుగా మందిర అధ్యక్షులు కంతేటి వెంకటరాజు పర్యవేక్షణలో కడలి వెంకటేశ్వరరావు, హైమావతి దంపతులచే ఆలయ అర్చకులు శ్రీనివాస చార్యులు స్వామివార్లను పెండ్లి కుమారునిగా, అమ్మవార్లను పెండ్లి కుమార్తె చేశారు. సాయంత్రం అంకురార్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యక్షులు వెంకటరాజు మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ వరకు కళ్యాణ బ్రహ్మోత్సవాలు జరుగుతాయని, 12న స్వామి వారి కల్యాణోత్సవం, 13న గరుడోత్సవం, 14 వైభవోత్సవం, 15న రథోత్సవం, 16న ఉంజల సేవ, 18న అన్న సమారాధన జరుగుతాయని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని అమ్మవార్లను దర్శించుకున్నారు. కార్యక్రమంలో మందిర కార్యదర్శి కుక్కల బాల,సరిపడకల రామారావు,జానపాటి మధు, పెన్నడ శ్రీను,గోన్నాబత్తుల మల్లేశ్వరరావు, కడలి ఫణి భక్తులు పాల్గొన్నారు

# శ్రీవారి కళ్యాణ బ్రహ్మోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు....

### సంప్రదాయ బద్ధంగా స్వామివార్లను పెండ్లి కుమారునిగా అమ్మవార్లను పెండ్లి కుమార్తెగా అలంకరణ....





**విజేత,భీమవరం :** భీమవరం హౌసింగ్ బోర్డ్ కాలనీ శ్రీపద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారు 15వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్స వాలను శనివారం ఉదయం 10.30 నిమిషాలకు సంప్రదాయ బద్ధంగా ప్రారంభించారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) స్వామివారిని దర్శించుకుని వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. 8 రోజులపాటు కల్యాణోత్సవం, గరుడోత్సవం, వైభవోత్సవం, రథోత్సవం, ఉంజల సేవ వంటి ఇత్యాది కార్యక్రమాలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించడం భగవత్ సేవనేనని, 15 ఏళ్లుగా ఎంతో గొప్పగా స్వామివారి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ముందుగా మందిర అధ్యక్షులు కంతేటి వెంకటరాజు పర్యవేక్షణలో కడలి వెంకటేశ్వరరావు, హైమావతి దంపతులచే ఆలయ అర్చకులు శ్రీనివాస చార్యులు స్వామివార్లను పెండ్లి కుమారునిగా, అమ్మవార్లను పెండ్లి కుమార్తె చేశారు. సాయంత్రం అంకురార్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యక్షులు వెంకటరాజు మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ వరకు కళ్యాణ బ్రహ్మోత్సవాలు జరుగుతాయని, 12న స్వామి వారి కల్యాణోత్సవం, 13న గరుడోత్సవం, 14 వైభవోత్సవం, 15న రథోత్సవం, 16న ఉంజల సేవ, 18న అన్న సమారాధన జరుగుతాయని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని అమ్మవార్లను దర్శించుకున్నారు. కార్యక్రమంలో మందిర కార్యదర్శి కుక్కల బాల,సరిపడకల రామారావు,జానపాటి మధు, పెన్నడ శ్రీను,గోన్నాబత్తుల మల్లేశ్వరరావు, కడలి ఫణి భక్తులు పాల్గొన్నారు

# పర్యావరణహిత వినాయక చవితి జరుపుదాం



### ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల నిరోధానికి ముందస్తు సమావేశం ఏర్పాటు...

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...



**విజేత,భీమవరం :** రానున్న వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలు పర్యావరణానికి హాని కలిగించని, ప్రకృతి సిద్ధమైన పదార్థాలతో తయారుచేసిన మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు.భీమవరం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో శుక్రవారం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన "వినాయక చవితి ఉత్సవాలు పర్యావరణహితంగా ఎలా నిర్వహించాలి" అనే అంశంపై అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగను దేశవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల నియంత్రణకు ముందస్తు సమాచారాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం పండగ సమయంలో సమావేశం ఏర్పాటు చేయడం ఎటువంటి ప్రయోజనం ఉండటం లేదని, సుమారు 6 నెలల ముందు నుండే విగ్రహాలు తయారు చేస్తూ ఉంటారని అన్నారు. ప్లాస్టిక్ ప్యారిస్ విగ్రహాల తయారీపై ఆ సమయంలో ఆంక్షలు విధించడం వలన సంబంధిత పేద కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని వారు విగ్రహాలు తయారీ మొదలు పెట్టక ముందే వారితో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి విషయాన్ని తెలియజేస్తే ప్రయోజనం ఉంటుందని ముందస్తుగా సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఇంటిలోనూ, గ్రామాల్లోని మండపాలలో వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజించే ఆనవాయితీ ఉందన్నారు. అయితే ఈ సందర్భంగా వినియోగించే విగ్రహాలు పర్యావరణానికి అనుకూలంగా ఉండాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పిఓపీ) మరియు కృత్రిమ రసాయనాలతో తయారుచేసిన విగ్రహాల వల్ల వాయు మరియు జల కాలుష్యం పెరిగి పర్యావరణానికి హాని కలుగుతుందని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే వినియోగించాలని సూచించారు. విగ్రహాల తయారీదారులు ప్రధానంగా మట్టి ఆధారిత విగ్రహాలను తయారు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వంటి హానికర పదార్థాలను ఉపయోగించరాదని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా విగ్రహాల తయారీ మరియు వినియోగంపై కట్టుదిట్టమైన నియంత్రణ అవసరమని పేర్కొన్నారు. రానున్న వినాయక చవితి సందర్భంగా మండల, డివిజనల్ స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆర్డీవోలకు ఆదేశించారు. ఇళ్లలో ఒక అడుగు ఎత్తు వరకు, మండపాలలో నాలుగు అడుగులకు మించకుండా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు పర్యావరణహిత వినాయక విగ్రహాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. వినాయక విగ్రహాల నిమజ్జనం వల్ల జల వనరులు కలుషితం కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సేవా సంస్థలు, వినాయక విగ్రహాల తయారీదారులతో జిల్లా కలెక్టర్ సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం "పర్యావరణహిత వినాయక చవితి జరుపుదాం" ప్రచార పత్రికను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా ఆవిష్కరించారు.ఈ సమావేశంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు సిహెచ్ మూర్తి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ హరి సూర్య ప్రకాష్, డీఈఓ ఈ.నారాయణ, రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, వినాయక విగ్రహాల తయారీదారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు ఆన్‌లైన్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

# పెర్సీ స్వరూప సంస్మరణ సభ కార్యక్రమానికి హాజరైన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్



**విజేత,చిలకలూరిపేట :** ఏఎంజి ఇండియా ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ జాన్ డేవిడ్ కుమార్తె, వేద స్కూల్ డైరెక్టర్ పెర్సీ స్వరూపా శ్రీగిరి (డాలీ పాప) గత నెల 4న స్వర్గస్తులైనారు. శనివారం వారి సంస్మరణ సభ ఏఎం జి నందు జరుగుచుండగా ఆ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై డాలి పాప చిత్రపటానికి నివాళులర్పించినారు.ఈ సందర్భంగా డాలీపాప చేసినటువంటి సేవలను గుర్తు చేసుకుంటూ, ఆమెకు నివాళులర్పించడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఆమె మరణం చాలా విచారకరం అని, ఎంతో భవిష్యత్తు ఉన్న ఆమె అకాల మరణం వారి కుటుంబానికే కాదు ఈ చిలకలూరిపేట సమాజానికి కూడా చాలా పెద్ద లోటు అని అన్నారు.లినేను శాసనసభ్యుని గా ఉన్నప్పుడు ఆమెను చాలా దగ్గరగా చూడటం జరిగింది. ఆమెలో సేవాగుణంతో పాటు,చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా అందరినీ గౌరవించే గొప్ప సంస్కారం ఆమెలో ఉందని అన్నారు. బాగా పేదలు నివసించే స్లమ్ ఏరియాల్లో విద్యాసంస్థలు నెలకొల్పి వారు ఎవరూ కలలో కూడా ఊహించలేని విధంగా ఇంగ్లీష్ విద్యను వారికి అందించి ఈరోజు వారంతా ఉన్నత స్థానాల్లో ఉండటానికి డాలి పాప ముఖ్య కారకులు అని అన్నారు. ఇప్పుడున్న వైఎస్ఆర్ కాలనీలో నివసిస్తున్న సుమారు 400 ఇళ్ల వారు గతంలో రోడ్డు పక్కన నివసిస్తూ ఉండేవారు. వారందరూ ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని భయం భయంగా జీవిస్తూ ఉండేవారు. వారందరికీ ప్రభుత్వం ద్వారా స్థలం మంజూరు చేయించినా, గృహ నిర్మాణం కొరకు ప్రభుత్వం ఇచ్చే డబ్బులు సరిపోక గృహ నిర్మాణానికి ఇబ్బంది పడుతున్న విషయం వారి దృష్టికి తీసుకు వెళ్ళగానేప్రతి ఇంటికి కూడా ఆర్థిక సహాయం చేసి ఆ కాలనీ మొత్తం ఒకేసారి నిర్మాణం అయ్యేలా ఆమె చేసిన సహాయం వారు ఎవరూ మర్చిపోలేరు అని అన్నారు.ఆ ప్రాంతంలో కమ్యూనిటీ హాల్ నిర్మించి ఆ ప్రాంతంలో నివసిస్తున్న విద్యార్థులు చదువుకునేటువంటి అవకాశాన్ని కల్పించారు. డాలి పాప మన మధ్య లేకపోవడం చాలా విచారకరం. తల్లిదండ్రులు ఇద్దరినీ కొద్ది సమయం లోనే కోల్పోవడం చాలా బాధాకరం. అటువంటి పరిస్థితి వారి అబ్బాయి డేవిడ్ స్నేహాల్ కి రావటం తట్టుకోలేని విషయం. అతనికి మనోధైర్యాన్ని కలుగజేసి మేమంతా మీకు అండగా ఉన్నాం అనే నమ్మకాన్ని కలిగించాల్సిన అవసరం ఉంది.ఈ కార్యక్రమంలో వారివెంట గ్రంధి ఆంజనేయులు , ప్రతిపాటి విజయ్ తదితరులున్నారు.

# ప్రాణం పోసిన 'ప్రత్తిపాటి' ఉదారత

### కిడ్నీ బాధితుడికి పునర్జన్మ

### మానవత్వమే మకుటంగా ఎమ్మెల్యే ఆదర్శం

**విజేత,చిలకలూరిపేట :** రాజకీయ నాయకులు వస్తుంటారు.. పోతుంటారు. కానీ, ఆపదలో ఉన్నవారి కన్నీళ్లు తుడిచేవారే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు. చిలకలూరిపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. వైద్యం అందక, డబ్బు లేక ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకూడదనే సంకల్పంతో ఆయన చేసిన సాయం, ఒక నిరుపేద యువకుడికి పునర్జన్మను ప్రసాదించింది.

**మృత్యువుతో పోరాడుతున్న 'సాయి' దీనగాథ**

చిలకలూరిపేట పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన గుంటూరు రమాదేవి ఏకైక కుమారుడు గుంటూరు సాయి (22) చిన్న వయసులోనే రెండు కిడ్నీలు ఫెయిల్ కావడంతో డయాలసిస్‌పై ఉంటూ మృత్యువుతో పోరాడుతున్నాడు. ఈ దీన స్థితిపై పత్రికల్లో వచ్చిన కథనం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి వెళ్లింది. వార్త చూసిన వెంటనే స్పందించిన ఆయన, రిపోర్టర్ మస్తాన్ వలికి ఫోన్ చేసి బాధితులను వెంటనే తన వద్దకు పంపాలని సూచించారు.

**రూ. 9 లక్షల ఎల్‌ఓసీతో కొండంత అండ**

బాధితుల పరిస్థితిని చూసి చలించిన ఎమ్మెల్యే, పార్టీలకు అతీతంగా స్పందించారు. గత నెల మార్చి 4వ తేదీన ఏకంగా 9 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్‌ఓసీ మంజూరు చేయించారు. అంతటితో ఆగకుండా, గుంటూరులోని విశిష్ట హాస్పిటల్ యాజమాన్యంతో స్వయంగా మాట్లాడి, శస్త్రచికిత్సకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, బాధితుల వద్ద నుంచి పైసా ఆశించవద్దని ఆదేశించారు.

**తల్లి ప్రేమ ఎమ్మెల్యే భరోసా.. విజయవంతమైన ఆపరేషన్**

తల్లి ప్రేమకు మించింది లేదని నిరూపిస్తూ.. రమాదేవి తన కుమారుడికి ఒక కిడ్నీ ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. ఎమ్మెల్యే అందించిన ఆర్థిక సహాయం, వైద్యుల కృషితో నిన్న శుక్రవారం కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది. ప్రస్తుతం తల్లి, కుమారుడు ఇద్దరూ క్షేమంగా ఉన్నారు.

జీవితాంతం రుణపడి ఉంటాం: బాధితురాలి ఆవేదనలి

**గుంటూరు రమాదేవి, బాధితుడి తల్లి**

"నా కొడుకును ఎలా బ్రతికించుకోవాలో తెలియక కన్నీరు మున్నీరయ్యాను. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు దేవుడిలా వచ్చి మా కుటుంబాన్ని ఆదుకున్నారు. మా ప్రాణాలను నిలబెట్టిన ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటాం."

**సేవలో అగ్రగామిగా 'ప్రత్తిపాటి'**

రాష్ట్రంలోనే సీఎం రిలీఫ్ ఫండ్లను అత్యధికంగా ఇప్పించిన నేతగా గుర్తింపు పొందిన ప్రత్తిపాటి పుల్లారావు, మరో ప్రాణాన్ని నిలబెట్టి నియోజకవర్గ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు.




ఆయన చూపిన ఈ చొరవ నిరుపేదలకు కొండంత ధైర్యాన్ని ఇస్తోంది.

# ఘనంగా మహాత్మజ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**విజేత, శ్రీశైలంప్రాజెక్ట్ :** శ్రీశైలం మండల సున్నిపెంట ఎంఆర్పీఎస్ కార్యాలయంలో శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మండల అధ్యక్షులు ఎలకపాటి. రాజు,గ్రామ కమిటీ అధ్యక్షులు నాగేళ్ల ఆనంద్ బాబు,జిల్లా నాయకులు భూదాల డానియల్,ఎంఎస్పీ అధ్యక్షులు జెడ్డా పాపయ్య వారి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి సీనియర్ నాయకులు జింకా గుండయ్య యాదవ్,జంకె రామసుబ్బారెడ్డి హాజరై జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల కోసం చేసిన పోరాటాలు చిరస్మరణీయమన్నారు. సామాజిక సమానత్వం కోసం ఆయన పడ్డ శ్రమను నేతలు కొనియాడారు.అన్ని వర్గాల హక్కుల కోసం ఎంతగానో శ్రమించారని,అంటరానితనం, బాల్య వివాహాలు తదితర సమస్యలపై పోరాటం చేశారన్నారు.పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మెసిపి అధికార ప్రతినిధి రమేష్,దేవయ్యా,నాని దివ్య తేజ,రవి,భాస్కర్,సాల్మాన్,షాలేం,వెస్లీ, రవి,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఏటుగడ్డ ఆంజనేయస్వామి ల వారికి ప్రత్యేక పూజలు



**విజేత,రామసముద్రం :** రామసముద్రం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా ఏటుగడ్డ లో కొలువైన అతిపురాతన శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం ఆలయ పూజారి హరిప్రసాద్ ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయ శుద్ధి చేసి స్వామివారికి జలభిషేకం పన్నీరు, గంధం, పాలు, పెరుగు లతో పంచామృతాభిషేకాలు, తమలపాకులహారం, పలురకాల పుష్పాలతో స్వామి వారిని అలంకరణ చేసి స్వామివారికి మంగళ హారతులు పట్టి భక్తులకు స్వామి వారిని దర్శనంకల్పించి, స్వామిని దర్శించుకున్న భక్తులకు ఆలయ అర్చకులు హరిప్రసాద్ స్వామి తీర్థ ప్రసాధాలు అందజేశారు.

# కందికట్కూరు ఉప మండల హిందూ సమ్మేళన వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**విజేత ఇల్లంతకుం :** మండలంలోని కందికట్కూరు గ్రామం లోని బస్టాండ్ ఆవరణలో కందికట్కూర్ ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన గోడపత్రిక , కరపత్రం ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అసంఘటితంగా ఉన్న హిందూ సమాజాన్ని ఏకత్రాటిపై సంఘటిత పరచాలని ఉద్దేశంతోనే హిందూ సమ్మేళన బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ నెల 19 తేదీన ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు శేషాద్రి గార్డెన్ దగ్గర గల బ్రిక్స్ ఫ్యాక్టరీ ప్రక్కన స్థలం లో సమ్మేళనం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమ్మేళనానికి హిందూ బంధువులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఓగులాపూర్ గ్రామ సర్పంచ్ వికృతి స్నేహ లక్ష్మారెడ్డి,గూడేపల్లి గ్రామ సర్పంచ్ గూడెల్లి స్వప్న భాస్కర్, కిష్టారావు పల్లె గ్రామ సర్పంచ్ జక్కుల మల్లవ్వ తిరుపతి,ఖండ జాగరణ సమితి సభ్యులు ఎలిగేటి వంశీ, బత్తిని ఆంజనేయులు,చల్ల సాగర్ రెడ్డి, హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు తుమ్మనపల్లి వెంకటేశ్వర్లు రావు ,భూమల్ల అనిల్ కుమార్, గాదె చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లు ఆన్లైన్ నుండి డౌన్లోడ్ చేసుకోండి


### మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్



**విజేత : చిగురుమామిడి :** తెలంగాణ మోడల్ పాఠశాలల్లో 6వ తరగతి నుండి 10వ తరగతి 2026-27 సంవత్సరానికిగాను ప్రవేశ పరీక్ష 19 ఏప్రిల్ 2026 ఆదివారం రోజు నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ తెలిపారు.6వ తరగతి ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 12.00 వరకు,7వ తరగతి నుండి 10వ తరగతి వరకు మధ్యాహ్నం 2.00 నుండి సాయంత్రం 4.00 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను 10 ఏప్రిల్ 2026 నుండ telanganams.cgg.gov.in వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని,ఆన్లైన్లో దరఖాస్తులు సమర్పించిన విద్యార్థులందరూముల్కనూర్ లోని తెలంగాణ మోడల్ స్కూల్లో హాల్ టికెట్ చూపించి ప్రవేశ పరీక్షకు హాజరు కావాలన్నారు.పరీక్షలోని 100 ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయని, సమాధానాలను ఓఎంఆర్ షీట్లపై గుర్తించాలన్నారు.అభ్యర్థులు ఎగ్జామ్ ప్యాడ్,హాల్ టికెట్,బాల్ పెన్నులు,నీటి సీసా మినహా మరే ఇతర సామాగ్రిని పరీక్షా హాలులోకి తీసుకురావడానికి అనుమతించరని ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ తెలిపారు.

# ముగిసిన శ్రీవీరభద్రేశ్వర జాతర మహోత్సవాలు





**విజేత,రాయికోడ్ :** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ రావు(సతీష్),ఈఓ శివారుద్రప్ప పర్యవేక్షణలో సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో కొలువుదీరిన శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి జాతర మహోత్సవాలు గత సోమవారం నుంచి అభిషేకం, ప్రతేక పూజాకార్యక్రమాలు,పల్లకి ఊరేగింపు,కళ్యాణం,రథోత్సవం,నాటక ప్రదర్శనతో వైభవంగా జరిగి 11వ తేదీ శనివారం శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామివారికి ఉదయం అభిషేకం, పూజాకార్యక్రమాలు సాయంత్రం బసవేశ్వర మందిరం నుండి వీరభద్రేశ్వర దేవస్థానం కు తిరిగి రథోత్సవం చేరడం రాత్రి పెద్దిరాజు పెద్దమ్మ పౌరాణిక నాటకం చివరి భాగం ప్రదర్శనతో ఈ ఉత్సవాలు ముగిసాయి.

# రెండు వారాలలో 338 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు



నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య వెల్లడి

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పి.ఎస్ లలో గడిచిన 2 వారాలలో 338 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదైనట్టు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ సమీపాలలో వారి వారి పోలీస్ స్టేషన్ పరిధిలలో వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగముగా మార్చి 30 నుండి ఏప్రిల్ 11 వరకు వాహన తనిఖీలు నిర్వహించగా ఇందులో మొత్తం 338 కేసుల నమోదు చేయడం జరిగిందన్నారు. పట్టుబడిన వారిని నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ కోర్టులలో హాజరు పర్చగా 34 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించడం జరిగిందని, మిగిలిన వారికీ 25,75,000/- జరిమానా విధించారని తెలిపారు. అనంతరం సీపీ మాట్లాడుతూ ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనాదారులు వాహనానికి సంబంధించినటువంటి పత్రములు సక్రమముగా తమ వద్ద ఉంచుకోగలరని, డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన వారి లైసెన్స్ 6 నెలల పాటు సస్పెండ్ చేయబడునని తెలిపారు. అలాగే మద్యం త్రాగి వాహనం నడిపి అనుకోని రోడ్డు ప్రమాదం జరిగినట్లయితే ఇన్సూరెన్సు లభించదని, మైనర్లు తాగి వాహనం నడిపి పోలీస్ వారికి దొరికినట్లైతే మైనర్, వెహికల్ ఓనర్ పైన ఛార్జ్ షీట్ నమోదు చేయబడునని, అలాగే జైలు శిక్ష విధించే అవకాశం కలదని పేర్కొన్నారు. ఒక సారి కంటే ఎక్కువ సార్లు పట్టుబడినట్లయితే జైలు శిక్ష విధించబడునని, మోటర్ వెహికల్ యాక్ట్ 1989 (చట్టం సవరణ - 2019) అమలులో ఉన్నందున డ్రంక్ అండ్ డ్రైవ్ లో మొదటిసారి పట్టుబడినట్లయితే 10,000/- జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష లేదా జరిమానా తో పాటు జైలు శిక్ష విధించబడునన్నారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ లో రెండోసారి పట్టుబడినట్లైతే 15,000/- జరిమానా లేదా జైలు శిక్ష లేదా జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడునని తెలిపారు.

# హిందువుల ఐక్యత జాతీయ సమైక్యతకు, దేశ రక్షణకు, సామాజిక సామరస్యానికి పునాది

దేశ హితం,మాతృభూమి సేవ కోసం ఆర్ఎస్ఎస్ పనిచేస్తుంది

ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ పాక సత్యనారాయణ





**విజేత :తిమ్మాపూర్ :** హిందువుల ఐక్యత , జాతీయ సమైక్యతకు,దేశ రక్షణకు, సామాజిక సామరస్యానికి పునాది లాంటిదని ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ పాక సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ ఖండ పర్లపల్లి ఉప మండలం లో శ్రీ సీతారామ లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శనివారం రోజున నల్లగొండలో హిందూ సమ్మేళనం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ హిందువుల ఐక్యత అనేది సనాతన ధర్మ పరిరక్షణకు, సామాజిక బలపరిస్థితికి అత్యంత ఆవశ్యకమన్నారు.కుల, ప్రాంతీయ విభేదాలను విస్మరించి, హిందువులందరూ ఒకే కుటుంబం గా భావించి, హిందూ ధర్మం,ఆధ్యాత్మిక విలువలు,సంస్కృతిని కాపాడుకోవడం ద్వారా ఐక్యత సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఏర్పడి 100 సంవత్సరాల అవుతుందని,వందేళ్లు ఆర్ఎస్ఎస్ నిరంతరం దేశ హితం,మాతృభూమి సేవ కోసం,హిందూ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ కోసమే పనిచేసిందన్నారు. వందేళ్ళ ఉత్సవాలలో భాగంగా నేడు పంచ పరివర్తన్ దిశలో సమాజంలోకి వెళ్లే ప్రయత్నం చేసిందన్నారు. సామాజిక సమరత,మన సంస్కృతి సాంప్రదాయాలు, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ ప్రబోధన్,పౌర నియమావళి అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లేలా నేడు సంఘం పనిచేస్తుందన్నారు.జిల్లా సామాజిక సమరత మహిళా సహ ప్రముక్ తిపర్తి రమాదేవి,వేద పండితులు,పురోహితులు ఊరుమడ్ల శ్రీనివాస శర్మ, సంకసానంద సరస్వతి స్వామి జీ లు మాట్లాడుతూ సనాతన ధర్మం,సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. దేశభక్తి, జాతీయభావం పెంపొందించుకోవాలని సూచించారు. విదేశీ ప్రభావాలను ఎదుర్కొనేందుకు సమాజంలో ఐక్యత అత్యంత అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆర్థో వైద్యులు శ్రీనివాస్ , సామాజిక సమరత తెలంగాణ ప్రాంత కార్యదర్శి పుల్లూరి రామారావు ఖండ కర్యవహ కుమార్,ఖండ కార్యకారిణి,ఉప మండల ప్రముఖులు,ఉత్సవ సమితి బాధ్యులు లతోపాటు వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో సమానత్వం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహా యోధుడు

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సమాజంలో సమానత్వం, విద్య, న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహాయోధుడు, మహిళా అక్షరాస్యతకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిబా పూలే అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. జ్యోతి బా పూలే జయంతి ని పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ లో గల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళల కోసం సతీమణి సావిత్రి భాయి పూలే తో కలిసి మొట్టమొదటి పాఠశాలను నెలకొల్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ప్రధానంగా మహిళల విద్యకు ఆయన చేసిన సేవలు అపూర్వమైనవని పేర్కొన్నారు. అణగారిన వర్గాలకు న్యాయం చేయాలని లక్ష్యంతో సత్యశోధ కు సమాజాన్ని స్థాపించారని గుర్తు చేశారు. ఒక మహానుభావుడిని గుర్తు చేసుకోవడం మాత్రమే కాదని, ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడం అందరి బాధ్యత అన్నారు. ప్రధాని మోదీ కూడా మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి ప్రజలను మభ్యపెడుతుందన్నారు. ఇప్పటివరకు ఎలాంటి ప్రణాళిక రూపొందించకుండా మోసం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామి యాదవ్, కార్పొరేటర్లు జ్యోతి మురళి, మల్లేష్ యాదవ్, బెల్లాల్ శశాంక్, జగదీష్ కులకర్ణి, బంటు ప్రీతి ప్రవీణ్, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ భారిన పడకుండా జాగ్రత్త పడాలి

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** యువత డ్రగ్స్ భారిన పడకుండా జాగ్రత్త పడాలని, ఒక వేళ డ్రగ్స్ కు అలవాటు పడితే తగిన ట్రీట్ మెంట్ తీసుకొని బయట పడాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో అడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ గదిని సీపీ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు లకు వివిధ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ రాజశ్రీ, డ్రగ్ ఇన్స్ పెక్టర్ శ్రీకాంత్, శ్రీలత, గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఫోరెన్సిక్ డిపార్ట్ మెంట్ హెచ్ ఓ.డి డా.నాగమోహన్, నోడల్ ఆఫీసర్ డా.రాజేందర్, సైకియాట్రిస్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజశేఖర్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

డి ఆర్ డి ఓ పి డి బాలకృష్ణ



**విజేత ,గణపురం :** గణపురం మండలం చేల్పూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డి ఆర్ డి ఓ పి డి బాలకృష్ణ తెలిపారు. శనివారం మండలంలోని చెల్పూర్ గ్రామంలో జరుగుతున్న ట్రెంచ్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలు ఉదయం 6 గంటల వరకు పనుల వద్దకు వెళ్లి మొదటి ఫోటో దిగి పనులు చేశాక రెండో ఫోటో 10 గంటలకు దిగిన ఇంటికి రావాలన్నారు.ప్రతి కూలికి 307 రూపాయలకు కూలి పడుతుందన్నారు.సకాలంలో పనుల వద్దకు వెళ్లి రావాలన్నారు.ఏప్రిల్ నుండి కూలీలు ఎక్కువ సంఖ్యలో హాజరై పనులు చేయాలన్నారు. ప్రస్తుతం కొత్త చట్టంలో కొత్త పనులు మంజూరు కాలేదని పాత పనులనే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రాజు. టి ఏ రాజశ్రీ. ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్. పంచాయతీ కార్యదర్శి హేమంత్. తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి



**విజేత : తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని తహసిల్దార్ రవికుమార్ అన్నారు. తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషిచేసిన సామాజిక కార్యకర్త ,మహిళ విద్యాభివృద్ధికి మార్గదర్శి అని అన్నారు. నిత్య స్ఫూర్తి ప్రదాత వివక్ష లేని మానవత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప సామాజిక తాత్వవేత్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జహంగీర్, రఘు రామారావు, సీనియర్ అసిస్టెంట్ సలీం, జూనియర్ అసిస్టెంట్లు, జీపీఓలు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయొద్దు

సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ



**విజేత మరిపెడ :** మరిపెడ రూరల్ ఎల్లంపేట సమాజంలో విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పి ఉన్నత పౌరులుగా తీర్చి దిద్దే ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయకుండా కాపాడాలని సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలక్రిష్ణ అన్నారు.వాస్తవాలు పరిగణలోకి తీసుకొని ఉపాధ్యాయులపై ప్రకటనలు చేయాలే తప్ప వాస్తవాలు పరిగణలోకి తీసుకోకుండా చేస్తే సమాజ నిర్మాణానికి పనిచేసే ఉపాధ్యాయ వర్గం పై మచ్చ అవుతుంది అని అన్నారు.ఆదర్శవంతమైన సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 200వ జయంతి ఉత్సవాలు

మహనీయుల ఆశయ సాధన కోసం కృషి చేయాలి.

సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్.



**విజేత,దేవరకొండ :** దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిపారు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే భారతదేశానికి ఒక ఆదర్శప్రాయుడని సామాజిక తత్వవేత్త ,సాంఘిక సంఘ సంస్కర్త, సమాజంలో అంటరానితనాన్ని రూపుమాపాలని అంటరానితనం కోసం మానవులందరూ సమానమే అని అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషి చేశారు సతీ సాగమనం వితంతు పునర్వివాహం వంటి కార్యక్రమాలను తీసుకొచ్చినటువంటి వ్యక్తి అని కొనియాడారు. ఆదర్శంగా తీసుకొని సర్వసభ్య సమాజం కోసం బహుజనులందరూ కృషి చేయాలని బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు, పున్న వెంకటేష్ నేత, ఆర్.బి రాథోడ్, పున్న బిక్షమయ్య, నరసింహ ,శివ, నటువ సుధాకర్ ,పాండురంగ చారి, వనం చంద్రకళ,లైబ్రేరియన్ శారద, యాదయ్య చారి తదితరులు పాల్గొన్నారు

## వెంకటాపురం గ్రామ శివారులో గుత్తతెలియని అస్తిపంజరం లభ్యం



**విజేత వెంకటాపురం. నూగురు :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం గ్రామ శివారు కంకల వాగులో గుర్తుతెలియని మానవ అస్తిపంజరం లభ్యమైంది. సమాచారం తెలుసుకున్న వెంకటాపురం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అస్తిపంజరాన్ని పరిశీలించారు. గత వర్షాకాలంలో వాగు పొంగి ప్రవహిస్తున్న సమయంలో వంతెన పై నుండి ఒక వ్యక్తి ప్రమాదవశాత్తు పడిపోయినట్లు అప్పట్లో మత్స్యకారులు తెలిపిన విషయం తెలిసిందే. ఈ సంఘటనకు సంబంధించి వెంకటాపురం పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదై ఎటువంటి ఆచూకీ లభించలేదు. ఆ వ్యక్తి మండల కేంద్రానికి చెందిన బొగ్గుల శ్రీను అని గ్రామస్తులు అనుమానిస్తున్నారు. అయితే తాజాగా లభ్యమైన దుస్తువుల ఆధారంగా గుర్తింపు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. మృతదేహంపై స్పష్టత కోసం డీఎన్ఏ పరీక్షలు నిర్వహించి నిర్ధారణ చేస్తామని పోలీసులు తెలిపారు. గత వర్షాకాలంలో వచ్చిన మృతదేహమా లేక మిస్సింగ్ అయిన బొగ్గుల శ్రీను మృతదేహమా అనేది నిర్ధారణ చేయాల్సి ఉంది

## అప్పుడు ప్రభుత్వానిది ఇపుడు ప్రయివేటు వారిది ఎలా అయిందబ్బా





**విజేత గోపాలపట్నం :** పదమూడు సంవత్సరాల క్రితం అది పక్కా ప్రభుత్వ భూమి,మరి అదే భూమి ప్రస్తుతం ప్రయివేటు వ్యక్తుల పరమైంది ఇది ఎలా సాధ్యం అంటూ స్థానికులు బుర్ర గోక్కుంటున్నారు,జివిఎంసి 89 వ వార్డు పరిధిలో కొత్తపాలెం కాపు రామాలయం ఎదురుగా ఉన్న స్థలం పక్కా బంజరు గత పదమూడు సంవత్సరాల క్రితం దీని ఆక్రమణను అడ్డుకుంటూ స్థానికంగా ఉన్న ఓ సామాజిక కార్యకర్త పోరాటం కూడా చేసి అదే స్థలంలో గ్రంధాలయం కు స్థానిక నాయకులు తొ కలసి శంకుస్థాపన కూడా చేసారు,ఈ విషయం ఈ ఊరు పెద్దలకూ పిన్నలకూ కూడా తెలిసిన విషయమే,అలాగె అప్పటి రెవెన్యూ అధికారులు కూడా ఈ స్థలం పక్కా రెవెన్యూ స్థలం(సర్వే నెంబర్ 107)అని నిర్ధారించి హద్దులు నిర్ణయించి సిమెంట్ దిమ్మలు కూడా నిర్మించారు,మరి అపుడు పక్కా రెవెన్యూ భూమి ఇపుడు ప్రయివేటు భూమి గా ఎలా మారింది అని స్థానికులు తర్జనభర్జన పడుతున్నారు, అధికారులు తలచుకుంటె పందిని చూపించి అది పక్కాగా కుక్క సరిగ్గాచూడు అంటూ ఎదుటివారిని పిచ్చోల్లని చేస్తారని, ప్రభుత్వ భూములు కాపాడాల్సిన అధికారులు కబ్జాదారులకు వంత పాడుతూ తమవంతు సహకారం అందిస్తున్నారని, స్థానికులు ఆరోపిస్తున్నారు,ఇకనైనా ఇటువంటి కబ్జారాయుడుల పైనా అలాగె వారికి సహకరిస్తున్న ప్రభుత్వ అధికారులు పైనా జిల్లా కలెక్టర్ ధృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని, అలాగే కలెక్టర్ స్థాయి అధికారి ఈ స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ భూమి ని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## పశువులను అక్రమంగా తరలిస్తున్న వాహనాలు పట్టివేత



**విజేత ములుగు :** ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో తెల్లవారుజామున నిర్వహించిన పెట్రోలింగ్ సందర్భంగా పశువులను అక్రమంగా మరియు క్రూరంగా తరలిస్తున్న ఇద్దరు వాహనాలను పోలీసులు పట్టుకున్నారు ఎస్.ఐ. యు. ఉపేందర్ రావు , సిబ్బంది పీ సురేష్ హెచ్సీ-48, సిహెచ్. సత్యనారాయణ హెచ్సీ-69లతో కలిసి జంగాలపల్లి వైపు పెట్రోలింగ్ నిర్వహించుచుండగా, ఉదయం సుమారు 05:30 గంటల సమయంలో ములుగు బస్ స్టాండ్ సమీపంలో అనుమానాస్పదంగా వెళ్తున్న అశోక లేలాండ్ వాహనం నెం. టీఎస్-02-యు డి-1423 ను ఆపేందుకు ప్రయత్నించగా, డ్రైవర్ ఆపకుండా వెళ్లిపోవడంతో వెంటాడి ఆపి తనిఖీ చేయగా, వాహనంలో 07ఎద్దులు మరియు 01ఆవును అత్యంత కిక్కిరిసిన స్థితిలో, కాళ్లు కట్టి, కనీస మేత, నీరు లేకుండా క్రూరంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. అనంతరం వెనుక వస్తున్న మహేంద్ర బొలెరో వాహనం నెం. టీఎస్-03-యు డి-1632 ను కూడా ఆపి తనిఖీ చేయగా, అందులో కూడా 07ఎద్దులు మరియు 01ఆవును ఇదే విధంగా క్రూరంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. పోలీసులు ఇరు వాహనాలను రోడ్డుపక్కన నిలిపి, పంచుల సమక్షంలో విచారించగా, నిందితులు బొమ్మగంటి వంశీ 26, ఇనుగాల ఇల్లయ్య 50, మరియు ఇనుగాల శ్రీధరన్ 28అని తెలియజేశారు. వీరు చర్ల పరిసర ప్రాంతాలలోని రైతుల నుండి పశువులను కొనుగోలు చేసి, కొమ్మల ప్రాంతానికి తీసుకెళ్లి శనివారం సంతలో అమ్మే ఉద్దేశంతో మొత్తం 14ఎద్దులు మరియు 02ఆవులను ఒకేసారి, గజిబిజిగా, కనీస సంరక్షణ లేకుండా తరలిస్తున్నట్లు ఒప్పుకున్నారు. పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని, రెండు వాహనాలతో పాటు మొత్తం 14ఎద్దులు మరియు 02 ఆవులను స్వాధీనపరచుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఆర్టీసీ డిపోలో పూలే జయంతి వేడుకలు



**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి :** మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని ఏలేశ్వరం ఆర్టీసీ డిపో మేనేజర్ జి వి సత్యనారాయణ పిలుపునిచ్చారు.పూలే 199వ జయంతి వేడుకలను స్థానిక ఆర్టీసీ డిపోలో రాష్ట్ర బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు భీమన సూరిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డిపో మేనేజర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ జీవి సత్యనారాయణ మాట్లాడుతూ నేటి యువత కార్మికులు ఉద్యోగస్తులు పూలే ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగాలన్నారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు భీమన సూరిబాబు మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.తమ సమస్యల పరిష్కారానికి యాజమాన్యం చొరవ చూపాలన్నారు.అనంతరం పూలే జయంతి సందర్భంగా డిపో మేనేజర్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కే టి మూర్తులు,ఎల్ వి ఎస్ నారాయణ,ఎన్ నారాయణ, కే ప్రవీజ్, ఏ బి జి ఎస్ రావు,జె శ్రీను,ఎస్ సి హెచ్ బాబు,గ్యారేజీ సురేష్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

### వైద్యులతో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సూపరిండెంట్, డీఎంహెచ్ఓ, వైద్యులతో కలిసి చర్చించారు. ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం సీపీ సందర్శించి అక్కడ ఉన్నటువంటి సమస్యల పైన అధికారులతో చర్చించారు. దీంట్లో భాగంగా గతంలో ఆసుపత్రిలో జరిగిన ఆత్మహత్యలకు సంబంధించి, తదుపరి ఆత్మహత్యలను నివారించడం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అదేవిధంగా హాస్పిటల్లో పార్కింగ్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సీసీ కెమెరాలు ఏర్పాటు, తదితర సమస్యలపై సవివరంగా చర్చించారు. అలాగే గతంలో జరిగిన చిన్నపిల్లల అపహరణలు, బయట వ్యక్తులు పార్కింగ్ ఏరియాలో పార్క్ చేసి వెళ్తున్న వెహికల్ లను కట్టడి చేసే విషయాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. జిల్లాలోని జనరల్ ఆసుపత్రి బయట ఉన్న షాప్ ల వలన ఆసుపత్రికి రావాల్సిన అంబులెన్స్ లను ఇబ్బంది ఎదురవుతుందని, ఇక పైనా అలాంటి ఇబ్బందులు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశించారు.

## గురుకుల గోస గిది..!



చదువుల నావ అది
సోపతి సోర్సు గది
బాలల భవిత ఇది
కన్నోళ్ల కలల గది
రేపటి రూపమిది
మువ్వన్నెల గర్వమది
గురుకుల 'వసతి గది'..!
పాకురు ట్యాంకు అది
మారని పంక గది
'వంకర' వంట గది..
ఎలుకల కొట్టమది
చినుకుకు వణికె గది
చీకటి చిమ్మె ఇది..!
'శిథిల అవస్థ' గది
'కాటి'కి దారి గిది
గురుకుల 'వసతి ఇది'..!
పేదల 'పెట్టె' గది
జల్లెడ లేని గది
'తెల్లటి చరిత' లేని
నల్లటి రాత ఇది
అయినా వసతి గదే..!
సైన్స్ ల్యాబు అది
పాటల తోట గది
'ఎవరెస్టు ఎత్తు' గిది
అయినా
ఇంకా అద్దె గదే..!
'ఓట్లు' లేని గది
పాలకులకుజి
'పడని' గది
'నిధులు' రాని గది
మసక సూపు గిది
సర్కారు కక్ష ఇది
సంగతి ఏంది మరి?
ఒత్తిడి ఓడేది
సదువు గెలిసేది
'ఫిన్లాండ్' దేశమది
కానని 'మెల్ల' మనది..!
కూలిన గోడలల్ల
మొలిచినజి
మొలకలవి..
కుళ్లిన బువ్వ గిన్నెల
'రాలిన మొగ్గ'లెన్ని?
గుండెల బాధ ఇది
'గురుకుల గోస' గిది

# ఈ మొక్కలు మీ ఇంట్లో ఉంటే ఎలాంటి రోగాలు ఉండవు.. సీజనల్ వ్యాధులు రావు..!



వర్షాకాలంలో చాలా మందికి సహజంగానే దగ్గు, జలుబు వంటి సమస్యలతోపాటు జ్వరాలు కూడా వస్తుంటాయి. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటే ఈ వ్యాధులు అంత సులభంగా తగ్గవు. కనుక మనం అన్ని సీజన్లలోనూ రోగ నిరోధక శక్తిని అధికంగా కలిగి ఉండాలి. అందుకు గాను పలు రకాల మొక్కలు మనకు ఎంతో మేలు చేస్తాయి. ఆయుర్వేద ప్రకారం పలు రకాల మొక్కలు మనకు అద్భుతమైన ఆరోగ్యప్రయోజనాలను అందిస్తాయి. అలాంటి మొక్కల్లో కొన్నింటిని మనం ఇంట్లో పెంచుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. ముఖ్యంగా ఈ మొక్కలను వర్షాకాలం సీజన్‌లో కచ్చితంగా ఇంట్లో పెంచుకోవాలి. దీంతో ఎప్పటికప్పుడు ఆయా మొక్కల ఆకులను మనం తాజాగా సేకరించి ఉపయోగించుకోవచ్చు. ఇక మనం ఈ సీజన్‌లో ఇంట్లో కచ్చితంగా పెంచుకోవాల్సిన మొక్కలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**తులసి, పుదీనా..**

తులసి మొక్క దాదాపుగా అందరి ఇళ్లలోనూ ఉంటుంది. దీన్ని ఆధ్యాత్మిక పరంగా ఇంట్లో పెట్టుకుంటారు. కానీ ఆయుర్వేద ప్రకారం తులసి మనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. పలు వ్యాధులను నయం చేస్తుంది. ఒక వేళ ఆధ్యాత్మిక పరంగా ఈ మొక్కను ఇంట్లో పెంచుకోకపోయినా ఆరోగ్యం దృష్ట్యా అయినా కూడా ఈ మొక్కను ఇంట్లో పెంచుకోవాలి. తులసి ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి మనల్ని రోగాల నుంచి రక్షిస్తాయి. సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. దగ్గు, జలుబు, జ్వరం తగ్గేలా చేస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. తులసి ఆకులను 3 లేదా 4 తీసుకుని ఉదయం పరగడుపునే నేరుగా అలాగే తినాలి. లేదా తులసి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను అయినా తాగవచ్చు. దీంతో ఆరోగ్యంగా ఉంటారు. ఇక పుదీనా మొక్కలను కూడా ఇంట్లో పెంచుకోవాల్సి ఉంటుంది. ఈ ఆకులు కూడా మనకు ఎంతగానో ఉపయోగపడతాయి. రోగాలను నయం చేస్తాయి. ఈ ఆకులను వంటల్లోనూ ఉపయోగించుకోవచ్చు.

**వాము, కలబంద..**

వాము మొక్కలను కూడా ఇంట్లో పెంచుకోవాలి. ఇవి జీర్ణకోశ, శ్వాసవ్యవస్థ సమస్యలను తగ్గిస్తాయి. వాము ఆకులను కూరల్లో వేసుకోవచ్చు. లేదా ఈ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. ఈ ఆకుల రుచి ఘాటుగా ఉంటుంది కనుక నేరుగా తినలేరు. దగ్గు, జలుబు, అజీర్తి వంటి సమస్యలను తగ్గించేందుకు ఈ ఆకులు ఎంతో మేలు చేస్తాయి. అలాగే కలబందను కూడా ఇంట్లో కచ్చితంగా పెంచుకోవాలి. కొందరు ముళ్ల మొక్క అని చెప్పి కలబందను ఇంట్లో పెంచుకోరు. కానీ ఇది అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కలబంద ఆకుల నుంచి రసాన్ని నేరుగా సేకరించి తాజాగా వాడుకోవచ్చు. ఇందులో కొద్దిగా తేనె, నిమ్మరసం వంటివి కలిపి తాగవచ్చు. లేదా జుట్టు, చర్మానికి కూడా కలబందను ఉపయోగించవచ్చు. కలబంద వల్ల గాయాలు, పుండ్లు త్వరగా మానుతాయి. జీర్ణవ్యవస్థలో ఉండే అల్సర్లు నయమవుతాయి.

**లెమన్ గ్రాస్, కరివేపాకు..**

లెమన్ గ్రాస్ మొక్క చిన్నగా ఉంటుంది కనుక దీన్ని కూడా ఇంట్లో పెంచుకోవచ్చు. ఇది కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. లెమన్ గ్రాస్ మొక్క ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. లేదా ఈ ఆకులను పేస్ట్‌లా చేసి శిరోజాలకు, చర్మానికి రాయవచ్చు. లెమన్ గ్రాస్ మొక్క ఆకుల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ అక్సిడెంట్ గుణాలు ఉంటాయి. ఈ ఆకులతో తయారు చేసిన టీని సేవిస్తే అన్ని రకాల జీర్ణ సమస్యలు తగ్గుతాయి. జ్వరం నుంచి కోలుకుంటారు. ఒళ్లు నొప్పులు తగ్గుతాయి. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. కరివేపాకు మొక్కను కూడా ఇంట్లో పెంచుకోవాలి. దీని ఆకులను వంటల్లో వేసి తినవచ్చు. లేదా ఈ ఆకుల నుంచి రసం తీసి తాగవచ్చు. వీటిని నేరుగా తినవచ్చు. ఈ ఆకుల రసాన్ని మజ్జిగలో కలిపి సేవించవచ్చు. కరివేపాకును తీసుకుంటున్నా కూడా రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ వ్యాధులు తగ్గుతాయి. ఇలా ఈ మొక్కలను ఇంట్లో పెంచుకుంటే అన్ని సీజన్‌లలోనూ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి.

# డయాబెటిస్ ఉన్నవారు కోడిగుడ్లను తినవచ్చా..? అసలు కోడిగుడ్లను ఎవరు తినకూడదు..?



కోడిగుడ్లను తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్న విషయం అందరికీ తెలిసిందే. కోడిగుడ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. వీటితో అనేక రకాల వంటలను కూడా చేస్తుంటారు. కోడిగుడ్లలో మన శరీరానికి కావల్సిన దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి. అందుకనే గుడ్లను సంపూర్ణ పౌష్టికాహారంగా పోషకాహార నిపుణులు చెబుతుంటారు. అయితే కోడిగుడ్లను తినే విషయంలో చాలా మందికి అనేక సందేహాలు ఉంటాయి. కోడిగుడ్లను అసలు ఎవరు తినకూడదు..? షుగర్ ఉన్నవారు గుడ్లను తినవచ్చా..? కోడిగుడ్లను ఎంత మోతాదులో తినాలి..? వీటిని అధికంగా తింటే ఎలాంటి దుష్పరిణామాలు కలుగుతాయి..? అన్న విషయాలపై చాలా మందికి సందేహాలు వస్తుంటాయి. ఇక వీటికి నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

**డయాబెటిస్ ఉంటే..?**

డయాబెటిస్ ఉన్నవారు కోడిగుడ్లను తినాలా.. వద్దా.. అని సందేహిస్తుంటారు. అయితే డయాబెటిస్ ఉన్నప్పటికీ కోడిగుడ్లను తినవచ్చు. మానేయాల్సిన పనిలేదు. కానీ మోతాదులోనే తినాలి. కోడిగుడ్డులో ఉండే పచ్చ సొన తీసేసి తినాల్సి ఉంటుంది. లేదంటే శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. దీంతో ఇన్సులిన్ నిరోధకత ఏర్పడుతుంది. ఫలితంగా షుగర్ లెవల్స్ పెరుగుతాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు కోడిగుడ్లను తినే విషయంలో జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది. అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్ (ఏడీఏ) చెబుతున్న ప్రకారం ఆరోగ్యవంతమైన వ్యక్తి రోజుకు 2 గుడ్లను తినవచ్చు. లేదా వారంలో 7 నుంచి 12 గుడ్ల వరకు తినవచ్చు. కానీ డయాబెటిస్ ఉన్నవారు మాత్రం రోజూ ఒక గుడ్డును తిన్నా అందులోని పచ్చ సొనను తీసి తినాల్సి ఉంటుంది.

**ఎవరు తినకూడదు..?**

కోడగుడ్లలో హై క్వాలిటీ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్ కూడా సమృద్ధిగాలభిస్తాయి. కనుక కోడిగుడ్లను తింటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. కోడిగుడ్లలో ఉండే ప్రోటీన్లు కడుపు నిండిన భావనను కలిగిస్తాయి. దీని వల్ల ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉండేలా చేస్తుంది. ఇక గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు కోడిగుడ్లను అసలు తినకూడదు. ఎందుకంటే రక్త నాళాల్లో క్లాట్స్ ఏర్పడే అవకాశం ఉంటుంది. ఇది మళ్లీ హార్ట్ ఎటాక్ కు దారి తీయవచ్చు. కనుక గుండె సమస్యలు ఉన్నవారు గుడ్లను తినకూడదు, లేదా డాక్టర్ సూచన మేరకు తినాల్సి ఉంటుంది.

**పోషకాలు అధికం..**

అలర్జీలు ఉన్నవారికి కొన్ని రకాల ఆహారాలు పడవు. సోయా అలర్జీలు ఉన్నవారికి కోడిగుడ్లు పడవు. కనుక అలాంటి వారు కూడా కోడిగుడ్లను తినకడూదు. అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నవారు కూడా గుడ్లకు దూరంగా ఉండాల్సి ఉంటుంది. లేదంటే గుండెపై భారం పడి స్ట్రోక్స్ వచ్చే ప్రమాదం ఉంటుంది. ఒక మీడియం సైజ్ కోడిగుడ్డును తినడం వల్ల మనకు 72 క్యాలరీల శక్తి లభిస్తుంది. 6 గ్రాముల ప్రోటీన్లు, 5 గ్రాముల కొవ్వులు, 186 మిల్లీగ్రాముల కొలెస్ట్రాల్ లభిస్తాయి. అలాగే విటమిన్ బి12, డి, బి2, సెలీనియం, కోలిన్ వంటి పోషకాలు గుడ్లలో అధికంగా ఉంటాయి. ఆరోగ్యవంతులు అయినా సరే కోడిగుడ్లను మోతాదులోనే తినాలి. అధికంగా తింటే శరీరంలో కొలెస్ట్రాల్ పెరిగిపోతుంది. అలర్జీలు వచ్చే అవకాశాలు ఉంటాయి. జీర్ణశక్తి మందగిస్తుంది. సాల్మొనెల్లా బ్యాక్టీరియా బారిన పడి ఫుడ్ పాయిజనింగ్ అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక కోడిగుడ్లను తినే వారు ఈ జాగ్రత్తలను పాటిస్తూ వాటిని తింటే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# 40వేల అమెరికన్ ఉద్యోగులను తొలగించి.. హెచ్1బీ వీసా హోల్డర్ల నియామకం

హెచ్1బీ వీసాలపై ట్రంప్ నిర్ణయంతో అమెరికాలో పెద్ద వివాదమే చెలరేగుతున్నది. ఈ ఏడాది అనేక యూఎస్ కంపెనీలు 40వేల మందికిపైగా అమెరికన్ టెక్ ఉద్యోగులను తొలగించి.. వారి స్థానంలో కొత్త విదేశీ ఉద్యోగులను, ప్రధానంగా హెచ్1బీ వీసా హోల్డర్స్‌ను నియమించారని వైట్‌హౌస్ పేర్కొంది. ఈ చర్య అమెరికన్ యువత సైన్స్, టెక్, ఇంజినీరింగ్, స్టెమ్ కెరీర్‌లపై ఆసక్తిని తగ్గిస్తోందని.. ఇది యూఎస్ జాతీయ భద్రతకు ముప్పును కలిగిస్తోందని వైట్‌హౌస్ పేర్కొంది. వైట్ హౌస్ విడుదల చేసిన ఫ్యాక్ట్ షీట్ ప్రకారం.. ఒక కంపెనీకి 5,189 %ఎ-1దీ% వీసాలకు ఆమోదం లభించింది. కానీ, అది ఈ సంవత్సరం 16వేల మంది అమెరికన్ ఉద్యోగులను తొలగించింది.

మరొక కంపెనీకి 1,698 %ఎ-1దీ% వీసాలకు ఆమోదం లభించగా.. జులై ఒరెగాన్‌లో 2,400 మంది కార్మికులను తొలగించింది. మూడవ కంపెనీ 2022 నుంచి 27వేల మంది ఉద్యోగులను తొలగించింది.. అదే సమయంలో సదరు కంపెనీ 25,075 %ఎ-1దీ% వీసాలను పొందినట్లుగా పేర్కొంది. మరో కంపెనీ ఫిబ్రవరి 2025లో 1,000 మంది అమెరికన్లను ఉద్యోగాల నుంచి తొలగించగా.. 1,137 %ఎ-1దీ% వీసాలకు ఆమోదం పొందింది. బహిర్గతం చేయని ఒప్పందాల (%చీణూం%) కింద అమెరికన్ ఉద్యోగులను కొన్ని సార్లు తమ విదేశీ ప్రత్యామ్నాయాలకు శిక్షణ ఇవ్వాల్సి వచ్చేదని వైట్‌హౌస్ వెల్లడించింది. ఈ వివాదం మధ్య, ప్రతి కొత్త %ఎ-1దీ% వీసాకు కంపెనీలు ఇప్పుడు 100,000 డాలర్లు (సుమారు రూ.8.3 మిలియన్లు) ఒకేసారి రుసుము చెల్లించాల్సి ఉంటుందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ప్రోగ్రామ్ దుర్వినియోగాన్ని నిరోధించడానికి, అమెరికన్ ఉద్యోగులు తమ వేతనాలను కోల్పోకుండా నిరోధించడానికి, జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి ఈ చర్య తీసుకున్నట్లు వైట్ హౌస్ పేర్కొంది.




ఈ రుసుము కొత్త వీసా దరఖాస్తులకు మాత్రమే వర్తిస్తుంది. ఇది గతంలో జారీ చేసిన వీసాలు, వాటి పునరుద్ధరణలను ప్రభావితం చేయబోదు. ఈ నియమం సెప్టెంబర్ 21 నుంచి అమలులోకి వస్తుంది. 2025 %ఎ-1దీ% లాటరీని గెలుచుకున్న అభ్యర్థుల నుంచి కూడా కొత్త ఫీజులను వసూలు చేయరు. సెప్టెంబర్ 21 కి ముందు దాఖలు చేసిన వీసా దరఖాస్తులకు కొత్త ఫీజులను వసూలు చేయబడవని యూఎస్‌సీఐసీఎస్ స్పష్టం చేసింది. ట్రంప్ నిర్ణయం భారతదేశ ఐటీ నిపుణులను నేరుగా ప్రభావితం చేయనున్నది. ప్రతి సంవత్సరం అత్యధిక సంఖ్యలో వీసాలను కంపెనీ భారతీయులకు ఇస్తున్నాయి. అయితే, ఇప్పటికే యూఎస్‌లో పనిచేస్తున్న, వారి వీసాలను పునరుద్ధరించుకునే భారతీయ ఉద్యోగులు ఈ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు.

# వందే భారత్? స్లీపర్?లో బ్లాంకెట్స్? చూడండి ఎలా ఉన్నాయో! ఓ ప్రయాణికుడి ఫస్ట్? రివ్యూ..





సాధారణంగా రైళ్లలో ఇచ్చే దుప్పట్ల పరిశుభ్రతపై ఫిర్యాదులను పరిష్కరించేందుకు, భారతీయ రైల్వే వినూత్న రీమూవబుల్ బ్లాంకెట్ కవర్?ను ప్రవేశపెట్టింది. దీనివల్ల ప్రయాణికులకు శుభ్రమైన దుప్పట్లు అందుబాటులో ఉంటాయి. ఆ విధంగా వందే భారత్? స్లీపర్? రైళ్లలో తీసుకొచ్చిన కొత్త రకమైన బ్లాంకెట్లపై ఓ ప్రయాణికుడు చేసిన రివ్యూ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. ఈ నెల 17న ప్రధాని నరేంద్ర మోదీ వందే భారత్? స్లీపర్? రైలును ప్రారంభించారు. కోల్?కతా -- గౌహటి మధ్య నడిచే రైలును ప్రధాని లాంచ్? చేశారు. భారతీయ రైల్వేలో ఎంతో ప్రత్యేకంగా నిలిచేలా ఈ వందే భారత్? స్లీపర్? రైలును రూపొందించారు. ముఖ్యంగా రాత్రిపూట, సుదూర ప్రయాణాల కోసం దీన్ని తీసుకొచ్చారు. సీటింగ్-ఓన్లీ కోచ్?లతో చిన్న ప్రయాణాలపై దృష్టి సారించిన మునుపటి వందే భారత్ సేవల మాదిరిగా కాకుండా, ఈ వెర్షన్ ఎయిర్ కండిషన్డ్ స్లీపర్ బెర్త్?లతో తీసుకొచ్చారు. రాత్రిపూట రైలు ప్రయాణాలను మరింత సౌకర్యవంతంగా చేయాలనే లక్ష్యంలో భాగంగా ఈ రైళ్లలో మరో ప్రత్యేకమైన ఏర్పాటు చేశారు. అదే రీమూవబుల్? బ్లాంకెట్?. సాధారణంగా రైళ్లలో రాత్రి వేళ సుదూర ప్రాణాలు చేసే వారికి ఇండియన్? రైల్వేస్? బ్లాంకెట్స్? అందజేస్తుంది. కానీ అనేక సందర్భాల్లో అవి మురికిగా ఉంటున్నాయని, వేరే వాళ్లు వాటిన బ్లాంకెట్లను తనకు ఇస్తున్నారని అనేక మంది ప్రయాణికులు ఫిర్యాదు చేసేవారు. ఇప్పుడు ఆ సమస్యను దృష్టిలో పెట్టుకొని వందే భారత్? స్లీపర్?లో డిఫరెంట్? ఐడియాతో ఇండియన్? రైల్వే ముందుకొచ్చింది. బ్లాంకెట్?ను ఓ అందమైన క్లాత్? కవర్?లో వేసుకొని హాయిగా కప్పుకోవచ్చు. ఆ బ్లాంకెట్? కవర్? ప్రతి ప్రయాణికుడికి కొత్తది ఇస్తారు. సో.. వాడిని బ్లాంకెట్? ఇస్తున్నారనే ఫిర్యాదులు ఇకపై రావు. అలాగే ఏదైతే మెయిన్? బ్లాంకెట్? ఉందో అది మురికి అవ్వదు. ఎందుకంటే దానిపై ఈ క్లాత్? కవర్? ఉంటుంది కనుక. అయితే. వందే భారత్? స్లీపర్?లో బ్లాంకెట్? ఎలా ఉంది అనే విషయంపై ఓ ప్రయాణికులు మొట్టమొదటి రివ్యూ ఇచ్చాడు. ఇంతకీ అతను దాని గురించి ఏమన్నాడంటే.. హౌరా -- కామాఖ్య (గువహతి) మధ్య నడిచే వందే భారత్ స్లీపర్ మార్గంలో ప్రయాణిస్తున్న సుకాంత్ షా అనే వ్యక్తి ఓ రీల్? షేర్? చేశాడు. రైలులో తనకు లభించిన దుప్పటిని చూపిస్తూ, అది సాధారణ దుప్పటి కంటే భిన్నంగా ఉందని అన్నాడు. దీనికి నీలం-ఆకుపచ్చ డిజైన్ ఉంది. ఉపయోగించిన దుప్పట్లు ఇస్తున్నారనే ప్రయాణీకుల ఫిర్యాదుల సమస్యను పరిష్కరించడానికి భారతీయ రైల్వేలు దుప్పటి కవర్లను అందిస్తున్నాయని అతను తెలిపాడు. దుప్పటి కవర్?పై నార్తర్న్ ఫ్రాంటియర్ రైల్వే (చీఖీ=) అధికారిక లోగో కూడా ఉందని అతను చూపించాడు. ఈ దుప్పటి కవర్లు రీమూవ??? చేయవచ్చు, శుభ్రపరచడానికి ఈజీగా ఉంటుంది. ఇవి వందే భారత్ ప్రయాణీకుల కోసం ప్రీమియం లినెన్ కిట్?లో భాగంగా వస్తాయని తెలిపాడు. ఇందులో కవర్?తో కూడిన దిండు, బెడ్?షీట్, హ్యాండ్ టవల్ కూడా ఉంటాయి. మొత్తానికి వందే భారత్? స్లీపర్?లోని బ్లాంకెట్? సౌకర్యాలు ప్రయాణికులను సంతృప్తి పరిచేలా ఉన్నాయన్న మాట.

# బంగారం ధరలపై బ్యాడ్?న్యూస్.. మళ్లీ ధరలు పైపైకి.. ఈ రోజు ధరలు ఎలా ఉన్నాయంటే..?



అంతర్జాతీయంగా రాజకీయ అనిశ్చితి, దేశాల మధ్య ఉద్రిక్తతల క్రమంలో ప్రపంచవ్యాప్తంగా పసిడి ధరలు పెరుగుతున్నాయి. దీంతో దేశీయంగా కూడా గోల్డ్, సిల్వర్ రేట్లు ఆకాశాన్నంటుతున్నాయి. మంగళవారం గోల్డ్ రేట్లు స్వల్పంగా పెరిగాయి. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో మంగళవారం బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. బంగారం ధరలు పెరుగుతూనే ఉన్నాయి. సోమవారం నుంచి ధరలు పెరుగుతూనే వస్తున్నాయి. గత వారంలో ఏకంగా రూ.3 వేలు పెరిగిన గోల్డ్ రేటు.. ఈ వారంలో కూడా హైక్ అవుతూనే ఉంది. దీంతో బంగారం కొనుగోలు చేయాలనుకునేవారు షాక్?కు గురవుతున్నారు. నిన్న బంగారం ధర రూ.2 వేల మేర పెరగ్గా.. మంగళవారం కూడా పెరుగుదలను నమోదు చేశాయి. ఇవాళ స్వల్పంగానే బంగారం ధర పెరిగింది. దీంతో కొనుగోలుదారులు కాస్త ఊరట చెందుతున్నారు. జనవరి 20వ తేదీన తెలుగు రాష్ట్రాల్లో గోల్డ్, సిల్వర్ రేట్లు ఎలా ఉన్నాయో ఒక్కసారి చూద్దాం.

**గోల్డ్ రేట్లు ఇవే..**

హైదరాబాద్?లో 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,46,250 వద్ద కొనసాగుతోంది. సోమవారం ఈ ధర రూ.1,46,240గా ఉండగా.. నిన్నటితో పోలిస్తే రూ.10 మేర పెరిగింది. ఇక 22 క్యారెట్ల ధర రూ.1,34,060 వద్ద కొనసాగుతోంది. సోమవారం దీని ధర రూ.1,34,050 వద్ద స్థిరపడింది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ రేటు రూ.1,46,250గా ఉండగా..

**22 క్యారెట్ల బంగారం ధర రూ.1,34,060గా ఉంది.**

ఇక చెన్నైలో 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన గోల్డ్ రేటు రూ.1,46,740 వద్ద కొనసాగుతోంది.

సోమవారం ఈ ధర రూ.1,46,730 వద్ద స్థిరపడింది. ఇక 22 క్యారెట్ల రేటు రూ.1,34,510గా ఉండగా.. నిన్న దీని ధర రూ.1,34,500 వద్ద స్థిరపడింది. బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,46,250 వద్ద కొనసాగుతోండగా.. 22 బంగారం ధర రూ.1,34,060 వద్ద స్థిరపడింది.

ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,46,400 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,34,210 వద్ద కొనసాగుతోంది

**వెండి ధరలు ఇలా..**

ఢిల్లీలో కేజీ వెండి ధర రూ.3,05,100 వద్ద కొనసాగుతోంది. సోమవారం ఈ ధర రూ.3,05,000 వద్ద స్థిరపడింది. నిన్నటితో పోలిస్తే ఈ ధర రూ.100 పెరిగింది.

హైదరాబాద్?లో కేజీ వెండి ధర రూ.3,18,100 వద్ద కొనసాగుతోంది. నిన్న ఈ ధర రూ.3,18,000 వద్ద స్థిరపడింది.

చెన్నైలో కేజీ వెండి ధర రూ.3,18,100 వద్ద కొనసాగుతోండగా.. బెంగళూరులో ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

## ట్యాక్స్? పేయర్లకు గుడ్?న్యూస్?..! వాటిలో మార్పు.. ఏప్రిల్? 1 నుంచి కొత్త ఆదాయపు పన్ను చట్టం?




ఫిబ్రవరి 1న నిర్మలా సీతారామన్ 2026 కేంద్ర బడ్జెట్?ను ప్రవేశపెట్టనున్నారు. పన్ను శ్లాబులలో మార్పులు, మధ్యతరగతికి ఉపశమనంపై అంచనాలున్నాయి. ప్రభుత్వం కొత్త పన్ను విధానంపై దృష్టి సారించింది, దీనిని మరింత ఆకర్షణీయంగా మార్చే ప్రయత్నంలో భాగంగా 2025లో రూ. 12 లక్షల వరకు ఆదాయం పన్ను రహితంగా చేసింది. ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో 2026 కేంద్ర బడ్జెట్? ప్రవేశపెట్టనున్నారు. పన్ను శ్లాబులలో కచ్చితంగా మార్పు ఉంటుందని ట్యాక్స్? పేయర్లు ఆశగా ఉన్నారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది జీతాలు, మధ్యతరగతి పన్ను చెల్లింపుదారులు పన్ను శ్లాబులలో ఏదైనా మార్పును తెలుసుకోవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

**కొత్త పన్ను విధానం?**

ఆర్థిక మంత్రి ఆదాయపు పన్ను వ్యవస్థను సరళీకృతం చేయడం, మరింత పారదర్శకంగా మార్చడంపై దృష్టి పెట్టారు. కేంద్ర బడ్జెట్ 2020లో ప్రభుత్వం కొత్త పన్ను విధానాన్ని తీసుకువచ్చింది. ఇది పన్ను చెల్లింపుదారులకు తక్కువ పన్ను రేట్లకు బదులుగా తగ్గింపులు, మినహాయింపులను వదులుకునే అవకాశాన్ని కల్పించింది. సరళమైన మార్గాన్ని ఇష్టపడే, పెట్టుబడుల ద్వారా పన్నులను ఆదా చేసే సంక్లిష్ట ప్రక్రియ ద్వారా వెళ్లకూడదనుకునే పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కల్పించడం ఈ చర్య లక్ష్యం. అదనంగా కాలక్రమేణా కొత్త పాలనను మరింత ఆకర్షణీయంగా మార్చడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఆ విషయంలో కేంద్ర బడ్జెట్ 2025 ఈ దిశలో ఒక ప్రధాన మలుపుగా నిలిచింది. 2025 కేంద్ర బడ్జెట్?లో కొత్త పన్ను విధానంలో సంవత్సరానికి రూ. 12 లక్షల వరకు ఆదాయం పన్ను రహితంగా ఉంటుందని ప్రకటించడం ద్వారా ప్రభుత్వం మధ్యతరగతికి భారీ ఉపశమనం కల్పించింది. దానితో పాటు పన్ను స్లాబ్?లను సవరించడం ద్వారా ప్రాథమిక మినహాయింపు పరిమితిని రూ. 4 లక్షలకు పెంచారు. అదనంగా జీతం పొందే వ్యక్తులకు ప్రామాణిక మినహాయింపును ఇప్పటికే రూ. 75,000కి పెంచారు, ఇది జీతం పొందే తరగతికి ప్రత్యక్ష ఉపశమనం అందిస్తుంది.

**ఏప్రిల్ 1 నుండి..**

బడ్జెట్ 2026తో పాటు వచ్చే అవకాశం ఉన్న ఒక ముఖ్యమైన మార్పు ఏమిటంటే.. ఆదాయపు పన్ను చట్టం 2025, ఏప్రిల్ 1 నుండి అమల్లోకి రానుంది. ఇది దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం 1961 స్థానాన్ని భర్తీ చేయనుంది.

## 500 కి.మీ కంటే ఎక్కువ రేంజ్.. టయోటా నుంచి కొత్త ఎలక్ట్రిక్ కారు!




క్యాబిన్ లేఅవుట్, ఫీచర్లు ఈ-విటారా మాదిరిగానే ఉంటాయి. టయోటా అర్బన్ క్రూయిజర్ ఈ ఫీచర్స్?తో వస్తుందని భావిస్తున్నారు. 10.1-అంగుళాల టచ్?స్క్రీన్ ఇన్ఫోటైన్?మెంట్ సిస్టమ్, వైర్?లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్?ప్లే, 10.25-అంగుళాల డిజిటల్ డ్రైవర్ డిస్?ప్లే.. టయోటా అర్బన్ క్రూయిజర్ జు౦ భారతదేశంలో జనవరి 19, 2026 నుండి అందుబాటులోకి రానుంది. ఇది టయోటా సిగ్నేచర్ స్టైలింగ్?ను ప్రతిబింబించేలా కొన్ని కాస్మెటిక్ మార్పులతో రీబ్యాడ్జ్ చేసిన మారుతి సుజుకి ఇ విటారా. ఇది మిడ్-సైజ్ ఎలక్ట్రిక్ ాఖు౦ విభాగంలో మహీంద్రా దీజు 6, హ్యుందాయ్ క్రెటా ఎలక్ట్రిక్, లతో నేరుగా పోటీపడుతుంది. రాబోయే రోజుల్లో ధరలు ప్రకటించనున్నప్పటికీ, ఎలక్ట్రిక్ వాహనం బేస్ వేరియంట్ ధర దాదాపు రూ.21 లక్షలు, టాప్ వేరియంట్ ధర దాదాపు రూ.26 లక్షలు (ఎక్స్-షోరూమ్) ఉంటుందని అంచనా. అధికారిక పవర్?ట్రెయిన్ స్పెసిఫికేషన్లు, ఫీచర్లు, ఇతర వివరాలు ప్రస్తుతం రహస్యంగా ఉన్నాయి. అయితే కొత్త టయోటా ఎలక్ట్రిక్ ాఖు౦ వ-ఎఖుథీు లాగానే 49ెఔష్ట్ర, 61ెఔష్ట్ర బ్యాటరీ ప్యాక్?లను ఉపయోగించే అవకాశం ఉంది. రెండు బ్యాటరీలు ఫ్రంట్-యాక్సిల్ మౌంటెడ్ ఎలక్ట్రిక్ మోటారుతో జత చేస్తుంది. చిన్న బ్యాటరీ ప్యాక్ గరిష్టంగా 144 శక్తిని ఉత్పత్తి చేస్తుంది. పెద్దది 174 శక్తిని ఉత్పత్తి చేస్తుంది. టయోటా అర్బన్ క్రూయిజర్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 500ె౨ కంటే ఎక్కువ డ్రైవింగ్ రేంజ్?ను అందిస్తుందని భావిస్తున్నారు.

**అద్భుతమైన డిజైన్:**

కొత్త టయోటా ఎలక్ట్రిక్ ాఖు౦లో ఋ=ాలతో కూడిన హెడ్?లైట్లు, మధ్యలో టయోటా సిగ్నేచర్ బ్యాడ్జ్?తో కూడిన మందపాటి నలుపు ట్రిమ్ ఉంటుందని తాజా టీజర్ ధృవీకరిస్తుంది. చివరి వేరియంట్ గత సంవత్సరం ఇండియా మొబిలిటీ షోలో ప్రదర్శించిన దాదాపు పూర్తి మోడల్?ను పోలి ఉంటుంది.

**కారులో శక్తివంతమైన ఫీచర్లు :**

క్యాబిన్ లేఅవుట్, ఫీచర్లు ఈ-విటారా మాదిరిగానే ఉంటాయి. టయోటా అర్బన్ క్రూయిజర్ జు౦ ఈ ఫీచర్స్?తోచవతీతీచ వస్తుందని భావిస్తున్నారు. 10.1-అంగుళాల టచ్?స్క్రీన్ ఇన్ఫోటైన్?మెంట్ సిస్టమ్, వైర్?లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్?ప్లే, 10.25-అంగుళాల డిజిటల్ డ్రైవర్ డిస్?ప్లే, ఇన్ఫినిటీ సౌండ్ సిస్టమ్, వైర్?లెస్ ఫోన్ ఛార్జర్, గ్లాస్ రూఫ్, లెవల్ 2 ఏడు ఎయిర్?బ్యాగులు, ముందు, వెనుక పార్కింగ్ సెన్సార్లు, బ్లైండ్?స్పాట్ మానిటర్?తో కూడిన 360-డిగ్రీ కెమెరా, ఆటో హోల్డ్?తో కూడిన ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్.

## ఈ 4 ప్రభుత్వ బ్యాంకుల్లో కారు కోసం చౌకైన రుణాలు.. నాలుగేళ్లకు రూ.12 లక్షల రుణానికి EMI ఎంత?




దీఖఅ౨ ఝుతీ ాశీఖఅ: చాలా మందికి కారు కొనాలనే కల ఉంటుంది. కానీ అందరికి సాధ్యం కాకపోవచ్చు. ఎందుకంటే దగ్గర తగినంత డబ్బు లేకపోవడం. మీరు కారు కొనాలంటే ప్లాన్ చేస్తుంటే ఈ నాలుగు ప్రభుత్వ బ్యాంకులుతక్కువ వడ్డీకే రుణాలు అందిస్తున్నాయి.. మీరు కొత్త కారు కొనడానికి రూ.12 లక్షల రుణం తీసుకోవాలని ప్లాన్ చేస్తుంటే, అలాగే అతి తక్కువ జువీ× రేట్లు ఉండాలనుకుంటే కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు ఇప్పటికీ అత్యంత ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను అందిస్తున్నాయి. అనేక ప్రధాన ప్రభుత్వ రంగ బ్యాంకులు జనవరి 2026లో 7.40% నుండి ప్రారంభమయ్యే పోటీ కార్ లోన్ వడ్డీ రేట్లను అందించాయి. ముఖ్యంగా మంచి క్రెడిట్ స్కోర్?లు ఉన్న కస్టమర్లకు. ఈ తక్కువ వడ్డీ రేటు మీ నెలవారీ జువీ×ని తగ్గించడమే కాకుండా మీ మొత్తం వడ్డీ చెల్లింపును గణనీయంగా తగ్గిస్తుంది. ఈ బ్యాంకుల నుండి ప్రస్తుత రేట్లను తెలుసుకుందాం.

**ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్:**

ప్రభుత్వ రంగ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ప్రస్తుతం సంవత్సరానికి 7.60 శాతం వడ్డీ రేటుతో కొత్త కారు రుణాన్ని అందిస్తోంది. ఈ రుణాన్ని 84 సమాన నెలవారీ వాయిదాలలో తిరిగి చెల్లించవచ్చు. ఈ రుణం జీవిత భాగస్వాములు, కొడుకులు, కుమార్తెలు, తండ్రులు, తల్లులకు అందుబాటులో ఉంది. (తండ్రి, తల్లి ఆదాయాన్ని జోడించి రుణం తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని నిర్ణయించవచ్చు).

**కెనరా బ్యాంకు:**

మీరు కెనరా బ్యాంక్ నుండి వాహన రుణం కోసం చూస్తున్నట్లయితే మీకు 7.95% వార్షిక వడ్డీకి కారు రుణం అందిస్తోంది. ఈ బ్యాంక్ నుండి కారు రుణాలపై గరిష్ట పరిమితి లేదు. కొత్త వాహనాలకు 90% వరకు ఫైనాన్సింగ్ అందుబాటులో ఉంది. ముందస్తు చెల్లింపు జరిమానా లేదు. అంతేకాకుండా సెకండ్? హ్యాండ్? వాహనాలకు ఫైనాన్సింగ్ అందుబాటులో ఉంది.

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా:**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా ప్రస్తుతం 7.50 శాతం నుండి ప్రారంభమయ్యే వడ్డీ రేటుకు కార్ లోన్?లను అందిస్తోంది. మీకు అద్భుతమైన జ×దీ×ూ స్కోరు ఉంటే, ఇతర అర్హత ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే మీరు ఈ సరసమైన రేటుకు కార్ లోన్ పొందవచ్చు. కొత్త ఫోర్ వీలర్ కొనుగోలు చేయడానికి రుణాల కోసం, మీరు ప్రాసెసింగ్ ఫీజుగా ఫ్లాట్ రూ.1,000, +ూ౨ చెల్లించాలి.

**బ్యాంక్ ఆఫ్ ఇండియా:**

ప్రభుత్వ రంగ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రస్తుతం కొత్త కార్ల కొనుగోళ్లకు 7.60% నుండి ప్రారంభమయ్యే వడ్డీ రేటుతో రుణాలను అందిస్తోంది. వడ్డీ రేటు రోజువారీ తగ్గింపు బ్యాలెన్స్ ఆధారంగా లెక్కిస్తారు. మీరు రుణ మొత్తంలో 0.25 శాతం వరకు ప్రాసెసింగ్ రుసుము చెల్లించాల్సి రావచ్చు. ఇది రూ.2,500 నుండి రూ.10,000 వరకు ఉంటుంది. మీరు ఎలక్ట్రిక్ వాహనాన్ని కొనుగోలు చేస్తుంటే వర్తించే ప్రాసెసింగ్ రుసుముపై మీకు 50% తగ్గింపు లభిస్తుందని బ్యాంకు తెలిపింది.

**4 సంవత్సరాలకు రూ. 12 లక్షల** EMI:

మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి 4 సంవత్సరాల కాలానికి 7.50 శాతం ప్రారంభ వడ్డీ రేటుతో కారు రుణం తీసుకుంటే మీ నెలవారీ జువీ× రూ.29,014.68 అవుతుంది. ఈ లెక్కింపు ఆధారంగా మీరు ఈ రుణంపై వడ్డీగా రూ.1,92,704.75 చెల్లిస్తారు, ఫలితంగా బ్యాంకుకు మొత్తం రూ.13,92,704.75 చెల్లిస్తారు.

## మీరు నెలకు రూ.2000 డిపాజిట్? చేస్తే మెచ్యూరిటీ తర్వాత ఎంత వస్తుందో తెలుసా?




ఈ పథకం కింద అనేక వర్గాల వ్యక్తులు ఖాతాను తెరవవచ్చు. పెద్దలతో పాటు 10 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న మైనర్లు కూడా వారి స్వంత పేరుతో ఖాతాను తెరవవచ్చు. ఉమ్మడి ఖాతాలు కూడా అందుబాటులో ఉన్నాయి.. పోస్ట్ ఆఫీస్ సాధారణ ప్రజల కోసం అనేక చిన్న పొదుపు పథకాలను అందిస్తుంది. వాటిలో ముఖ్యమైనది నేషనల్ సేవింగ్స్ రికరింగ్ డిపాజిట్ ఖాతా. భారత ప్రభుత్వం మద్దతుతో ఈ పోస్ట్ ఆఫీస్ =ఋ పథకం క్రమశిక్షణ కలిగిన, సురక్షితమైన పొదుపు ఎంపిక. ఇది హామీ ఇచ్చిన రాబడిని అందిస్తుంది. మీరు తక్కువ మొత్తంతో పెట్టుబడి పెట్టడం ప్రారంభించవచ్చు. అలాగే కొంతకాలం పాటు గణనీయమైన మూలధనాన్ని నిర్మించవచ్చు.

**ఆ పథకం ఏమిటి?**

పోస్ట్ ఆఫీస్ ఆర్?డీ పథకం అనేది నెలవారీ పెట్టుబడి పథకం. దీనిలో మీరు ప్రతి నెలా 5 సంవత్సరాల (60 నెలలు) కాలానికి స్థిర మొత్తాన్ని జమ చేస్తారు. ఈ డిపాజిట్ త్రైమాసిక చక్రవడ్డీని సంపాదిస్తుంది. తక్కువ-రిస్క్, స్థిరమైన రాబడిని కోరుకునే వారికి ఇది మంచి ఎంపిక. ఈ పథకం మార్కెట్-లింక్డ్ కాదు. అందుకే ఇది స్టాక్ మార్కెట్ హెచ్చుతగ్గుల ద్వారా ప్రభావితం కాదు. చీ=×లు (నాన్-రెసిడెంట్ ఇండియన్స్) ప్రస్తుతం ఈ పథకం కింద ఖాతాలను తెరవడానికి అనుమతి ఉందని గుర్తుంచుకోండి.

**పథకం ముఖ్య లక్షణాలు:**

పోస్ట్ ఆఫీస్ ఆర్?డీ పథకం ప్రస్తుతం సంవత్సరానికి 6.7% వడ్డీ రేటును అందిస్తుంది (త్రైమాసికంగా కలిపి). పెట్టుబడి కాలం 5 సంవత్సరాలు (60 నెలలు). మీరు నెలకు రూ.100తో (రూ.10 గుణిజాలలో) పెట్టుబడి పెట్టడం ప్రారంభించవచ్చు. గరిష్ట మొత్తం పరిమితి లేదు. మీరు నగదు, చెక్ లేదా ఆన్?లైన్ బదిలీ ద్వారా డబ్బును డిపాజిట్ చేయవచ్చు. ఇంకా మీరు ఒకేసారి 5 సంవత్సరాల వరకు వాయిదాల చెల్లింపులు చేయవచ్చు. మీరు మీ పొదుపు ఖాతాను కూడా లింక్ చేయవచ్చు. మీ నెలవారీ వాయిదాను స్వయంచాలకంగా డెబిట్? అవుతుంది.

**పోస్ట్ ఆఫీస్ ఆర్?డీ ఖాతాను ఎవరు తెరవగలరు?**

ఈ పథకం కింద అనేక వర్గాల వ్యక్తులు ఖాతాను తెరవవచ్చు. పెద్దలతో పాటు 10 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న మైనర్లు కూడా వారి స్వంత పేరుతో ఖాతాను తెరవవచ్చు. ఉమ్మడి ఖాతాలు కూడా అందుబాటులో ఉన్నాయి.

**నెలకు రూ.2000 పెట్టుబడి పెట్టడం వల్ల వచ్చే రాబడి:**

పోస్ట్ ఆఫీస్ =ఋలపై వడ్డీ త్రైమాసికానికి ఒకసారి చక్రవడ్డీ అందుతుంది. అంటే ప్రతి మూడు నెలలకు వడ్డీ జోడించడంతో అసలు మొత్తం పెరుగుతుంది. మీరు 5 సంవత్సరాల పాటు ఈ పథకంలో నెలకు రూ.2,000 జమ చేస్తే, పోస్ట్ ఆఫీస్ =ఋ కాలిక్యులేటర్ ప్రకారం, మీరు చివరికి రూ.22,732 రాబడిని అందుకుంటారు. గణన ఆధారంగా మీరు 60 నెలల్లో మొత్తం రూ.1,20,000 కూడబెట్టుకుంటారు. అంటే మీరు చివరికి రూ.1,42,732 మొత్తం కార్పస్?ను అందుకుంటారు.

# బీఎస్ఎన్ఎల్ మళ్లీ తీసుకొచ్చింది.. కేవలం రూ. 1 కే నెలంతా అపరిమిత డేటా, కాల్స్.. ఈ అదిరిపోయే ఆఫర్ మీకోసమే!




తక్కువ ధరలో ఎక్కువ ప్రయోజనాలను కోరుకునే వారికి దీూచీూ ఫ్రీడమ్ ప్లాన్ ఒక అద్భుతమైన ఎంపిక. ఏప్రిల్ నెలాఖరు వరకు మాత్రమే సమయం ఉన్నందున, ఆసక్తి గల వారు వెంటనే తమ సమీప కేంద్రాలను సందర్శించడం ఉత్తమం.. ప్రస్తుతం టెలికాం రంగంలో పోటీ ఆకాశాన్ని తాకుతోంది. ప్రైవేట్ టెలికాం సంస్థలు రీఛార్జ్ ధరలను పెంచుతున్న తరుణంలో ప్రభుత్వ రంగ సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (దీూచీూ) సామాన్యులకు ఊరటనిచ్చే అద్భుతమైన ప్లాన్‌ను తీసుకువచ్చింది. గతంలో విశేష ఆదరణ పొందిన 'బీఎస్ఎన్ఎల్ ఫ్రీడమ్ ప్లాన్' ను సంస్థ మళ్లీ అందుబాటులోకి తెచ్చింది.బీఎస్ఎన్ఎల్ తెలంగాణ తన అధికారిక 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) ఖాతా ద్వారా ఈ సంచలన ఆఫర్‌ను ప్రకటించింది. ఈ ప్లాన్ విశేషం ఏమిటంటే, కేవలం రూ. 1 చెల్లిస్తే చాలు పూర్తి 30 రోజుల పాటు మీరు అపరిమిత సేవలను ఆస్వాదించవచ్చు. వినియోగదారులను ఆకట్టుకోవడమే లక్ష్యంగా దీూచీూ ఈ నిర్ణయం తీసుకుంది.పెట్రోల్, డీజిల్ ధరల బాదుడు.. ఒక్కసారిగా రూ. 25 పెరిగిన డీజిల్ ధర.. పెట్రోల్‌పై రూ.7.41..!

**ఈ ప్లాన్ ద్వారా లభించే ప్రయోజనాలు:**

**రూ. 1 ప్లాన్‌ను ఎంచుకున్న వారికి ఈ క్రింది ప్రయోజనాలు అందుతాయి:**

**అపరిమిత కాల్స్: ఏ నెట్‌వర్క్‌కైనా ఉచితంగా అపరిమిత వాయిస్ కాల్స్ చేసుకోవచ్చు.**

**డేటా: ప్రతిరోజూ 2+B హై-స్పీడ్ డేటా లభిస్తుంది.**

**ఎస్సెమ్మెస్‌లు: రోజుకు 100 ూమీాలు ఉచితం.**

**వాలిడిటీ: ఈ ప్లాన్ గడువు 30 రోజులు.**

ఉచిత సిమ్: ఈ ఆఫర్‌లో భాగంగా కొత్త వినియోగదారులకు సిమ్ కార్డు కూడా ఉచితంగా అందజేస్తారు.

### ఎవరికి వర్తిస్తుంది?

ఈ ఆఫర్ అందరికీ అందుబాటులో లేదు. కేవలం కొత్త వినియోగదారులకు (చీవఙ జబర్‌శీఎవతీం) మాత్రమే ఈ సమ్మర్ స్పెషల్ ఆఫర్ వర్తిస్తుందని దీూచీూ స్పష్టం చేసింది. మీరు కొత్తగా దీూచీూ నెట్‌వర్క్‌లోకి చేరాలనుకుంటే ఇది ఒక సువర్ణావకాశం.

### గడువు ఎప్పటి వరకు?

ఈ 'ఫ్రీడమ్ ప్లాన్' పరిమిత కాలం పాటు మాత్రమే అందుబాటులో ఉంటుంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, ఈ ఆఫర్ ఏప్రిల్ 30, 2026 వరకు మాత్రమే అమల్లో ఉంటుంది.

### ఆఫర్‌ను ఎలా పొందాలి?

ఈ క్రేజీ ఆఫర్‌ను సొంతం చేసుకోవాలనుకునే వారు తమకు సమీపంలోని బీఎస్ఎన్ఎల్ సర్వీస్ సెంటర్ (జూజ) లేదా అధీకృత రిటైలర్‌ను సంప్రదించాల్సి ఉంటుంది. అక్కడ మీరు మీ వివరాలను అందించి రూ. 1 కే కొత్త కనెక్షన్ పొందవచ్చు. తక్కువ ధరలో ఎక్కువ ప్రయోజనాలను కోరుకునే వారికి దీూచీూ ఫ్రీడమ్ ప్లాన్ ఒక అద్భుతమైన ఎంపిక. ఏప్రిల్ నెలాఖరు వరకు మాత్రమే సమయం ఉన్నందున, ఆసక్తి గల వారు వెంటనే తమ సమీప కేంద్రాలను సందర్శించడం ఉత్తమం.

# రూ. 60 లక్షల హోమ్ లోన్ 10 ఏళ్లలో ఇలా ఈజీగా తీర్చేయొచ్చు.. టెన్షన్‌తో పన్లేదిక







సొంతింటి కలను నెరవేర్చుకోవడానికి సామాన్యులు తమ తాహతకు మించి హోం లోన్ తీసుకుని మరి ఇల్లు కొనుగోలు చేస్తారు. అయితే తలనొప్పిగా మారిన గృహ రుణాన్ని త్వరగా ఎలా తీర్చాలో.. వడ్డీని ఎలా ఆదా చేయాలో ఇప్పుడు తెలుసుకోండి. ఆ వివరాలు ఇలా.. సొంతంగా ఇల్లు కొనుగోలు చేయడం అనేది ఎంతోమంది జీవితకాలం కల. ఈ కలను నిజం చేసుకోవడానికి చాలామంది గృహ రుణాలు తీసుకుంటారు. అయితే, ఈ రుణ భారం కొన్నిసార్లు దశాబ్దాల పాటు వెంటాడవచ్చు. మరి గృహ రుణాలను సమర్థవంతంగా, తొందరగా ఎలా పూర్తి చేయాలో.. వడ్డీ మొత్తాన్ని గణనీయంగా ఎలా ఆదా చేయాలో ఇప్పుడు తెలుసుకోండి. 25 సంవత్సరాల గృహ రుణాన్ని కేవలం 10 సంవత్సరాలలోపు ఎలా ముగించవచ్చో బిజినెస్ నిపుణులు చెప్పారు. సాధారణంగా, 75 లక్షల రూపాయల గృహ రుణం 8 శాతం వడ్డీ రేటుతో 25 సంవత్సరాలకు తీసుకున్నప్పుడు, నెలవారీ ఈఎంఐ దాదాపు రూ. 58 వేలు అవుతుంది. ఈ టెన్యూర్‌లో వడ్డీ రూపంలోనే దాదాపు రూ. 98 లక్షలు చెల్లించాల్సి వస్తుంది. ఇది అసలు లోన్ మొత్తం కంటే ఎక్కువ. మరి వడ్డీని ఎలా తగ్గించుకుంటూ వెళ్లాలంటే.. లోన్ స్టార్ట్ అయిన మొదటి నెలల్లో జువీ×లో అధిక భాగం వడ్డీకే వెళుతుంది. ప్రిన్సిపల్ మొత్తానికి చాలా తక్కువ మొత్తం జమ అవుతుంది. ఉదాహరణకు, మొదటి నెలలో 58,000 రూపాయల జువీ×లో 50,000 రూపాయలు వడ్డీకి, కేవలం 7,886 రూపాయలు మాత్రమే ప్రిన్సిపల్‌కు వెళుతుంది.

### ఈ అధిక వడ్డీ భారాన్ని తగ్గించడానికి మూడు రూల్స్ ఇలా..

1. ప్రతి సంవత్సరం ఒక అదనపు జువీ× చెల్లించడం:

ప్రతి 12 నెలల తర్వాత 13వ నెలలో ఒక అదనపు జువీ×(అంటే ఒక నెలలో రెండు జువీ×ం) చెల్లించడం ద్వారా గణనీయమైన ప్రయోజనం ఉంటుంది. ఈ వ్యూహంతో, 98 లక్షల రూపాయల వడ్డీ సుమారు 76-77 లక్షల రూపాయలకు తగ్గుతుంది. అంటే దాదాపు 12 లక్షల రూపాయలు ఆదా అవుతాయి. రుణ కాలపరిమితి 25 సంవత్సరాల నుంచి 20 సంవత్సరాల 3 నెలలకు (243 నెలలు) తగ్గుతుంది. ఇది ఐదు సంవత్సరాల ఆదాకు సమానం. ఏటా జీతాలు పెరిగినందున, ద్రవ్యోల్బణం కారణంగా స్థిరమైన జువీ× భారం తగ్గుతుంది. కాబట్టి, ఒక అదనపు జువీ× చెల్లించడం అనేది దీర్ఘకాలంలో పెద్ద భారం అనిపించదు.

2. ప్రతి సంవత్సరం రెండు అదనపు జువీ×ం చెల్లించడం:

ఇంకా ఎక్కువ ఆదా చేయాలనుకుంటే, ప్రతి సంవత్సరం రెండు అదనపు జువీ×ం చెల్లించడం మంచిది. దీని వల్ల 98 లక్షల వడ్డీ 64 లక్షల రూపాయలకు తగ్గుతుంది. అంటే 34 లక్షల రూపాయల భారీ మొత్తం ఆదా అవుతుంది. లోన్ కాలపరిమితి 15 నుండి 16 సంవత్సరాలకు(207 నెలలు) తగ్గుతుంది. ఇది దాదాపు 9-10 సంవత్సరాల ఆదాకు సమానం. ఈ విధంగా, ఇంటి లోన్ త్వరగా తీరడమే కాకుండా, మిగిలిన డబ్బును ఇతర పెట్టుబడులకు ఉపయోగించుకోవచ్చు.

3. ప్రతి సంవత్సరం జువీ× మొత్తాన్ని 10 శాతం పెంచడం:

EMI మొత్తాన్ని ప్రతి సంవత్సరం 5 శాతం లేదా 10 శాతం పెంచుకుంటూ వెళ్లడం మరో మంచి పద్ధతి. ఉదాహరణకు, మొదటి 12 నెలలు 58,000 రూపాయలు చెల్లించి, ఆ తర్వాత ప్రతి సంవత్సరం జువీ×ని 10 శాతం పెంచుకుంటే, లోన్ కేవలం 116 నెలల్లో, అంటే సుమారు 9.5 సంవత్సరాలలో పూర్తవుతుంది. ఇది 25 సంవత్సరాల లోన్‌ను 10 సంవత్సరాలలోపు తీర్చాలనే కలను నిజం చేస్తుంది.

# డీమార్ట్‌కు వెళ్లేవాళ్లకు ఈ విషయం తెలిస్తే అవాక్కవుతారు.. రాధాకిషన్ దమానీనా మజాకా..!




ఒక చిన్న కిరాణా దుకాణంలా మొదలై, నేడు భారతదేశంలోని అతిపెద్ద రిటైల్ సామ్రాజ్యాల్లో ఒకటిగా ఎదగడానికి కారణం రాధాకిషన్ దమానీ క్రమశిక్షణతో కూడిన వ్యాపార శైలి, కస్టమర్లకు "తక్కువ ధర" అనే నమ్మకాన్ని కలిగించడం. అయితే డీమార్ట్ కువెళ్లే వాళ్లకు ఈ విషయం తెలిస్తే అవాక్కవుతారు..ఐ-మ్ఘితీ: భారతదేశంలో రిటైల్ రంగం అనగానే అందరికీ గుర్తొచ్చే పేరు డీమార్ట్ (ఐ-మ్ఘితీ). సామాన్యుడికి తక్కువ ధరకే నాణ్యమైన సరుకులను అందిస్తూ అంచలంచెలుగా ఎదిగిన ఈ సంస్థ. తాజాగా ఒక భారీ మైలురాయిని అధిగమించింది. దేశవ్యాప్తంగా తన 500వ స్టోర్‌ను ప్రారంభించి సరికొత్త చరిత్ర సృష్టించింది.

### 24 ఏళ్ల అద్భుత ప్రస్థానం

అవెన్యూ సూపర్‌మార్ట్స్ లిమిటెడ్ కంపెనీ కింద ప్రముఖ వ్యాపారవేత్త రాధాకిషన్ దమానీ 2002లో ముంబైలోని పొవాయ్‌లో మొదటి డీమార్ట్ స్టోర్‌ను ప్రారంభించారు. కేవలం ఒకే ఒక స్టోర్‌తో మొదలైన ఈ ప్రయాణం.. ఇప్పుడు 500 స్టోర్లకు చేరుకోవడం విశేషం. ఈ 24 ఏళ్ల కాలంలో డీమార్ట్ తన వినియోగదారుల నమ్మకాన్ని ఏమాత్రం కోల్పోకుండా నిలకడగా వృద్ధి చెందుతూ వచ్చింది.

### విజయ రహస్యం: తక్కువ ధరఎక్కువ ఆదా:

డీమార్ట్ సక్సెస్ కావడానికి ప్రధాన కారణం వారి 'లో కాస్ట్' మోడల్.

భారీ డిస్కౌంట్లు: ఎంఆర్‌పి కంటే తక్కువ ధరకే వస్తువులను విక్రయించడం డీమార్ట్ ప్రత్యేకత. స్వంత ప్రాంగణాలు: చాలా వరకు స్టోర్లను అద్దెకు తీసుకోకుండా, సొంతంగా కొనుగోలు చేయడం వల్ల అద్దె ఖర్చులు తగ్గి ఆ లాభాన్ని కస్టమర్లకు డిస్కౌంట్ల రూపంలో అందిస్తారు. పేమెంట్ సిస్టమ్: సప్లయర్లకు వెంటనే నగదు చెల్లించడం ద్వారా వారి వద్ద నుండి తక్కువ ధరకు సరుకులను సేకరిస్తారు. విస్తరణ, ఉపాధి: మహారాష్ట్రలో ప్రారంభమైన డీమార్ట్, ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గుజరాత్, మధ్యప్రదేశ్ వంటి అనేక రాష్ట్రాల్లో విస్తరించింది. 500 స్టోర్ల మైలురాయిని చేరుకోవడం ద్వారా వేలాది మందికి నేరుగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలను కల్పిస్తోంది.

### భవిష్యత్తు ప్రణాళికలు:

కేవలం ఫిజికల్ స్టోర్స్ మాత్రమే కాకుండా, 'డీమార్ట్ రెడీ' (D-Mart Ready) ద్వారా ఆన్‌లైన్ రంగంలో కూడా తన ముద్ర వేస్తోంది. రాబోయే రోజుల్లో టైర్-2, టైర్-3 నగరాల్లో కూడా భారీగా స్టోర్లను ఏర్పాటు చేసేందుకు సంస్థ సిద్ధమవుతోంది. ఒక చిన్న కిరాణా దుకాణంలా మొదలై, నేడు భారతదేశంలోని అతిపెద్ద రిటైల్ సామ్రాజ్యాల్లో ఒకటిగా ఎదగడానికి కారణం రాధాకిషన్ దమానీ క్రమశిక్షణతో కూడిన వ్యాపార శైలి, కస్టమర్లకు "తక్కువ ధర" అనే నమ్మకాన్ని కలిగించడం. డీ-మార్ట్ ఒకేసారి దేశమంతా స్టోర్లు తెరవదు. మొదట ఒక ప్రాంతాన్ని (ఉదాహరణకు ముంబై లేదా హైదరాబాద్) ఎంచుకుని, అక్కడ ఒక స్టోర్ విజయవంతం అయ్యాక, దానికి దగ్గరలోనే మరిన్ని స్టోర్లు తెరుస్తుంది. దీనివల్ల ట్రాన్స్‌పోర్ట్, సప్లై చైన్ ఖర్చులు బాగా తగ్గుతాయి. అలాగే సేల్ ముఖ్యం: ఇతర సూపర్ మార్కెట్లు కంపెనీల నుండి "షెల్ఫ్ స్పేస్" (వస్తువులను ముందు ఉంచడానికి) కోసం డబ్బులు తీసుకుంటాయి. కానీ డీ-మార్ట్ అలాంటివి తీసుకోదు. ఏ వస్తువు కస్టమర్లకు తక్కువ ధరకు వస్తుందో, ఏది ఎక్కువగా అమ్ముడవుతుందో దానికే ప్రాధాన్యత ఇస్తుంది.

# పసిడి ప్రేమికులకు శుభవార్త.. ఏకంగా రూ.54,686 వరకు పడిపోయిన బంగారం ధర.. ఇంకా తగ్గుతుందా?









బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు చోటు చేసుకుంటున్నాయి. ఒకనొక సమయంలో తులం బంగారం ధర ఏకంగా 2 లక్షల వరకు వెళ్లగా, ప్రస్తుతం 25 శాతం వరకు దిగి వచ్చింది. ప్రస్తుతం బంగారం ధరలు దిగి రావడం శుభవార్తే అయినప్పటికీ రానున్న రోజుల్లో ధరలు మరింతగా పెరుగుతాయా? అనే సందేహంలో ఉన్నారు వినియోగదారులు..

గత కొంతకాలంగా ఆకాశాన్నంటుతున్న బంగారం ధరలు ఒక్కసారిగా దిగివస్తున్నాయి. పెట్టుబడిదారులు, సామాన్యులకు ఇది ఊరటనిచ్చే అంశం. తన గరిష్ట ధర (ఝశ్రీశ్రీ-అవఎ ఎఱస్త్రష) తో పోల్చుకుంటే బంగారం ధరలో గణనీయమైన మార్పులు కనిపిస్తున్నాయి.

**1 / 5**

అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం, దేశీయంగా డిమాండ్ తగ్గడం వల్ల బంగారం ధరలు పతనమయ్యాయి. గతంలో నమోదైన గరిష్ట స్థాయిలతో పోలిస్తే, ప్రస్తుతం ధరలు సామాన్యులకు అందుబాటులోకి వచ్చే దిశగా అడుగులు వేస్తున్నాయి. గరిష్ట ధరల నుండి సుమారు ఒక భారీ మొత్తంలో తగ్గుదల నమోదైనట్లు మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం 22 క్యారెట్ల, 24 క్యారెట్ల బంగారం ధరలు ప్రధాన నగరాల్లో స్థిరంగా ఉన్నప్పటికీ, గత నెలతో పోలిస్తే తగ్గుముఖం పట్టాయి.

**2 / 5**

ధరలు తగ్గడానికి ప్రధాన కారణాలు: అంతర్జాతీయ మార్కెట్: ప్రపంచవ్యాప్తంగా డాలర్ విలువ పెరగడం వల్ల బంగారంపై ఒత్తిడి పెరిగి ధరలు తగ్గుతున్నాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తీసుకునే నిర్ణయాలు బంగారం ధరలపై నేరుగా ప్రభావాన్ని చూపిస్తున్నాయి. అలాగే పెళ్లిళ్ల సీజన్ ముగియడం లేదా డిమాండ్ తగ్గడం వల్ల కూడా మార్కెట్లో ధరలు నియంత్రణలో ఉంటున్నాయి.

**3 / 5**

ఇదిలా ఉండగా, యుద్ధం ప్రారంభం కావడానికి ముందు బంగారం ధర చాలా ఎక్కువగా ఉండేది. ఒకానొక సమయంలో బంగారం ధర ఎంతగా పెరిగిందంటే అది సామాన్యుడికి అందుబాటులో లేకుండా పోయింది. సోమవారం (ఏప్రిల్ 6)న 10 గ్రాముల బంగారం ధర రూ. 1,50,000 వరకు ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, భవిష్యత్తులో బంగారం ధర మరింత తగ్గే



అవకాశం ఉంది.

**4 / 5**

ఇప్పుడు మీరు బంగారం ధర సర్వకాలిక గరిష్ఠ స్థాయిని చూస్తే, బంగారం ఎంత చౌకగా మారిందో మీకు అర్థమవుతుంది. ఒకనొక సమయంలో అంటే గతంలో బంగారం ధర గరిష్ఠ స్థాయి 10 గ్రాములకు రూ. 2,02,984 వరకు వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. కానీ ఇప్పుడు చూస్తే, బంగారం దాని గరిష్ఠ స్థాయితో పోలిస్తే ఏకంగా 25 శాతం చౌకగా మారింది. గణాంకాల ప్రకారం, బంగారం దాని సర్వకాలీన గరిష్ఠ స్థాయితో పోలిస్తే ప్రతి 10 గ్రాములకు ఏకంగా రూ. 54,686 వరకు పడిపోయింది. ఇక దేశీయంగా ఏప్రిల్ 6వ తేదీన రాత్రి 11 గంటల సమయానికి తులం బంగారం ధరపై 270 రూపాయల వరకు తగ్గి రూ.1,50,660కి కి చేరుకుంది.

# జియో సంచలనం.. రూ. 339కే నెలంతా అపరిమిత సేవలు.. రూ.35,000 విలువైన జెమిని ప్రో సబ్‌స్క్రిప్షన్ ఉచితం!










సాధారణంగా జియోలో రీఛార్జ్ చేయాలంటే 28 రోజుల వ్యాలిడిటీ ఉండే ప్లాన్స్‌తో మొదలవుతుంది. అయితే ఇప్పుడు చౌకైన ప్లాన్‌తోనే నెల మొత్తం అంటే 31 రోజుల పాటు వ్యాలిడిటీతో అందిస్తోంది. అంతేకాదు రూ.35,000 విలువైన జెమిని ప్రో సబ్‌స్క్రిప్షన్ ఉచితంగా అందిస్తోంది..

టెలికాం రంగంలో తనదైన ముద్ర వేస్తూ దూసుకుపోతున్న రిలయన్స్ జియో తన వినియోగదారుల కోసం మరో సంచలన ప్లాన్‌ను ప్రకటించింది. కేవలం తక్కువ ధరకే అపరిమిత డేటా, కాల్స్ అందించడమే కాకుండా, ఊహించని రీతిలో భారీ విలువైన డిజిటల్ సేవలను ఉచితంగా అందిస్తోంది.

**1 / 5**

రూ.339 ప్లాన్ విశేషాలు: సాధారణంగా నెలవారీ ప్లాన్లు 28 రోజుల వ్యాలిడిటీతో వస్తాయి. కానీ ఈ కొత్త ప్లాన్ పూర్తి క్యాలెండర్ నెల (31 రోజులు) పాటు అందుబాటులో ఉంటుంది. అంటే 28 రోజులకు బదులుగా నెలలో ఎన్ని రోజులు ఉంటే అన్ని రోజుల వ్యాలిడిటీ ఉంటుంది.

**2 / 5**

డేటా: ప్రతిరోజూ 1.5 +B హై-స్పీడ్ డేటా లభిస్తుంది. అలాగే ఏ నెట్‌వర్క్‌కైనా అపరిమిత వాయిస్ కాల్స్ (Unlimited Calls)




చేసుకోవచ్చు. ఇక ఎస్ఎంఎస్‌ల విషయానికొస్తే రోజుకు 100ూమీాలు ఉచితం. అంతేకాదు అదనంగా రూ.14.95 విలువైన టాక్ టైమ్ బ్యాలెన్స్ కూడా ఖాతాలో జమ అవుతుంది.

**3 / 5**

భారీ ఉచిత ఆఫర్లు: ఈ ప్లాన్ ధర తక్కువైనప్పటికీ, ఇందులో లభించే అదనపు ప్రయోజనాలు మాత్రం అత్యంత విలువైనవి. గూగుల్ జెమిని ప్రో సుమారు రూ. 35,100 విలువైన గూగుల్ జెమిని ప్రో సబ్‌స్క్రిప్షన్‌ను ఏకంగా 18 నెలల పాటు ఉచితంగా పొందవచ్చు. ఇది వినియోగదారులకు ఒక గొప్ప వార్త.

**4 / 5**




భారీ క్లౌడ్ స్టోరేజ్: మీ ఫోటోలు, వీడియోలు భద్రపరుచుకోవడానికి 5000 క్లౌడ్ స్టోరేజ్ సౌకర్యాన్ని జియో కల్పిస్తోంది. నానో బనానా అత్యాధునిక ఇమేజ్, క్రియేటివ్ టూల్ అయిన 'నానో బనానా' సేవలకు కూడా ఈ ప్లాన్ ద్వారా యాక్సెస్ లభిస్తుంది. అలాగే జియో టీవీ జియో ఏఐ క్లౌడ్ వంటి యాప్స్ ఉచితంగా వాడుకోవచ్చు. డేటా, కాలింగ్‌తో పాటు, ఏఐ సేవలను, భారీ స్టోరేజీని కోరుకునే వారికి ఈ రూ.339 ప్లాన్ ఒక వరం లాంటిది. ముఖ్యంగా విద్యార్థులు, టెక్ ప్రియులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు.

## నేడు ఢిల్లీ క్యాపిటల్స్‌తో సీఎస్‌కే ఢీ.. హ్యాట్రిక్ ఓటముల తర్వాత గెలుపు రుచి చూసేనా?

**ఐపీఎల్ 2026లో చెన్నై సూపర్ కింగ్స్ ప్రస్థానం చాలా దారుణంగా మొదలైంది. వరుసగా మూడు ఓటములతో పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో నిలిచింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో బ్యాలెన్స్ లోపించడం జట్టును దెబ్బతీస్తోంది.**




ఐపీఎల్ 2026 సీజన్ అత్యంత ఉత్కంఠభరిత దశకు చేరుకుంది. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ ప్రస్తుతం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటోంది. ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ ఓడిపోయి పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉన్న చెన్నైకి.. నేడు (శనివారం) ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరగబోయే మ్యాచ్ డూ ఆర్ డై సమస్యగా మారింది. హోమ్ గ్రౌండ్ చెపాక్‌లో జరగనున్న ఈ పోరులో గెలిచి మళ్ళీ ఫామ్ లోకి రావాలని రుతురాజ్ సేన పట్టుదలతో ఉంది. ఐపీఎల్ 2026లో చెన్నై సూపర్ కింగ్స్ ప్రస్థానం చాలా దారుణంగా మొదలైంది. వరుసగా మూడు ఓటములతో పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో నిలిచింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో బ్యాలెన్స్ లోపించడం జట్టును దెబ్బతీస్తోంది. ఒకవేళ నేటి మ్యాచ్ లో కూడా ఓడిపోతే, ప్లేఆఫ్స్ కు వెళ్లే అవకాశాలు చాలా క్లిష్టంగా మారుతాయి. అందుకే నేడు సొంత గడ్డపై జరిగే మ్యాచ్ లో ఎలాగైనా గెలవాలని కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ వ్యూహాలు రచిస్తున్నాడు. మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్ మూడు మ్యాచ్‌ల్లో రెండు గెలిచి మంచి ఊపు మీద ఉంది.

ధోనీ, బ్రెవిస్ రీఎంట్రీ

సిఎస్కే అభిమానులకు ఒక గొప్ప వార్త ఏంటంటే.. గత కొన్ని మ్యాచ్‌లుగా గాయం కారణంగా దూరమైన ఎంఎస్ ధోనీ, నేడు ఢిల్లీతో జరిగే మ్యాచ్ లో ఆడే అవకాశం ఉంది. అతను ఫిట్‌నెస్ టెస్ట్‌లో పాస్ అయితే నేరుగా బరిలోకి దిగుతాడు. ధోనీ వస్తే మైదానంలో ఉండే ఆ జోషే వేరు. అలాగే యువ సంచలనం డెవాల్డ్ బ్రెవిస్ కూడా పూర్తి ఫిట్‌నెస్ సాధించాడని, అతను ప్లేయింగ్ ఎలెవన్‌లో చేరితే బ్యాటింగ్ మరింత బలోపేతం అవుతుందని వార్తలు వస్తున్నాయి. సంజూ శాంసన్ వికెట్ కీపర్ బ్యాటర్‌గా జట్టును ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

హెడ్-టు-హెడ్ రికార్డులు :

ఐపీఎల్ చరిత్రలో చెన్నై, ఢిల్లీ జట్లు ఇప్పటివరకు 31 సార్లు తలపడ్డాయి. ఇందులో చెన్నై పూర్తి ఆధిపత్యం కనబరిచింది.

చెన్నై సూపర్ కింగ్స్ విజయాలు: 19 ఢిల్లీ క్యాపిటల్స్ విజయాలు: 12 చరిత్ర పరంగా చెన్నైకి అప్పర్ హ్యాండ్ ఉన్నప్పటికీ, ప్రస్తుత ఫామ్ పరంగా ఢిల్లీ బలంగా కనిపిస్తోంది. కెఎల్ రాహుల్ గత మ్యాచ్ లో 90 పరుగులతో అద్భుతమైన ఫామ్ లో ఉండగా, లుంగి ఎన్గిడి తన బౌలింగ్ తో బ్యాటర్లను వణికిస్తున్నాడు.

పిచ్ రిపోర్ట్, అంచనా

చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం (చెపాక్) ఈసారి బ్యాటర్లకు స్వర్గధామంలా మారింది. ఇటీవలే జింబాబ్వేపై భారత్ ఇక్కడ 250కి పైగా పరుగులు చేసింది. కొద్ది రోజుల క్రితం పంజాబ్ కింగ్స్ కూడా చెన్నై నిర్దేశించిన 200 పరుగుల భారీ లక్ష్యాన్ని ఇక్కడే ఛేదించింది. కాబట్టి ఈరోజు కూడా భారీ స్కోర్లు నమోదయ్యే అవకాశం ఉంది. టాస్ గెలిచిన జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుని, లక్ష్య ఛేదనకు మొగ్గు చూపవచ్చు. ప్రస్తుత పరిస్థితుల్లో ఢిల్లీ విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

## త్వరలో 12 జట్లతో టెస్ట్ ఛాంపియన్‌షిప్.. ఇకపై సింగిల్ టెస్ట్ సిరీస్‌లకు కూడా డబ్ల్యూటీసీ పాయింట్లు

**వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ లో త్వరలో భారీ మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఇప్పటివరకు కేవలం 9 జట్లకే పరిమితమైన ఈ మెగా టోర్నీని 12 జట్లకు విస్తరించేందుకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ కసరత్తు చేస్తోంది. తదుపరి సైకిల్ నుంచి ఆఫ్ఘనిస్తాన్, ఐర్లాండ్, జింబాబ్వే జట్లను కూడా ఈ ఛాంపియన్‌షిప్‌లో చేర్చే అవకాశం ఉంది.**




ప్రస్తుతం జరుగుతున్న వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో కేవలం 9 ప్రధాన జట్లు మాత్రమే తలపడుతున్నాయి. అయితే టెస్ట్ క్రికెట్‌ను ప్రపంచవ్యాప్తంగా మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి ఐసీసీ ఇప్పుడు 12 జట్ల మోడల్‌ను పరిశీలిస్తోంది. దీనివల్ల పూర్తిస్థాయి సభ్యత్వం ఉన్నప్పటికీ ఇప్పటివరకు డబ్ల్యూటీసీకి దూరంగా ఉన్న ఆఫ్ఘనిస్తాన్, ఐర్లాండ్, జింబాబ్వే జట్లకు ఈ ప్రతిష్టాత్మక లీగ్‌లో ఆడే అవకాశం లభిస్తుంది. న్యూజిలాండ్ మాజీ బ్యాటర్ రోజర్ ట్వోస్ నేతృత్వంలోని ఐసీసీ బృందం మే నెలలో ఈ మేరకు సిఫార్సులు చేసే అవకాశం ఉంది. ఇప్పటివరకు ఉన్న నిబంధనల ప్రకారం.. డబ్ల్యూటీసీలో కనీసం రెండు టెస్టులు ఉన్న సిరీస్‌లనే పరిగణనలోకి తీసుకుంటున్నారు. దీనివల్ల ఆర్థికంగా వెనుకబడిన క్రికెట్ బోర్డులకు ఒకే ఒక్క టెస్ట్ నిర్వహించడం నష్టదాయకంగా మారింది. కానీ కొత్త ప్రతిపాదన ప్రకారం, ఇకపై సింగిల్ టెస్ట్ మ్యాచ్ సిరీస్‌లు కూడా ఛాంపియన్‌షిప్‌లో భాగంగా మారుతాయి. దీనివల్ల పెద్ద జట్లు ఐర్లాండ్ లేదా ఆఫ్ఘనిస్తాన్ వంటి జట్లతో ఒక మ్యాచ్ ఆడినా, ఆ పాయింట్లు ఫైనల్ రేసులో లెక్కించబడతాయి. ఉదాహరణకు టీమిండియా ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లే ముందు ఐర్లాండ్‌లో ఆడే ఒకే ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా ఇకపై డబ్ల్యూటీసీ పాయింట్ల వేటలో కీలకం కానుంది. చిన్న జట్లతో టెస్టులు ఆడేందుకు పెద్ద దేశాలు ఆసక్తి చూపకపోవడానికి ప్రధాన కారణం వాటికి డబ్ల్యూటీసీ పాయింట్లు లేకపోవడమే. ఒకవేళ ఐసీసీ ఈ కొత్త రూల్‌ను అమలు చేస్తే.. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ వంటి జట్లు కూడా జింబాబ్వే లేదా అఫ్ఘాన్‌తో మ్యాచ్‌లు ఆడేందుకు ఉత్సాహం చూపిస్తాయి. ఇది చిన్న దేశాల్లోని క్రికెటర్లకు మంచి ఎక్స్‌పోజర్‌ను ఇస్తుంది. గతేడాది రెండు డివిజన్ల మోడల్‌ను ఐసీసీ పరిశీలించినప్పటికీ, కొన్ని దేశాలు అభ్యంతరం చెప్పడంతో ఇప్పుడు ఈ 12 జట్ల ఏకీకృత విధానాన్ని తీసుకువచ్చేలా కనిపిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా టీ20 లీగ్‌ల హవా పెరుగుతున్న తరుణంలో టెస్ట్ క్రికెట్‌ను బతికించుకోవడం ఐసీసీకి సవాలుగా మారింది. 12 జట్ల విస్తరణ వల్ల షెడ్యూలింగ్ పరంగా కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ, అన్ని జట్లకు సమాన అవకాశం కల్పించడం వల్ల ఈ ఫార్మాట్‌కు పునర్వైభవం వస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. వచ్చే నెలలో జరగబోయే ఐసీసీ సమావేశంలో ఈ ప్రతిపాదనలకు ఆమోద ముద్ర పడితే, టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయం మొదలవుతుంది.

## టాస్ ఓడిన హైదరాబాద్.. ప్లేయింగ్ 11లో కీలక మార్పులు.. ఎవరొచ్చారంటే?

**సన్‌రైజర్స్ హైదరాబాద్ జం పంజాబ్ కింగ్స్ ఈ సీజన్‌లో ఈ రెండు జట్ల మధ్య ఇది నాలుగో మ్యాచ్. పంజాబ్ మూడు మ్యాచ్‌లలో రెండింటిలో గెలిచింది. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన వారి చివరి మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. హైదరాబాద్ మూడు మ్యాచ్‌లలో రెండింటిలో ఓడిపోయి, ఒకదానిలో గెలిచింది.**

సన్‌రైజర్స్ హైదరాబాద్ జం పంజాబ్ కింగ్స్ ఈరోజు రెండు ఐపీఎల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. మొదటి మ్యాచ్ న్యూ చండీగఢ్‌లో పంజాబ్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య జరుగుతోంది. పంజాబ్ కింగ్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది.

ఇరు జట్లు:

పంజాబ్ కింగ్స్ (ప్లేయింగ్ ప్రియాంష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్(కీపర్), కూపర్ కొన్నోలీ, శ్రేయాస్ అయ్యర్(కెప్టెన్), శశాంక్ సింగ్, మార్కస్ స్టోయినిస్, మార్కో జాన్సెన్, జేవియర్ బార్ట్‌లెట్, విజయ్‌కుమార్ వైషాక్, అర్ష్‌దీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్. సన్‌రైజర్స్ హైదరాబాద్ (ప్లేయింగ్ ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ (కీపర్, కెప్టెన్), హెన్రిచ్ క్లాసెన్, సలీల్ అరోరా, అనికేత్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, హర్ష్ దూబే, శివంగ్ కుమార్, హర్షల్ పటేల్, ఎషాన్ మలింగ.

రెండు జట్ల ఇంపాక్ట్ ప్లేయర్లు వీరే:

సన్‌రైజర్స్ హైదరాబాద్: జయదేవ్ ఉనద్కత్, లియామ్ లివింగ్‌స్టోన్, శివమ్ మావి, ప్రఫుల్ హింగే, కమిందు మెండిస్. పంజాబ్ కింగ్స్: నేహాల్ వధేరా, విష్ణు వినోద్, సూర్యాంశ్ షెడ్గే, యష్ ఠాకూర్, హర్‌ప్రీత్ బ్రార్.

## IPLలో క్రికెట్ ఉండదు- అది బాలీవుడ్ సినిమా!'- RCB మాజీ స్టార్ సెన్సేషనల్ కామెంట్స్

**క్రికెట్ కాదు, బాలీవుడ్ హంగామా ఇంట్రెస్టింగ్ మ్యాచ్ లంటూ ఫారిన్ క్రికెటర్ సంచలన వ్యాఖ్యలు**



ఇండియన్ ప్రీమియర్ లీగ్ పై సౌతాఫ్రికా స్టార్ బ్యాటర్ రిలీ రొసో సెన్సేషనల్ కామెంట్స్ చేశాడు. పాకిస్థాన్ లో పాకిస్థాన్ సూపర్ లీగ్ తో పోలుస్తూ ఐపీఎల్ టోర్నమెంట్ బాలీవుడ్ సినిమాలాంటిది అని అన్నాడు. ఇక్కడ క్రికెట్ కంటే ఎక్కువ బాలీవుడ్ హంగామానే ఉంటుందని అని చెప్పాడు. అలాగే ఐపీఎల్ సుదీర్ఘంగా సాగే టోర్నమెంట్ అని, అదే పీఎస్ ఎల్ తొందరగా ముగిసిపోయే లీగ్ అని పేర్కొన్నాడు.

లాంగ్ ప్రాసెస్

ప్రస్తుతం రొసో పీఎస్ ఎల్ లో ఆడుతున్నాడు. ఇందులో క్వెట్టా గ్లాడియేటర్స్ జట్టుకు కెప్టెన్ గా వ్యవహరిస్తున్నాడు. రీసెంట్ గా రావల్పిండి మ్యాచ్ తో సమయంలో పీఎస్ ఎల్- ఐపీఎల్ మధ్య తేడా గురించి ప్రశ్నించగా తన అభిప్రాయం వ్యక్తం చేశాడు. ఈ క్రమంలోనే ఐపీఎల్‌లో ఆడటం అనేది ఒక సుదీర్ఘ ప్రక్రియ అని, అదే పాకిస్థాన్ టోర్నమెంట్ త్వరగా ముగుస్తుందని అన్నాడు. దీంతో పీఎస్ ఎల్ లో పోటీపడటం వల్ల జట్ల మధ్య ఉత్కంఠ మ్యాచ్ లు జరుగుతాయని రొసో పేర్కొన్నాడు. అంతేకాకుండా, ఐపీఎల్ లో పలు ఫ్రాంచైజీల మేనేజ్ మెంట్ లల్లో చాలామంది బాలీవుడ్ రంగానికి చెందినవారేనని, అందుకే ఈ లీగ్ నిజమైన క్రికెట్ ఆటలా కాకుండా, ఒక సినిమా మాదిరిగా కనిపిస్తుందని రొసో అభిప్రాయపడ్డాడు. 'ఐపీఎల్ టోర్నమెంట్ చాలా లాంగ్ ప్రాసెస్. అంతేకాకుండా అందులో ఓనర్లు బాలీవుడ్ కు చెందినవారు ఉంటారు. అందుకే అది క్రికెట్ టోర్నీలాగా కాకుండా బాలీవుడ్ సినిమాను తలపిస్తుంది. కానీ పాకిస్థాన్ సూపర్ లీగ్ డిఫరెంట్ . ఇది తొందరగా ముగుస్తుంది. ఇందులో పోటీ కూడా చాలా తీవ్రంగా ఉంటుంది' అని రొసో చెప్పుకొచ్చాడు.

ఫ్యాన్స్ ఫైర్

ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో దీనిపై ఫ్యాన్స్ ఫైర్ అవుతున్నారు. ఐపీఎల్ లో ఛాన్స్ దొరకని ఆటగాళ్లే పీఎస్ ఎల్ లోకి వెళ్తుంటారని, అతడికి కూడా ఐపీఎల్ లో అవకాశం రాకపోవడం వల్లే పీఎస్ ఎల్ లో ఆడుతున్నాడని చురకలు అంటిస్తున్నారు. అలాగే ఐపీఎల్ అనేది గ్లోబల్ లెవెల్ లీగ్ అని, కానీ పీఎస్ ఎల్ ను కేవలం పాకిస్థానీయులే చూస్తారని ఎద్దేవా చేస్తున్నారు. ఈ మేరకు రొసోపై మండిపడతూ కామెంట్లు చేస్తున్నారు.

రొసో ఐపీఎల్ కెరీర్

2014లో రొసో ఐపీఎల్ లో అరంగేట్రం చేశాడు. తొలి సీజన్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ప్రాతినిధ్యం వహించాడు. ఆ తర్వాత దిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ జట్ల తరపున కూడా ఆడాడు. ఇక 2024లో ఆఖరి ఐపీఎల్ మ్యాచ్ ఆడాడు. అయితే అతడు ఇక్కడ పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. ఓవరాల్ గా ఐపీఎల్ లో 22 మ్యాచ్ ల్లో 473 పరుగులు మాత్రమే చేశాడు.

ఫర్వాలేదు!

కానీ, పీఎస్ ఎల్ లో మాత్రం రొసో గణాంకాలు బాగానే ఉన్నాయి. ఇప్పటిదాకా ఆ టోర్నీలో అతడు 99 మ్యాచ్ లు ఆడాడు. ఇందులో 3 సెంచరీలు సహా 2366 పరుగులు ఉన్నాయి. అయితే ఐపీఎల్ కంటే పీఎస్ఎల్ లోనే ఎక్కువగా అవకాశాలు రావడం, అక్కడే రాణించడంతో అతడు ఐపీఎల్ పై ఇలాంటి కామెంట్స్ చేసి ఉంటాడని నెటిజన్లు మండిపడుతున్నారు. ఇక ప్రస్తుత సీజన్ లో మాత్రం ఘోరంగా విఫలమవుతున్నాడు. నాలుగు మ్యాచ్ ల్లో అతడు చేసింది 79 పరుగులే.

## 'బౌలర్ ఎవరైతే నాకేంటి-నేను బంతినే చూస్తా'- వైభవ్ సూర్యవంశీ బోల్డ్ స్టేట్ మెంట్

**ఐపీఎల్ లో స్టార్ బౌలర్లను సైతం ఉతికారేస్తున్న వైభవ్- బుమ్రా, భువీ, హేజిల్ వుడ్ బౌలింగ్ లోనూ బౌండరీలు!**




15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ఇప్పుడు ఐపీఎల్ ఆరెంజ్ క్యాప్ నయా స్టార్ అయ్యాడు. ఈ సీజన్ లో తొలి మ్యాచ్ నుంచే బాదుడే లక్ష్యంగా బరిలోకి దిగుతున్న వైభవ్ బౌలర్లను ఉతికారేస్తున్నాడు. తాజాగా ఆర్సీబీతో మ్యాచ్ లోనూ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. 26 బంతుల్లోనే 78 పరుగులు చేశాడు. ఇక ఇప్పటిదాకా నాలుగు మ్యాచ్ ల్లో 200 పరుగులు చేసి టాప్ లో కొనసాగుతున్నాడు. అయితే ఇదంతా ఒకెత్తు అయితే అతడు వరల్డ్ టాప్ క్లాస్ బౌలర్ల బౌలింగ్ లోనూ సిక్స్ లు బాదడం చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. మరి అగ్రశ్రేణి బౌలర్లను ఎదుర్కోవడంపై అతడి రియాక్షన్ ఎంటంటే?

బుమ్రాకే షాకిచ్చాడు!

రీసెంట్ గా రాజస్థాన్- ముంబయి మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ కు ముందు యార్కర్ కింగ్ 'బుమ్రా ముందు వైభవ్ తేలిపోతాడు', 'బుమ్రాను ఎదుర్కొనే శక్తి వైభవ్ కు ఉందా?' అనే వాదనలు వినిపించాయి. కానీ, అవన్నీ పటాపంచలు చేస్తూ ఆ రాత్రి బుమ్రా వేసిన తొలి బంతినే ఈ చిచ్చరపిడుగు స్టాండ్స్ లోకి పంపించి అందరి నోళ్లు మూయించాడు. ఆ ఒక్క బంతేనా? ఆ తర్వాత కూడా బుమ్రా బౌలింగ్ ను ఈజీగా ఆడుతూ సిక్స్ లు, ఫోర్లు కొట్టేశాడు. ప్రపంచంలోని టాప్ బ్యాటర్లనే బెంబేలెత్తించే బుమ్రా బౌలింగ్ , 15ఏళ్ల కుర్రాడి ముందు తేలిపోయింది.

భువీ, హేజిల్ వుడ్ కూడా !

ఇక తాజాగా ఆర్సీబీ మ్యాచ్ లోనూ ఇదే రిపీట్ అయ్యింది. ప్రత్యర్థి జట్టులో స్వింగ్ కింగ్ భువనేశ్వర్ కుమార్, పేస్ గన్ జోష్ హేజిల్ వుడ్ ఉన్నాకన్న కంగారు వైభవ్ లో కాసింతైనా కనపించలేదు. క్రీజులో కూల్ గా ఉంటూ ఈ ఇద్దరి బౌలింగ్ లో ఎడాపెడా బౌండరీలు బాదేశాడు. 'మీరు ఎవరైతే నాకేంటి? బౌండరీ బాదడమే నా పని' అన్నట్లు భువీ, హేజిల్ వుడ్ ను వైభవ్ ఎదుర్కొన్న తీరుపై అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. హేజిల్ వుడ్ వేసిన నాలుగో ఓవర్లో ఏకంగా మూడు ఫోర్లు, ఒ సిక్స్ కొట్టాడు. ఆ తర్వాతి ఓవర్లో భువీనీ వదల్లేదు. 17 పరుగులు బాది తన బాధితుల అకౌంట్‌లో వేసేశాడు.

వీళ్లనూ డోంట్ కేర్!

వీళ్లతోపాటు ఈ సీజన్ లో వైభవ్ ఇప్పటికే మ్యాట్ హెన్రీ, మహ్మద్ సిరాజ్, సిరాజ్, ప్రసిద్ధ్‌కృష్ణ, కగిసో రబాడ, శార్దూల్ ఠాకూర్ లను అయితే లెక్కే చేయలేదు. వీళ్లందరి బౌలింగ్ లోనూ బౌండరీలు బాదేశాడు. దీంతో వైభవ్ పై సోషల్ మీడియాలో ప్రశంసలు కురుస్తున్నాయి.

వైభవ్ రియాక్షన్!

బుమ్రా, భువనేశ్వర్, హేజిల్‌వుడ్ వంటి బౌలర్లను ఎదుర్కోవాలంటే భయమేసిందా అన్న ప్రశ్నకు, తాను బ్యాటింగ్ చేసేటప్పుడు బౌలర్ ఎవరు అనేది చూడనని కేవలం బంతినే చూస్తానని క్లియర్ గా చెప్పాడు. 'సర్, నేను బౌలర్‌ను చూడను. కేవలం బంతిని ఆడటానికే ప్రయత్నిస్తా. నేను నా బలాన్నే నమ్ముతా. నెట్స్ లో చేసిన ప్రాక్టీస్ ను క్రీజులో అమలు చేయడానికే ప్రయత్నిస్తాను. అయితే బౌలర్ ఎవరో అనేది నా మనసుకు తెలుసు. అయినప్పటికీ, నేను బౌలర్ ఎవరు అనేది చూడకుండా బంతిని ఆడటంపైనే దృష్టి పెడతాను' అని ఆర్సీబీతో మ్యాచ్ అనంతరం ప్రజెంటేషన్ లో వైభవ్ స్పష్టంగా చెప్పాడు.

నెక్స్ట్ వీళ్లే!

వరుసగా స్టార్ బౌలర్లను ఉతికారేయంతో వైభవ్ పై నెటిజన్లు సోషల్ మీడియాలో మీమ్స్ క్రియేట్ చేస్తున్నారు. రాజస్థాన్ జట్టు సన్ రైజర్స్, పంజాబ్ కింగ్స్, దిల్లీ క్యాపిటల్స్, లఖ్ నవూతో ఆడాల్సి ఉంది. దీంతో బుమ్రా, భువీ అయిపోయారని ఇకపై ఆడాల్సిన జట్లలోని స్టార్ బౌలర్లను ఎలా బాదేస్తాడో అంటూ ఫన్నీ మీమ్స్ క్రియేట్ చేస్తున్నారు. అయితే ఆయా జట్లలో ఉనాద్కత్, అర్షదీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్, లుంగి ఎంగ్డి, ముకేశ్ కుమార్, నటరాజన్ లాంటి బౌలర్లు ఉన్నారు.

## వైభవ్ విధ్వంసానికి విరాట్ సలాం.. మ్యాచ్ తర్వాత స్పెషల్ గిఫ్ట్ ఇచ్చిన రన్ మిషన్




**గౌహతి వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బౌలర్లపై అతను చేసిన దాడికి సాక్షాత్తూ కింగ్ విరాట్ కోహ్లీ కూడా ఫిదా అయిపోయాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత కోహ్లీ ఆ కుర్రాడికి ఇచ్చిన స్పెషల్ గిఫ్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.**

ఐపీఎల్ 2026 సీజన్‌లో పసికూనలా అడుగుపెట్టి, దిగ్గజ బౌలర్లకే చుక్కలు చూపిస్తున్న 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ ఇప్పుడు క్రికెట్ ప్రపంచానికి హాట్ టాపిక్‌గా మారాడు. గౌహతి వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ) బౌలర్లపై అతను చేసిన దాడికి సాక్షాత్తూ కింగ్ విరాట్ కోహ్లీ కూడా ఫిదా అయిపోయాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత కోహ్లీ ఆ కుర్రాడికి ఇచ్చిన స్పెషల్ గిఫ్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గౌహతిలోని బర్సపరా స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్, ఆర్సీబీ మధ్య జరిగిన మ్యాచ్ ఒక అద్భుతానికి వేదికైంది. ఆర్సీబీ నిర్దేశించిన 202 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో వైభవ్ సూర్యవంశీ చెలరేగిపోయాడు. అనుభవజ్ఞులైన భువనేశ్వర్ కుమార్, జోష్ హాజిల్‌వుడ్ బౌలింగ్‌ను పవర్ ప్లేలోనే చీల్చి చెండాడాడు. కేవలం 26 బంతుల్లో 78 పరుగులు చేసి రాజస్థాన్ విజయాన్ని ఖాయం చేశాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత విరాట్ కోహ్లీ స్వయంగా వైభవ్ దగ్గరకు వెళ్లి అతడిని అభినందించాడు. వైభవ్ తన రాజస్థాన్ రాయల్స్ క్యాప్‌పై విరాట్ ఆటోగ్రాఫ్ కోరగా, కోహ్లీ సంతోషంగా సంతకం చేసి, డియర్ వైభవ్, వెల్ డన్ అని ఒక స్వీట్ మెసేజ్ రాసిచ్చాడు. ఈ ఇన్నింగ్స్‌తో వైభవ్ సూర్యవంశీ తన ఓపెనింగ్ పార్ట్‌నర్ యశస్వి జైస్వాల్‌ను వెనక్కి నెట్టి ఆరెంజ్ క్యాప్ (అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు) కైవసం చేసుకున్నాడు. ఆడిన 4 మ్యాచ్‌ల్లోనే 200 పరుగులు సాధించిన ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్, అత్యంత పిన్న వయసులో ఈ ఘనత సాధించిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. చెన్నై సూపర్ కింగ్స్ మరియు ఆర్సీబీ వంటి పెద్ద జట్లపై కేవలం 14, 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీలు బాదడం ఇతని ప్రత్యేకత. మొదట బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 201/8 పరుగులు చేసింది. కెప్టెన్ రజత్ పాటిదార్ 63 పరుగులతో రాణించగా, చివర్లో ఇంపాక్ట్ ప్లేయర్ వెంకటేష్ అయ్యర్ (29 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. అయితే, రాజస్థాన్ ఇన్నింగ్స్ మొదలయ్యాక సీన్ మారిపోయింది. వైభవ్ సూర్యవంశీతో కలిసి ధ్రువ్ జురెల్ (81 నాటౌట్) రెండో వికెట్‌కు కేవలం 37 బంతుల్లోనే 108 పరుగులు జోడించారు. దీంతో రాజస్థాన్ రాయల్స్ మరో 12 బంతులు మిగిలి ఉండగానే 6 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. వైభవ్ కేవలం తన ఆటతోనే కాదు, తన సంస్కారంతో కూడా అందరి మనసు గెలుచుకుంటున్నాడు. గత మ్యాచ్‌ల్లో ఆశిష్ నెహ్రా వంటి సీనియర్ల పాదాలకు నమస్కరించి వార్తల్లో నిలిచాడు. ఇప్పుడు కింగ్ కోహ్లీ నుంచి ప్రశంసలు అందుకోవడం అతని కెరీర్‌కు ఒక పెద్ద బూస్టింగ్ అని చెప్పవచ్చు. హార్దిక్ పాండ్యా కూడా ఈ కుర్రాడి ఆటను చూసి ఆశ్చర్యపోయి, పదే పదే భుజం తట్టి అభినందించడం విశేషం.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com